ఒకవైపు వలసలు, మరోవైపు పోటీకి సిద్ధం కాలేమని పలాయనం బాటపట్టిన స్వపక్ష నేతలను కట్టడి చేసేందుకు సీఎం తన తరహాలో వేధింపు రాజకీయాలకు మరోసారి శ్రీకారం పలికారు. అధికారంలోకి రాగానే తన దారిలోకి రాని టీడీపీ ఎమ్మెల్యేలు, నేతల ఆర్థిక వనరులను దెబ్బతీసిన జగన్... ఇప్పుడు పార్టీలో తన మాట వినని నేతలపై దృష్టి సారించారు. అందులో భాగంగా శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య ఆర్థికవనరులపై తొలిదాడి చేయించారు. ఆయన గ్రానైట్ క్వారీ మూతపడేలా చేస్తున్నారు. తద్వారా పక్కచూపులు చూస్తున్న నేతలను కట్టడి చేయాలని భావిస్తున్నారు. దీంతో యావత్తు ప్రజానీకమే గాక స్వపక్షంలోని నేతలు, కార్యకర్తలు కూడా విస్తుపోతున్నారు. అయితే బెదిరింపు రాజకీయాలకు లొంగేదిలేదని కొందరు బహిరంగంగానే చెబుతున్నారు. ఈ తంతు ఓవైపు జరుగుతుండగానే జగన్ ఏరికోరి పర్చూరు బాధ్యతలు అప్పజెప్పిన ఆమంచి అక్కడ పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నారు. అలాగే మాగుంటను తన గడపే తొక్కనివ్వొద్దని జగన్ చెప్పినా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని ఇంకా ఆయనకు ఎంపీ టికెట్ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నామని చెప్పి సరికొత్త డ్రామాకు తెరతీశారు.

అధికార కట్టడి


మల్లాయపాలెం వద్ద చైతన్య క్వారీలో తనిఖీలు చేస్తున్న అధికారులు

నిన్న విపక్షం.. నేడు స్వపక్షం

- జగన్ మార్క్ బెదిరింపు రాజకీయం ప్రారంభం
- వలసలు, డ్రాపౌట్లకు బ్రేక్ వేయటమే లక్ష్యం
- కృష్ణచైతన్య గ్రానైట్ క్వారీపై దాడులు
- నోటీసు ఇవ్వకుండానే అమ్మకాలకు అనుమతులు నిలిపివేత
- పర్చూరు నుంచి ఆమంచి పలాయనం

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)
ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పలువురు వైసీపీ నాయకులపై వేధింపుల పర్వం మొదలైంది. ఇప్పటికే కొందరు పార్టీకి గుడ్‌బై చెప్పటం, మరికొందరు తాము ఈసారి ఎన్నికల్లో పోటీచేయబోమని తేల్చిచెప్పడం తెలిసిందే. అభ్యర్థుల ఎంపికలో జగన్ అనుసరిస్తున్న మార్పిడి వ్యవహారం నచ్చకపోవటం, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత క్రమేపీ బయటపడటం ఆ నాయకుల్లో అభద్రతాభావాన్ని పెంచింది. దీంతో పలువురు నేతలు టీడీపీ, జనసేనల వైపు దృష్టిసారించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. గిద్దలూరు ఎమ్మెల్యే రాంబాబు ఈసారి ఎన్నికల్లో పోటీచేయబోనని ముందే ప్రకటించారు. ఆ తర్వాత దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టిని పర్చూరు లేక ఒంగోలు వెళ్లమని సూచించగా ససేమిరా అన్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావును ఒంగోలు లేక మార్కాపురంలో పోటీచేయమనగా ఆయన తిరస్కరించారు. పక్కనపెట్టిన ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు వైసీపీ కార్యక్రమాలకు దూరమయ్యారు. తాజాగా టికెట్ దక్కని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా స్థానికంగా పార్టీ అభ్యర్థికి సహకరించకుండా ముఖం చాటేశారు. అద్దంకిలో కృష్ణచైతన్యను పక్కనపెట్టి వైవీ వ్యాపార భాగస్వామిని రంగంలోకి తెచ్చారు. దీంతో చైతన్య అనుచరగణం ప్రత్యామ్నాయం వైపు దృష్టిసారించింది. ఇక కిందిస్థాయిలో అయితే శ్రేణులు పోలోమని టీడీపీలో చేరిపోతున్నారు. ఈనేపథ్యంలో జగన్ తన తరహా బెదిరింపు రాజకీయాలకు శ్రీకారం పలికారు.

కృష్ణచైతన్య క్వారీపై దాడులు, పర్మిట్ల నిలిపివేత

మాజీ ఎమ్మెల్యే గరటయ్య, ఆయన కుమారుడు కృష్ణచైతన్యలు టీడీపీ, జనసేన వైపు దృష్టిసారించారని మంగళవారం ప్రచారం జరిగింది. సంతమాగులూరు మండలంలోని రెడ్డి సామాజికవర్గం నాయకులు టీడీపీలో చేరేందుకు రవికుమార్‌ను కలిశారు. దీంతో వైసీపీ అధిష్ఠానం షాక్‌కు గురైంది. వెంటనే తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఇంకొల్లులో ఉన్న మైనింగ్‌శాఖ డీఎంజీకి ఆదేశాలు వెళ్లాయి. ఆయన జిల్లా అధికారులకు మౌఖిక ఆదేశాలిచ్చారు. బుధవారం తెల్లవారకముందే బల్లికురవ మండలం మల్లాయపాలెం వద్ద ఉన్న కృష్ణచైతన్యకు చెందిన ఆర్ల గ్రానైట్ అండ్ క్రషర్స్ క్వారీల్లో అధికారులు తనిఖీలు ప్రారంభించారు. అణువణువూ పరిశీలించి అనధికారికంగా క్వారీ మూత తప్పదన్న సంకేతాలిచ్చి వెళ్లిపోయారు. ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వకుండా సాయంత్రానికి రాయి విక్రయ అనుమతులను నిలిపివేశారు. ఆరేడు మాసాల క్రితం ప్రారంభమైన ఈక్వారీలో మార్కెట్ సంక్షోభంతో నెల వరకు వ్యాపారం జరగలేదు. తాజాగా దేశీయ మార్కెట్లో స్టీల్ గ్రానైట్‌కు డిమాండ్ రావడంతో రోజుకు 30మీటర్లు విక్రయిస్తున్నారు. తద్వారా రోజుకు రూ.5.40లక్షల ఆదాయం వస్తోంది. రానున్న మూడు నెలలు మార్కెట్ బాగుంటుందని అంచనా. ఈ నేపథ్యంలో రాయి విక్రయాలకు రోజువారీ ఇచ్చే పర్మిట్లను నిలిపివేశారు. క్వారీ మూతపడే దిశగా చర్యలు తీసుకునేందుకు ఆగమేఘాలపై ఫైళ్లు కదులుతున్నాయి.

మాగుంటపై బాలినేని ప్రేమ

ఒంగోలులో బాలినేని చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఎంపీ మాగుంటకు టికెట్ లేదని చెప్పడమే గాక ఆయన తన గడప తొక్కటానికి కూడా అవకాశం ఇవ్వవద్దని జగన్ చెప్పిన విషయం జగమెరిగిన సత్యం. అయినా మాగుంట కోసం బాలినేనిని ఇంకా ప్రయత్నిస్తున్నామని.. దేవుని దయ, జగన్ దయ ఉంటే టికెట్ రావచ్చని చెప్పటం ఓ డ్రామాగా భావిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో మాగుంట అనుచరులు పార్టీ కార్యక్రమాలకు దూరం కావడం, చివరికి ఒంగోలులో జరిగిన కార్యక్రమానికి కూడా చాలామంది దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. అలాగే కొండపి, ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గాల్లో తాను చెప్పిన అభ్యర్థులకు టికెట్ ఇవ్వకపోయినా సర్దుకుపోతున్నానని బాలినేని వ్యాఖ్యానించటం చర్చనీయాంశమైంది.

గతంలోనూ టీడీపీ నేతలపై వేధింపులు

గతంలో టీడీపీ ఎమ్మెల్యే రవికుమార్, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తదితరుల గ్రానైట్ క్వారీలపై కూడా ఇదే తంతు నడిపారు. ఆతర్వాత శిద్దా రాజీపడి వైసీపీలో చేరగా ఆయన వ్యాపారాలు సాఫీగా సాగాయి. పార్టీ మారేందుకు సిద్ధపడని రవికుమార్‌కు చెందిన క్వారీలు, ఫ్యాక్టరీలన్నీ మూతపడక తప్పలేదు. పోతుల రామారావు క్వారీలు, ఫ్యాక్టరీల పరిస్థితీ అంతే. ఇప్పుడు అదే తరహా వ్యవహారాన్ని కృష్ణచైతన్యపై ప్రయోగించారు. నిజానికి కృష్ణచైతన్య ఇప్పటికీ వైసీపీలో ఉన్నారు. 2017 నుంచి అద్దంకిలో వైసీపీ బాధ్యతలను ఆయన తండ్రి గరటయ్య గత నాలుగేళ్ల నుంచి చైతన్యలు నిర్వహిస్తున్నారు. ఇంత కాలం పార్టీలో పనిచేసి ఇప్పుడు టికెట్ లభించక అసంతృప్తితో ఉన్న వారిని పిలిచి సముదాయించాల్సింది పోయి వారి ఆర్థిక వనరులను దెబ్బతీసే విధంగా వ్యవహరించటం చర్చనీయాంశమైంది. ఈచర్య ద్వారా మిగిలిన నాయకులను కట్టడి చేయాలన్నదే జగన్ లక్ష్యంగా భావిస్తున్నారు. అయితే ఎవరో ఒకరిద్దరు భయపడవచ్చేమో కాని మిగిలిన వారు తొణికేది లేదంటున్నట్లు తెలిసింది. కృష్ణచైతన్య అయితే 'నాకు అన్యాయం జరిగింది, ఇలాంటి కష్టాలు, నష్టాలు ఊహించిందే. న్యాయం కోసం పోరాడతా' అని అద్దంకిలోని ఆయన అనుచరులకు చెప్పినట్లు తెలిసింది. అదేసమయంలో ఒంగోలు లోక్‌సభ పరిధిలో పర్యటిస్తున్న మాగుంట కుమారుడు రాఘవరెడ్డి ఒంగోలులో తాము పోటీచేయబోతున్నట్లు తనను కలిసిన నాయకులకు చెప్తుండటం విశేషం.

ఆమంచి పలాయనం

బోగస్ పేరుతో టీడీపీ ఓటర్ల తొలగింపునకు విశ్వప్రయత్నం చేసిన వైసీపీ పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ పలాయనం బాటపట్టారు. అక్కడ ఓటర్ల తొలగింపు వ్యవహారాన్ని టీడీపీ అడ్డుకోవడంతో పోటీకి ఆయన అనాసక్తి చూపుతున్నారు. మరోవైపు ఆమంచి ఇన్‌చార్జి అయిన తర్వాత చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలు, వేధింపు చర్యలు ప్రజల్లో ఆయన పట్ల వ్యతిరేకతను పెంచాయి. చివరకు వైసీపీ నాయకులే ఆయన చర్యలను ఎండగడుతూ సీఎంకు ఫిర్యాదు చేశారు. ఆమంచికి వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించారు. ఈనేపథ్యంలో మంగళవారం రాత్రి చీరాలలో అనుచరులతో సమావేశమైన ఆమంచి తాను పర్చూరులో పోటీచేయడం లేదని చెప్పారు. అంతకుముందు రోజు విజయవాడ వెళ్లి అధిష్ఠానంలోని నాయకులను కూడా కలిసి మాట్లాడారు. జిల్లాలో బాలినేనితో సహా పలువురు నాయకులు వద్దన్నా, ద్వితీయశ్రేణి నాయకులు వ్యతిరేకించినా ఆమంచిపై అపారమైన నమ్మకాన్ని జగన్ చూపించగా చివరికి ఆయన ప్రజా వ్యతిరేకతను గుర్తించి పర్చూరు నుంచి పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే చీరాల నుంచి పోటీచేసే ఆలోచనలో ఉన్నానని చెప్పినప్పటికీ పార్టీ నుంచా స్వతంత్ర అభ్యర్థిగానా అనే విషయం చెప్పలేదని తెలిసింది.


కొత్రపాటివారిపాలెం వద్ద ఎంపీ మాగుంట నిధులతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను పరిశీలిస్తున్న రాఘవరెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి, పక్కన అశోక్‌రెడ్డి, ఎరిక్షన్‌బాబు

వెలిగొండపై అసత్య ప్రచారం దారుణం

- టీడీపీ నేతలు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, ఎరిక్షన్‌బాబు

మార్కాపురం రూరల్, జనవరి 24 : వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్ పూర్తిచేశామని అసత్య ప్రచారం చేయడం దారుణమని, ఇలాంటి ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టొద్దని టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, వైపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ధ్వజమెత్తారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే, నిజంగానే వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తిచేసినట్లయితే టన్నెల్ వద్దకు అఖిలపక్ష నాయకులను తీసుకెళ్లి చూపించాలన్నారు. మొదటి టన్నెల్ పనులు పూర్తయిన వెంటనే నీరు ఎందుకు విడుదల చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. అసంపూర్తి పనులతో వెలిగొండ ప్రాజెక్టును ఎలా ప్రారంభిస్తారని మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రాజెక్టు రెండో టన్నెల్ 9.2 మీటర్ల వ్యాసార్థంతో పనులు చేయాల్సి ఉండగా, కేవలం ఐదు మీటర్ల పనులను చేసి పూర్తయినట్లుగా అసత్య ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు కేంద్ర జలశక్తి శాఖమంత్రి వద్దకు వెళ్లి వెలిగొండను గెజిట్‌లో చేర్చేలా కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం వెలిగొండ కాలువలు అసంపూర్తిగా ఉండటం వలన టన్నెల్ పరిసర ప్రాంత గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని, అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమ ప్రకాశం ప్రజలపై వైసీపీ నాయకులు వివక్ష చూపుతున్నారని టీడీపీ వై.పాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఈ ప్రాంత ప్రజలను మంత్రి సురేష్, సీఎం జగన్ మభ్యపెడుతూ మోసం చేస్తున్నారన్నారు. సమావేశంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మౌలాలి, నాయకులు కొప్పుల శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐదుగురికి సీఐలుగా ఉద్యోగోన్నతి

- కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న నలుగురు ఎస్సైలుగా ఎంపిక

ఒంగోలు (క్రైం)జనవరి24: జిల్లాలో ఎస్ఐలుగా పనిచేస్తున్న ఐదుగురు సీఐలకు ఉద్యోగోన్నతి పొందారు. కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న మరో నలుగురు ఎస్ఐలుగా ఎంపికయ్యారు. సీఐలుగా ఉద్యోగోన్నతి పొందిన వారిలో కొమరోలు ఎస్సై ఎ.సుబ్బరాజు, పుల్లలచెరువు ఎస్సై వైశ్రీహరి, వీఆర్‌లో ఉన్న డి.ప్రసాద్, పాములు ఎస్సై కె.సురేష్, ఒంగోలు వీఆర్‌లో ఉన్న ఎస్.సుబ్బారావు ఉన్నారు. వారిని ఎస్పీ శాలువాలతో సత్కరించారు. అలాగే జిల్లాలో కానిస్టేబుళ్లుగా పనిచేస్తూ ఎస్ఐలుగా ఎంపికైన వారిలో పి.వెంకటేశ్వరరెడ్డి, ఎ.అలేఖ్య, జి.రాజశేఖర్, ఎస్‌కే సిరాజ్ ఉన్నారు.

గుంటూరు రేంజ్‌లో భారీగా ఎస్ఐల బదిలీ

గుంటూరు రేంజ్ పరిధిలో భారీగా ఎస్ఐల బదిలీలు జరిగాయి. 25 మందికి స్థానచలనం కల్పిస్తూ ఐజీ పాల్‌రాజ్ ఉత్తర్వులు ఇచ్చారు. మన జిల్లాలో పనిచేస్తున్న 12 మంది వివిధ జిల్లాలకు బదిలీ కాగా, 13మంది ఆయా జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చారు.

జిల్లా నుంచి బదిలీపై వెళ్లిన వారి జాబితా

పి.అనిల్‌కుమార్, కె.సురేష్, డి.ప్రసాద్, వై.శ్రీహరి, ఎస్.సుబ్బారావు, ఎస్.కె.ఖాదర్‌బాషా, టి.రాజకుమార్, పి.మహేష్‌కుమార్ గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఎస్.మల్లికార్జునరావు, ఎం.మురళి, బి.అజిత, పి.కోటేశ్వరరావును బాపట్ల జిల్లాకు పంపారు. గుంటూరు జిల్లా నుంచి 10 మంది, పల్నాడు జిల్లా నుంచి ముగ్గురు మన జిల్లాకు బదిలీపై వచ్చారు.

పల్లెవనం పార్క్‌లో అక్రమాలను వెలికితీస్తాం

- అటవీశాఖ విజిలెన్స్ డీఎస్పీ రవిశంకర్‌శర్మ


విలేకరులతో మాట్లాడుతున్న రవిశంకర్‌శర్మ

దర్శి, జనవరి 24 : దర్శిలోని పల్లెవనం పార్క్ పనుల నిర్వహణలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై విచారించి నిజాలను నిగ్గుతేల్చుతామని గుంటూరు అటవీశాఖ విజిలెన్స్ డీఎస్పీ రవిశంకర్‌శర్మ స్పష్టం చేశారు. పార్క్‌లో జరిగిన అభివృద్ధి పనులను ఆయన బుధవారం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిధులు ఖర్చు చేశారని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. ముందుగానే నిధులు డ్రా చేసి ఆ తర్వాత అరకొరగా పనులు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. గత ఏడాది మార్చిలో పల్లెవనం పార్క్ అభివృద్ధి పనులకు రూ.40లక్షలు విడుదలయ్యాయి. పనులు చేయకుండా ముందుగానే నిధులు డ్రా చేసినట్లు స్థానిక అటవీశాఖ అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత హడావుడిగా పనులు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు తాము విచారణ చేపట్టినట్లు ఆయన వివరించారు.

రూ.30.50 లక్షల నగదు పట్టివేత

- రైలులో అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం

ఒంగోలు(క్రైం), జనవరి 24: సార్వత్రిక ఎన్నికల తనిఖీల్లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న రూ.30.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఒంగోలు రైల్వే సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తి వద్ద సోదా చేయగా రూ.26.50లక్షలు దొరికాయని తెలిపారు. అతని వద్ద ఎలాంటి రసీదులు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. విచారించగా అతను గుంటూరుకు చెందిన సాయి కాశీవిశ్వనాథ్ అని, బంగారం దుకాణంలో పనిచేసే వ్యక్తిగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. ఆ మొత్తం చెన్నైలో బంగారం కొనేందుకు తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా చీరాల గాంధీ మార్కెట్‌లో క్లాత్ బిజినెస్ చేసే షేక్ జాఫర్ ఒంగోలు రైల్వే ప్లాట్‌ఫాంపై ఉండగా అతని వద్ద రూ.4లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం రూ.30.50లక్షలు నగదును ఆదాయపన్ను శాఖకు అప్పగించినట్లు సీఐ శ్రీకాంత్‌బాబు వివరించారు.


పట్టుబడిన నగదుతో రైల్వే సీఐ శ్రీకాంత్‌బాబు, సిబ్బంది


ఒంగోలులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్, వివిధ శాఖల అధికారులు

బాలికా హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

- కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24 : బాలికా హక్కుల పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికా హక్కులపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. ఐసీడీఎస్, హెల్త్, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అన్ని గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలన, బాలికా విద్య అవసరం, బాలికల హక్కులపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా నిఘా ఏర్పాటు చేశామన్నారు. 18 ఏళ్ల నిండే వరకు ప్రతి ఆడపిల్ల చదువుకునేలా చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ మాధురి, మెప్మా పీడీ రవికుమార్, బత్తుల పద్మావతి, బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ వి.రామాంజనేయులు, డీసీపీవో దినేష్‌కుమార్, డీఎల్‌పీవో ఆర్. పద్మ, సీడీపీవో రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

కొండంత తవ్వితే... గోరంత ఫైన్

- మర్లపాడు కొండపై భారీగా గ్రావెల్ తవ్వకాలు
- చెరువులను తలపిస్తున్న గోతులు
- అయినా మైనింగ్ అధికారులకు కనిపించలేదు
- అరకొర జరిమానాతోనే సరి

ఒంగోలు (క్రైం), జనవరి 24 : అక్రమార్కుల ఆగడాలకు అడ్డూఅదుపులేకుండా పోయింది. వారికి అధికారులు కూడా మేమున్నామంటూ పూర్తిగా సహకరిస్తున్నారు. ఇందుకు టంగుటూరు మండలం మర్లపాడు కొండ నిదర్శనం. అధికారపార్టీ నాయకుల అండఉండటంతో అక్కడ ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టి అమ్మేసుకున్నారు. ఒంగోలు సమీపంలో ఉండటంతో మర్లపాడు కొండ మట్టికి మంచి డిమాండ్ ఉంది. దీంతో ఇష్టారాజ్యంగా గుల్ల చేశారు. కోట్ల రూపాయల ఎర్రమట్టిని తవ్వేసి పెద్దపెద్ద చెరువులుగా మార్చారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు అంటీముట్టనట్లు ఉన్నారు. దీంతో మర్లపాడు కొండ విస్తరించిన కొణిజేడు, మర్లపాడు, యరజర్ల పరిసర ప్రాంతాలో గత నాలుగేళ్లుగా యధేచ్ఛగా గ్రావెల్ దోపిడీ సాగింది. దీంతో కొండలు కరిగిపోయి గుంతలుగా మారాయి. భారీ యంత్రాలు వినియోగించి రాత్రీపగలు తేడా లేకుండా తవ్వకాలు చేపట్టారు. గ్రావెల్‌ను ఒంగోలులో ఉన్న విల్లాలకు తరలించారు. అంతేకాకుండా ఎక్కడ రియల్ వెంచర్లు వేసినా వాటికి గ్రావెల్‌ను తోలారు. అయితే కొండను తవ్వేందుకు ఎవ్వరికీ ఎలాంటి అనుమతులు లేవు. అధికారపార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కులు చెలరేగిపోయి కొండను గుల్ల చేశారు.


మర్లపాడు వద్ద కొండను తవ్వి లారీకి మట్టిని నింపుతున్న ఎక్స్‌కవేటర్ (ఫైల్)

జరిమానా గోరంత..

గత నాలుగేళ్లలో జరిగిన గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి సుమారు రూ.2కోట్ల మేరకు జరిమానా వసూలు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే రూ.30 కోట్ల మేర గ్రావెల్ తవ్వకాలు జరిపినట్లు ప్రచారం నడుస్తోంది. గనుల శాఖ వివరాల ప్రకారం 2019-2020లో 34 కేసులు నమోదు చేసి రూ.15,36,933, 2020-2021లో 72 కేసులు నమోదు చేసి రూ. 29,36,054, 2021-22లో 49 కేసులు నమోదు చేసి రూ.8,09,313, 2022-23లో 46 కేసులు నమోదు చేసి రూ.41,06,105, 2023 డిసెంబరు 31 వరకు 77 కేసులు నమోదు చేసి రూ.93,37,447 మొత్తం నాలుగేళ్లలో 278 కేసులు నమోదు చేసి రూ.1,86,70,252 వసూలు చేశారు. తాజాగా మర్లపాడు ప్రాంతంలో అక్రమంగా తవ్వకాలు జరిపిన బుర్ర రవికి 28,53,308, కొణిజేడు ప్రాంతంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపిన బాలినేని బాలకృష్ణారెడ్డికి రూ.36,94,282 జరిమానా విధిస్తూ గనులు శాఖ నోటీసులు జారీ చేసింది.

గ్రావెల్ అక్రమంగా తవ్వితే చర్యలు

గ్రావెల్ అక్రమంగా తవ్వితే చర్యలు తప్పవు. నాలుగేళ్లుగా మర్లపాడు కొండపై గ్రావెల్ అక్రమంగా తవ్విన వారిపై 278 కేసులు నమోదు చేశాం. అందుకు సంబంధించి రూ.1,86,70,252 జరిమానా వసూలు చేశాం. విల్లాలకు తరలించిన వారికి కూడా గ్రావెల్ పరిమాణాన్ని బట్టి జరిమానా విధిస్తాం.

- జగన్నాథరావు, మైన్స్ ఏడీ

టీడీపీ నేతలకు సత్య పరామర్శ

జరుగుమల్లి(కొండపి), జనవరి 24: మండలంలోని సాధువారిపాలెం, పాలేటిపాడు, తూమాడు, అక్కచెరువుపాలెం, పైడిపాడు, రెడ్డిపాలెం, కామేపల్లి తదితర గ్రామాల్లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య బుధవారం పర్యటించారు. అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలను పరామర్శించారు. పలు గ్రామాల్లో స్థానిక నాయకులతో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను పరిశీలించి అర్హత ఉన్నవారు ఓటర్లుగా నమోదు కాకపోతే వెంటనే దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్య వెంట పార్టీ మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, నాయకులు పోటు శ్రీనివాసమురళి, కామేపల్లి సర్పంచ్ ఏలూరి రాంబాబు, సుబ్బారెడ్డి, కొమ్మాలపాటి కృష్ణ ఉన్నారు.

ఆడుదాం ఆంధ్రా పోటీల ప్రారంభం



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ, జనవరి 24 : నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రాష్ట్ర మంత్రి, వైసీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి, వ్యక్తిత్వ, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ వైద్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ ఛైర్మన్ నారదముని, మూలగుంటపాడు సర్పంచ్ డాక్టర్ శివరామిరెడ్డి, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, తహసీల్దార్ ఉష, ఎంపీడీవో జమీఉల్లా పాల్గొన్నారు.

బకాయిలను వెంటనే చెల్లించాలి : బీటీఏ



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఒంగోలు(విద్య), జనవరి 24 : ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీటీఏ నాయకులు డిమాండ్ చేశారు. బీటీఏ దశల వారీ ఆందోళనల్లో భాగంగా బుధవారం ఒంగోలు ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల విషయంలో అనుసరిస్తున్న విధానాలు దారుణంగా ఉన్నాయన్నారు. ఏపీజీఎల్ఐ లోన్లు, సరెండర్ లీవ్స్ కోసం రెండు సంవత్సరాల నుంచి ఎదురు చూడాల్సి రావడం దారుణంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పారాబత్తిన జాలరామయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ రద్దు చేసి జీపీఎస్ తెస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు ఏల్చూరి మాధవరావు, మద్దిరాల శరత్‌చంద్రబాబు, జె.ప్రసాదరావు, ఎల్.కృపాజయం, నూకతోటి సుబ్బారావు, రెబ్బవరపు మనోహర్‌రావు, బిళ్లా వసంతరావు, భాస్కర్, అల్లరి విజయకుమార్, పల్లె తిరుపతిస్వామి, కె.పెద్దన్న, సుదర్శ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో విశ్వేశ్వరరావుకు వారు వినతిపత్రం అందజేశారు.

జీవో కాపీలతో మోసం చేస్తున్న బాలినేని

● కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

ఒంగోలు(క్రైం), జనవరి24: జీవో కాపీలతో ప్రజలను ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈదా సుధాకర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఒంగోలులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బాలినేని విజయోత్సంపై విమర్శలు గుప్పించారు. 2019 ఎన్నికల హామీలలో భాగంగా పేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్ళు కట్టిస్తానని చెప్పారని, ఇంతవరకు అలాంటి ఊసే లేదన్నారు. ఎన్నికల కోడ్ 15 రోజులు ఉండగా పేదల ఇళ్ళ స్థలాలకు ప్రభుత్వ జీవో విడుదల చేసిందని చెప్పి ప్రజలను మరలా మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని, వైసీపీని చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఉద్దండి మల్లికార్జునరావు, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూదవాడ జనసేన కమిటీ



నూతన కమిటీతో మండల నాయకులు

చీమకుర్తి, జనవరి 24 : బూదవాడ గ్రామంలో జనసేన నూతన కమిటీ బుధవారం ఏర్పాటు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు శివప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జనసేన-టీడీపీ కూటమి విజయానికి కృషి చేయాలని కోరారు. కాగా కమిటీ అధ్యక్షులుగా జనరాజుపల్లి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జనరాజుపల్లి మనోహర్, ప్రధానకార్యదర్శిగా పాలపర్తి కిరణ్, సభ్యులుగా జొన్నలగడ్డ కోటిలింగం, తెలగపూడి ప్రవీణ్, కోటేశ్వరరావులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముత్యాల సురేష్, కోటేశ్వరరావు, దేవరాజ్, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

భారతరత్న ప్రకటనపై హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

ఒంగోలు(రూరల్), జనవరి 24: బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడంపై ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఒంగోలులో జరిగిన సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడతు జననాయక్ కర్పూరి ఠాగూర్ నిస్వార్థంతో పేద వర్గాలకు చేసిన సేవలను భారతప్రభుత్వం గుర్తుంచడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు వల్లూరి కోటేశ్వరరావు, పిల్లుట్ల సుధాకర్, నిడమానూరి యలమందరావు, అజయ్‌నంద, కోనిజేటి రామకృష్ణ, వంకేసరం గోవిందు, అన్నంగి సురేష్, రాంజీగారి వేణు, అన్నవరపు కోటేశ్వరరావు, ముద్దపాటి వెంకటరావు, నాదేండ్ల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు క్యూరింగ్‌కు వెంచర్ పొయ్యిని ఉపయోగించాలి

ఒంగోలు(రూరల్), జనవరి24: పొగాకు క్యూరింగ్‌కు వెంచర్ పొయ్యి ఉపయోగించాలని ఒంగోలు పొగాకు వేలం కేంద్రం-2 నిర్వహణాధికారి కె.రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం చీర్వానుప్పలపాడులో పొగాకు రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంచర్‌పొయ్యి వల్ల కాల్పు ఖర్చు తగ్గుతుందన్నారు. గ్రేడింగ్ సమయంలో అన్యపదార్థాలు లేకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. కార్యక్రమంలో ఐటీసీ ప్రతినిధి యశ్వంత్, పీఎస్ఎస్‌హెచ్ ప్రతినిధి రామాంజనేయులు, ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ● పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల పిలుపు



నాయకులతో మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

ఒంగోలు (కార్పొరేషన్), జనవరి 24 : ఎన్నికలు అతి సమీపంలో ఉన్నందున తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ తెలుగు తమ్ముళ్ళకు దిశానిర్దేశం చేశారు. బుధవారం ఒంగోలు నగరం గుంటూరు రోడ్డులో టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గడిచిన నాలుగున్నరేళ్ళలో వైసీపీ ప్రభుత్వం చేసిన అబద్ధాల హామీలను, నెరవేర్చలేకపోయిన నవరత్నాలను, ముఖ్యంగా ప్రజలపై మోపిన ఆర్థిక భారాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. అంతేగాకుండా ఎన్నికల సమయంలో మరి కొన్ని అబద్దాలతో ప్రజల్లో వస్తున్న వైసీపీ నాయకులు మోసాలను ప్రజల దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించాలని తెలిపారు. ఇప్పటికే టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రకటించగా, ఆ పథకాలన్నీ పేద, మధ్య తరగతి, అన్నీ వర్గాల సంక్షేమం కోసం రూపొందించనవే అని చెప్పారు. వాటిని వివరించి అందరిని చైతన్యం పరచాలని దామచర్ల కోరారు. సమావేశంలో నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, మాజీ మునిసిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, సంద్రపాటి వర్ధన్‌వర్త్, క్లస్టర్ ఇన్‌చార్జి పాలూరి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసరా కాదు.. టోకరా

వైసీపీ ప్రభుత్వం ప్రతిదానికి అక్కాచెల్లెమ్మలకు ఆసరా అంటూ అబద్ధపు ప్రచారాన్ని చేస్తుందని, అది ఆసరా కాదు. అక్కా చెల్లెలకు టోకరా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకవైపు అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిపై అణచివేతలు, ఉద్యోగాలు తొలగింపు చేస్తూ భయపెట్టి పాలన సాగిస్తున్న వైసీపీ పాలనకు మహిళలు బుద్ధి చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు పాలనతో మహిళలు మరింత ఆర్థిక పురోభివృద్ధి సాధించారన్నారు. మహిళలు సంతోషంగా ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని దామచర్ల కోరారు.

షాదీఖానా నిర్మాణం పూర్తికి చర్యలు

● ఎమ్మెల్యే బాలినేని



షాదీఖానాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24 : ఒంగోలులోని షాదీఖానా నిర్మాణానికి సం బంధించి మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కొత్త మార్కెట్లో నిర్మాణం పూర్తయిన షాదీ ఖానాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలోనే షాదీఖానాకు స్థలం కేటాయించినట్లు చెప్పారు. షాదీఖానాను రూ.4.80కోట్లతో అన్ని హంగులతో పూర్తి చేశామని, ఇంకా లెవలింగ్‌కు మరో రూ.40లక్షలు అవసరమవుతాయని ముస్లింలు తన దృష్టికి తెచ్చారని, ఆ నిధులను కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. షాదీఖానాలో వివాహం చేసుకు నే పేద ముస్లిం పెళ్ళికి తాను భోజనాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమి షనర్ వెంకటేశ్వరరావు, మైనార్టీ కార్పొరేషన్ డై రెక్టర్ మహబూబ్, సయ్యద్ జలీల్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

దామచర్ల హయాంలోనే శివారు కాలనీల అభివృద్ధి

● నాగ సత్యలత



మహిళలతో కలిసి అభివాదం చేస్తున్న నాగసత్యలత

ఒంగోలు(కార్పొరేషన్), జనవరి 24 : తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఎమ్మెల్యేగా దామచర్ల జనార్దన్ ఒంగోలు నగర అభివృద్ధికి విశేష కృషి చేశారని జనార్దన్ సతీమణి నాగసత్యలత పేర్కొన్నారు. నారీ కోసం నాగసత్యలతమ్మ కార్యక్రమం బుధవారం నగరంలోని 3వ డివిజన్, బలరామ్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనార్దన్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో నగరంలోని శివారుకాలనీలలో అభివృద్ధి, మౌలిక వసతులు కల్పించారన్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా కాలనీల్లో వర్షపునీరు నిలిచి ప్రజలు ఇబ్బందిపడేవారని, అయితే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి సైడు కాలువలు నిర్మించి, రహదారులు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ళయినా నేటికీ శివారుకాలనీల్లో ఒక్క అభివృద్ధి పని జరగలేదని విమర్శించారు. నగర అభివృద్ధి మరింతగా జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుని ప్రజల పాలనలో మరింత అభివృద్ధి సాధించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం చేయాలి

● కలెక్టర్ దినేష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికగర్గ్

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్ట స్ఫూర్తి దెబ్బతినకుండా బాధితులకు సత్వర న్యాయం జరిగేలా మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో బుధవారం ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత ప్రయోజనాలను ఆశిస్తూ ఇచ్చే ఫిర్యాదులపై కేసుల నమోదు, దర్యాప్తు విషయంలో అవగాహనతో వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిజమైన బాధితులకు న్యాయం జరగడంలో ఎలాంటి లోపం, జాప్యం లేకుండా చూడాలని చెప్పారు. బాధితులకు ఇచ్చే పరిహారాన్ని పంపిణీ చేసే సమయంలో వారి పిల్లలకు కూడా లభించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎస్సీఎస్టీల సమస్యలపై డివిజన్ స్థాయిలో నెలకు ఒకసారి పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక క్యార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎస్పీ మలికగర్గ్ మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాలలో ఈ చట్టం కింద 265 కేసులను నమోదు చేయగా వీటిలో 108 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. మిగతా కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసినట్లు చెప్పారు. కోర్టులో కూడా దోషులకు శిక్ష పడేలా చూడాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సూచించారు. సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఆర్వో ఆర్.శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్డీవోలు జాన్‌ఇర్విన్, విశ్వేశ్వరరావు, అధికారులు లక్ష్మానాయక్, జగన్నాథరావు, సుబ్బారావు, డీఎస్పీలు నారాయణస్వామి రెడ్డి, అశోక్‌వర్ధన్, వీరరాఘవరెడ్డి, వి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పి.లక్ష్మయ్య, జయరావు, బి.రమణమ్మ, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై సమీక్ష

ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు రహదారి భద్రతా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ దినేష్‌కుమార్ బుధవారం తన కార్యాలయలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల బ్లాక్ స్పాట్స్ నివేదికను సమర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ప్యాసింజర్ ఆటో పికప్ పాయింట్స్, ఫుడ్‌కోర్టును త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం పలు అంశాలపై సమీక్షిచారు.

రైతులకు అండగా ఆక్వా సాగుకు ఇన్సూరెన్స్

● ఏపీ ఆక్వాకల్చర్ అథారిటీ వైస్‌చైర్మన్ రఘురామ్



సదస్సులో మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ రఘురామ్

ఒంగోలు నగరం, జనవరి 24: రాష్ట్రంలోని ఆక్వా రైతులకు ఉపయుక్తంగా ఉండేలా ఇన్సూరెన్స్‌ను అమలు చేస్తామని ఏపీ ఆక్వాకల్చర్ అభివృద్ధి అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురామ్ పేర్కొన్నారు. ఆక్వా రైతులు ఎంతో కాలంగా ఇన్సూరెన్స్ పథకం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా ఇన్సూరెన్స్‌ను అమల్లోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. బుధవారం ఒంగోలులో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ పేర్లతో రైతులకు ప్రభుత్వం సాయం తెలుగుదేశం పాలనలో అందలేదన్నారు. నేడు సాగులో ఉన్న మూడొంతుల సాగును ఆక్వా జోన్‌లోకి తెచ్చి రూపాయిన్నరకే కరెంటు రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. జిల్లా ఆక్వా రైతుల సంఘం అధ్యక్షుడు గోపీనాథ్ మాట్లాడుతూ కొత్తగా అమల్లోకి రానున్న ఇన్సూరెన్స్ పథకం కింద రైతులు కట్టాల్సిన ప్రీమియం వారికి భారం కాకూడదని పేర్కొన్నారు. ఐదెకరాల సాగు చేసే రైతు రూ.80వేల ప్రీమియం చెల్లించటం కష్టంగా ఉంటుందని ఆయన చెప్పారు. సమావేశంలో ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు శ్రీనివాసనన్, పార్థసారథి, శివశంకరమూర్తి, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వా కల్చర్ టెక్నికల్ సైంటిస్టు సీవీ.సాయిరామ్, ఆక్వా సంఘం జాతీయ అధ్యక్షులు మోహనరాజు, భాస్కరరాజు, జిల్లా మత్స్యశాఖ జేడీ చంద్రశేఖరరెడ్డి, బాపట్ల జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్, నెల్లూరు జిల్లా అసి స్టెంట్ డైరెక్టర్ రంగనాథబాబు, తిరుపతి జిల్లా ఏడీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మెట్ట తామరతో మురుగు నిల్వలకు శాశ్వత పరిష్కారం



మెట్ట తామర మొక్కలను నాటిస్తున్న డీపీవో

సంతనూతలపాడు, జనవరి 24: మెట్టతామరతో మురుగునీటి నిల్వలకు శాశ్వత పరిష్కారం ఉంటుందని డీపీవో నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంతనూ తలపాడు పోలీస్‌స్టేషన్, త్రిపురాంతకస్వామి ఆలయ సమీపంలోని పెద్ద డ్రైనేజీలో డీపీవో సమక్షంలో మెట్ట తామర మొక్కలను నాటించారు. ఈ మొక్కల వల్ల దుర్వాసన రాకుండా శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు. అంతేకాకుండా దోమల బాధ తగ్గుముఖం పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ రామకృష్ణ, ఈ వో ప్రతాప్, సర్పంచ్ డి.నాగమణి, మండల వైసీపీ కన్వీనర్ డి.చెంచిరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

ఏఈఆర్‌వోకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టిస్ అవార్డు

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24 : ఓటర్ల జాబితా సవరణలో ఉత్తమ ప్రతిభ చూపిన గిద్దలూరు ఏఈఆర్‌వో డి.సీతారామయ్య బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీస్ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం విజయవాడలో జరిగే కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా సీతారామయ్య ఈ అవార్డును అందుకోనున్నారు. ఇటీవల జరిగిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో గిద్దలూరు ఏఈఆర్‌వో సీతారామయ్య అన్ని అంశాల్లో ముందుభాగంలో ఉండటంతో రాష్ట్రంలో అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే ఉత్తమ బూత్‌లెవల్ అధికారి(బీఎల్‌వోగా) మద్దిపాడుకు చెందిన షేక్ అరిఫా గవర్నర్ చేతులమీదుగా అవార్డును అందుకోనున్నారు.

గుండ్లకమ్మకు సాగర్ నీటిని విడుదల చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24 : గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రెండు టీఎంసీల సాగర్ జలాలను విడుదల చేసి ఒంగోలు నగర ప్రజల దాహార్తితో పాటు పంటలకు సాగునీటిని అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కె.వీరారెడ్డి కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలో ఒంగోలు నగరంతో పాటు 45 గ్రామాల ప్రజలకు తాగునీరు అవసరాలు, లక్షకు పైగా ఎకరాల్లో వేసిన పంటలు కాపాడేందుకు సాగర్ జలాలను విడుదల చేయాలని వారు పేర్కొన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టులోని రెండు, మూడు గేట్లు కొట్టుకుపోవడం, మిగతా గేట్లు కూడా రిపేర్లు కారణంగా గతంలో కురిసిన వర్షాలతో వచ్చిన నీరు సముద్రంలోకి వెళ్ళిపోయిందన్నారు. నీరు సముద్రపాలు కావడం వల్ల గుండ్లకమ్మ పరిధిలో సాగు, తాగునీటికి ఇబ్బందికరంగా మారిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. అందువల్ల సాగర్ జలాలతో గుండ్లకమ్మను నింపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వడ్డే హనుమారెడ్డి, ఆర్.లక్ష్మి, డి.అరుణ, డి.సుబ్బరత్నం తదితరులు పాల్గొన్నారు.

31న టీడీపీ యాదవసాధికార సదస్సు

ఒంగోలు(కార్పొరేషన్), జనవరి 24 : జిల్లా తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం యాదవ సాధికార సదస్సు ఈనెల 31వ తేదీన ఒంగోలులోని ఓ ప్రైవేటు పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ తెలిపారు. బుధవారం స్థానిక తన కార్యాలయంలో యాదవ సామాజిక సాధికార సమితి నాయకులతో సమావేశం అయిన జిల్లాలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం పార్టీకి అండగా ఉండాలని కోరారు. అలాగే రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయడం కోసం ముందస్తుగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజు జరిగే కార్యక్రమాన్ని యాదవులందరూ విజయవంతం చేయాలని, అలాగే బడుగు, బలహీన వర్గాలను కలుపుకుని పోవాలని ఆయన కోరారు.

పాత పెన్షన్ల సభను విజయవంతం చేయాలి

ఒంగోలు(విద్య), జనవరి 24: పాత పెన్షన్ల సాధనకు ఈనెల 28న రాజమండ్రిలో జరిగే సభను విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఓవీ.వీరారెడ్డి, డి.వీరాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు ఈ సభకు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయించాలి

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24 : జిల్లాకు రావాల్సిన ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్ రూ.రెండున్నర కోట్లు మంజూరు చేయించాలని దళిత సంఘాల నాయకులు బుధవారం స్థానిక సంతపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రిలీఫ్ మంజూరు చేయాలని నాలుగు నెలల క్రితం జిల్లా కలెక్టర్ లేఖ రాసినా ఇంత వరకు ప్రభుత్వం ఒక్క రూపాయి మంజూరు చేయలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. అందువల్ల వెంటనే రిలీఫ్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, జంగ్రాజుపల్లి ఆంజనేయులు, దారా అంజయ్య, కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

31లోపు ఎన్ఎంఎంఎస్ వివరాలు నమోదు చేయాలి

ఒంగోలు(విద్య), జనవరి 24: గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన జాతీయ ఉపకారవేతన పరీక్ష నేషనల్ మాథ్స్ కమ్ మెరిట్‌స్కాలర్‌షిప్ కు ఎంపికైన విద్యార్థులు తమ వివరాలను ఈనెల 31లోపు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో నమోదు చేయాలని డీఈవో వీఎస్.సుబ్బారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2019, 2021, 2022 సంవత్సరాల్లో ఎంపికైన వారు కూడా రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. విద్యార్థి పేరు, తండ్రిపేరు, పుట్టిన తేదీలలో తేడా ఉన్నా, మిస్ మ్యాచ్ ప్రాబ్లం ఉన్నా ఈనెల 27లోపు డీఈవో కార్యాలయానికి పంపించాలని ఆయన కోరారు.

30లోపు డీఈఎల్ఈడీ పరీక్ష ఫీజు చెల్లించాలి

ఒంగోలు(విద్య), జనవరి 24 : డీఈఎల్ఈడీ మూడవ సెమిస్టర్ 2022-24 రెగ్యులర్ విద్యార్థులు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 30వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్ బుధవారం తెలిపారు. నాలుగు సబ్జెక్టుల వరకు రూ.250, మూడు సబ్జెక్టులకు రూ.175, రెండు సబ్జెక్టులకు రూ.150, ఒక్క సబ్జెక్టుకు రూ.125 పరీక్ష ఫీజు చెల్లించాలి. రూ.50 రుసుంతో ఫిబ్రవరి 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించాలని కోరారు.

రేపటి ట్రాక్టర్ల ర్యాలీని విజయవంతం చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24: కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం ఒంగోలులో జరిగే ట్రాక్టర్ల ర్యాలీని విజయవంతం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మంచిపుస్తకం షాపు వద్ద బుధవారం ర్యాలీకి మద్దతుగా జరిగిన సంఘీభావ సమావేశానికి బి.సుబ్బారావు, రాయపాటి జగదీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ చుండూరి రంగారావు, ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్, జిల్లా అభివృద్ధి వేదిక నాయకురాలు కె.అరుణ మాట్లాడారు. ట్రాక్టర్ల ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బి.రఘురాం, దాసరి సుందరం, ఎం.జార్జి, పేరయ్య సలార్, వి.రామ్మోహన్‌రెడ్డి, వి.మోజెష్, సీహెచ్.మాధవ, కరవది సుబ్బారావు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

నేడు మంత్రి నాగార్జునతో సన్నాహక సమావేశం

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24 : సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మంత్రి మేరుగ నాగార్జునతో గురువారం సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ నియోజకవర్గ ముఖ్య నాయకులు తెలిపారు. స్థానిక లాయర్‌పేటలోని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసంలో బుధవారం నియోజకవర్గానికి చెందిన మారెళ్ళ బంగారుబాబు, ఇనగంటి పిచ్చిరెడ్డి తదితరులు సమావేశమయ్యారు. అనంతరం నాగులుప్పలపాడుకు చెందిన మారెళ్ళ బంగారుబాబు మాట్లాడుతూ బాలినేని శ్రీనివాసరెడ్డి సూచన మేరకు మంత్రి నాగార్జునతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

28న ఎండ్లూరి సుధాకర్ స్మారక సభ

ఒంగోలు(కల్చరల్), జనవరి 24: ప్రముఖ కవి, సాహితీవేత్త ఎండ్లూరి సుధాకర్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 28వ తేదీన స్మారక సాహిత్య సభ నిర్వహిస్తున్నట్లు జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ తెలిపారు. స్థానిక శ్రీనగర్ కాలనీలోని డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు విజ్ఞాన భవన్‌లో సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ సభలో ప్రముఖ రచయిత్రి గంగవరపు సునీత, బెంగళూరుకు చెంది నాతాని హనుమంతరావుతు ముఖ్యవక్తలుగా పాల్గొంటారన్నారు. జిల్లాలోని కవులు, సాహిత్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని రవికుమార్ బుధవారం ప్రకటనలో కోరారు.

మహిళ జీవనోపాధికి ఆర్థిక సహాయం

ఒంగోలు(కల్చరల్), జనవరి 24: మార్కాపురానికి చెందిన పేద మహిళ ఆఫ్రిన్ కుటుంబ జీవనోపాధికి ఒంగోలులోని సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ బుధవారం రూ.16 వేల విలువైన వస్తువులు, ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో సెక్రటరీ షేక్ సర్దార్‌బాషా ఆమెకు ఫ్యాన్లు, ఇతర సామగ్రి, నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఫ్రిన్ తల్లి మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నదని, ఆమె ఉన్నత చదువులకు కూడా ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

ముగిసిన శ్రీరామ మండల హోమం



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

ఒంగోలు(కల్చరల్), జనవరి 24: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గత 41 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీరామ మండల దీక్షా హోమం ఘనంగా ముగిసింది. స్థానిక దిబ్బలరోడ్ లోని శ్రీ అనంత కోదండరామ స్వామి దేవస్థానంలో ప్రముఖ వేదపండితులు పరాంకుశం కేశవాచార్యులు నేతృత్వంలో పరాంకుశం చక్రవర్తి, రంగనాథ్ యాజ్ఞీకంలో పూజా కార్యక్రమాలను వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవాచార్యులు మాట్లాడుతూ 500 సంవత్సరాలుగా హిందువుల కల సాకారమవుతున్న వేళ ప్రతి ఒక్కరికీ శ్రీరాముని కృపాకటాక్షం కలగాలనే సంకల్పంతో మండల దీక్ష, హోమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆలయ నిర్వాహకవర్గ ప్రతినిధి డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం దాతల సహాయంతో దేవస్థాన పునర్నిర్మాణం శరవేగంగా జరుగుతున్నదని తెలిపారు.

అంగన్‌వాడీలను బెదిరిస్తున్నారంటూ ఫిర్యాదు



పీడీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఒంగోలునగరం, జనవరి 24: సమ్మె విరమించి విధుల్లో చేరేందుకు వెళుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలను అధికారులు బెదిరింపులకు గురిచేస్తున్నారని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బుధవారం ఒంగోలులో జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మాధురికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ మెకు లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేశారు. సమ్మె విరమించి విధుల్లో చేరేలోపే అధికారులు కేంద్రాలకు తనిఖీలకు వెళ్ళి తలుపులు వేసి ఉన్నాయంటూ అంగన్‌వాడీలను బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. జాయినింగ్ లేఖలను అందజేసేందుకు కార్యాలయాలకు వెళితే కేంద్రాల్లో లేరంటూ బెదిరిస్తున్నారని చెప్పారు. సమ్మె కాలంలో సచివాలయాలకు తోలిన సరుకులను కేంద్రాలకు అప్పగించాలని, తాళాలు వెంటనే అప్పగించాలని పీడీని నాయకులు కోరారు. కార్యక్రమలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ, యూనియన్ గౌరవాధ్యక్షులు రమేష్, కేవీ.సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందిస్తాం : మంత్రి మేరుగ



స్విచ్చాన్ చేసి నీటిని విడుదల చేస్తున్న మంత్రి నాగార్జున

మద్దిపాడు, జనవరి 24: రైతులు సాగు చేసిన పంటలకు సాగునీరు అందించటమే తన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. బుధవారం ఆయన గుండ్ల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నుంచి రెండు టీఎంసీల నీటిని గుండ్లకమ్మకు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా సాగునీటిని అందజేస్తున్నామని చెప్పారు. గుండ్లకమ్మ గేట్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వబోమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, ఎంపీటీసీ కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరావు, వైసీపీ మండల కన్వీనర్ మండల అప్పారావు, నందిపాడు సొసైటీ చైర్మన్ పూనాటి అప్పారావు, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజవాడ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేస్‌లో ఘనంగా బాలికా దినోత్సవం

ఒంగోలు(విద్య), జనవరి 24: ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలికాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ బాలికల సంరక్షణ అందరి బాధ్యతన్నారు. అనంతరం విద్యార్థినులకు పలు పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, డీన్‌లు ఆర్.వీరాంజనేయులు, రూప, ఎస్.వైష్ణవి పాల్గొన్నారు.

సంతనూతలపాడు జడ్పీ హైస్కూల్లో..

సంతనూతలపాడు: సంతనూతలపాడు జడ్పీ హైస్కూల్లో బుధవారం జాతీయ బాలికాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆటపాటలతో సందడి చేశారు. హెచ్ఎం పి.రామారావు ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మంగమూరు జడ్పీ హైస్కూల్లోను బాలికాదినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సార్డ్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి ప్రసాద్ పాల్గొన్నారు. పేర్నమిట్ట జడ్పీహైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో సీడీపీవో ఫణిరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రాగానే బీసీ రక్షణ చట్టం

● ఎమ్మెల్యే స్వామి



జయహో బీసీ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే స్వామి, సత్య

టంగుటూరు, జనవరి 24 : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి హామీ ఇచ్చారు. టంగుటూరులోని వాణీనగర్, నార్త్ బీసీ కాలనీలో బుధవారం జయహో బీసీ సదస్సులు నిర్వహించారు. తొలుత వాణీనగర్‌లో కార్యక్రమం నిర్వహించిన టీడీపీ నాయకులు అక్కడ ముగియగానే ర్యాలీగా నార్త్ బీసీ కాలనీలోని ముస్లిం మైనారిటీలు నివసించే ప్రాంతానికి చేరుకున్నారు. రెండు చోట్లా ఎమ్మెల్యే స్వామి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగానే బీసీ చట్టం వారికి తగిన రక్షణ కల్పిస్తుందన్నారు. టీడీపీ అండ బీసీలేనని, బీసీలు మాపార్టీ అని చెప్పుకునేది తెలుగుదేశమేనన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బీసీలను బలిపశువులను చేసిందని స్వామి విమర్శించారు. అనేక మంది బీసీలు ప్రభుత్వ దౌర్జన్యంతో అశువులు బాశారని, వందలాది అక్రమ కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. నాటి టీడీపీ ప్రభుత్వం ఆదరణ పథకం ప్రవేశపెట్టి చేనేతలు, కల్లుగీత కార్మికులు, ఇతర చేతివృత్తుల వారికి పనిముట్లు ఇచ్చి చేయూతనందించిందని గుర్తు చేశారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందని, ఒక్కరికి కూడా రుణం ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ పాలనలో బీసీ, ఎస్సీ మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చేది టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వమన్న ఆయన ఆతర్వాత అమలుచేయనున్న ఆరు పథకాలను బీసీలకు వివరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సుల్లో పార్టీ పరిశీలకుడు ఆడకా స్వాములు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రాంబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, సర్పంచ్ మద్దిరాల మమత, పార్టీ పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, బీసీ నాయకులు నారాయణస్వామి, మిడసల బ్రహ్మయ్య, తోకల భారతి, శ్రీదేవి, మొలకలపల్లి శ్రీనివాసరావు, కందేటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే దళితవాడల అభివృద్ధి

సింగరాయకొండ : రాష్ట్రంలో దళితవాడల అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారికి అమలయ్యే 27 రకాల పథకాలను రద్దు చేసి పాతాళానికి తొక్కిన ద్రోహి జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పాకల అంబేడ్కర్ నగర్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో దళితుల సంక్షేమం కోసం రూ. 40,000 కోట్లు ఖర్చు చేశామన్నారు. దళితులకు విద్య, వైద్యం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు చంద్రబాబు పెద్దపీట వేశారని తెలిపారు. నూటికినూరు శాతం సబ్‌ప్లాన్ నిధులు దళితవాడల అభివృద్ధికే ఖర్చుచేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో దళితులపై 6,000కు పైగా దాడులు జరిగాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైసీపీ ప్రభుత్వానికి దళితులు బుద్ధిచెప్పాలని కోరారు. అనంతరం ఇంటింటికీ తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, సర్పంచ్ సైకం చంద్రశేఖర్, నేతలు కూనపురెడ్డి సుబ్బారావు, సుదర్శి చంటి, మించల బ్రహ్మయ్య, యస్దాని, శీలం చంటి, నర్రా రాంబాబు, అంబటి కోటేశ్వరరావు, రేణుమాల పోతురాజు, పసుమర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు టీడీపీలో చేరిక

మండలంలోని శానంపూడికి చెందిన 30 కుటుంబాల వైసీపీ వారు బుధవారం సింగరాయకొండలో ఎమ్మెల్యే స్వామి, సత్య సమక్షంలో టీడీపీలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శానంపూడి గ్రామానికి చెందిన మద్దసాని కోటేశ్వరరావు, మాదాల శ్రీకాంత్, అశోక్, పందిటి హరిబాబు, మేకల హరికృష్ణ, మోటుపల్లి బ్రహ్మయ్య, నరసయ్య, బాలకృష్ణ మల్లెల శ్రీను, శివ, జేడీ శ్రీను, తగరం బాల కోటయ్య, రావినూతల ఏడుకొండలు, కూతల నాగరాజు, పంబా మాలకొండయ్య, కూతల పెదపిచ్చయ్య, శ్రీనివాసరావు, చెన్నయ్య, యూసఫ్, బ్రహ్మయ్య, పంటగాని నాగరాజుతోపాటు మరికొన్ని కుటుంబాలు ఉన్నాయి.

'చీమకుర్తి' సేవలు ఎనలేనివి

టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు చీమకుర్తి వెంకటేశ్వర్లు పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని, ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం మూలగుంటపాడులోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్యన్నారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, వెంకటేశ్వర్లు కుమారుడైన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, మరో కుమారుడు శ్రీకాంత్, పార్టీ మండల పరిశీలకుడు సుబ్బారావు, టీడీపీ నాయకులు షేక్ సంధాని బాషా, కూనపరెడ్డి సుబ్బారావు, చిగురుపాటి గిరి, మించల బ్రహ్మయ్య, దక్షిణం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇలాగైతే రొయ్యల సాగు చేయలేం!

వ్యయం అధికం.. రాబడి స్వల్పం
విద్యుత్ చార్జీల భారం మోయలేకపోతున్నాం
సరఫరాలోనూ అనేక సమస్యలు
సక్రమంగా అందని సబ్సిడీ
ఆక్వా కల్చర్ అథారిటీ వైస్‌చైర్మన్ ఎదుట రైతుల గగ్గోలు



సదస్సులో మాట్లాడుతున్న రఘురామ్

టంగుటూరు, జనవరి 24: 'విద్యుత్ సమస్యలతో విలవిల్లాడిపోతున్నాం. సరఫరా సక్రమంగా ఉండటం లేదు. చార్జీల భారం మోయలేకపోతున్నాం. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ అందడం లేదు. విద్యుత్ తీగలు పదేపదే తెగిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పెట్టుబడి ఖర్చులు అధికమయ్యాయి. రాబడి తగ్గిపోయింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఇక రొయ్యల సాగు చేయలేం' అని ఆక్వా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా కల్చర్ అథారిటీ వైస్‌చైర్మన్ రఘురాం బుధవారం మండలంలోని అనంతవరం వద్ద రొయ్యల చెరువులను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు తాము పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. హేచరీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ కరెంటు సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్ సబ్సిడీ సక్రమంగా రావడం లేదన్నారు. ఎవరికి వస్తుందో, ఎప్పుడు వస్తుందో, ఎందుకు వస్తుందో కూడా అంతుబట్టడం లేదన్నారు. పైగా యూనిట్‌కు చార్జీ రూ. 6.50 వసూలు చేస్తుండటంతో భారీ మొత్తంలో బిల్లులు చెల్లించలేక చిన్నసన్నకారు రైతులు అల్లాడిపోతున్నారన్న ఆవేదన వ్యక్తం చేశారు. పదిహేనేళ్ల నాటి విద్యుత్ తీగలు ఉన్నాయని, అవి ఉప్పునీటి గాలికి పదేపదే తెగిపోతున్నాయని ఆయన తెలిపారు. తీగలు మార్చాల్సిన విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొత్తపట్నంకు చెందిన రొయ్య రైతు సుబ్బారెడ్డి మాట్లాడుతూ డీకే భూములకు కూడా విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఆలకూరపాడుకు చెందిన రైతు దివి హరిబాబు మాట్లాడుతూ తనకు విద్యుత్ వినియోగం నిల్ అని చూపుతూనే రూ.31 వేల బిల్లు వచ్చిందని, ఎవరికి చెప్పుకోవాలో అర్థంకావడంలేదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చినరాగరాజు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు ప్రశ్నించే వారిని వేధించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొంతన లేని విద్యుత్ బిల్లులు వస్తున్నాయని అత్యధిక మంది రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ డీఈ సమాధానమిస్తూ పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్లనే మరమ్మతుల్లో జాప్యం జరుగుతున్నదన్నారు. త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, ఆక్వా రైతులంతా వచ్చి సమస్యలు తెలియజేస్తే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రెండో రోజుకు చేసిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె



ప్రగతిభవన్ వద్ద నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

ఒంగోలు నగరం, జనవరి 24: తమ డిమాండ్ల సాధన కోసం సెర్ప్ ఉద్యోగులు తలపెట్టిన సమ్మె బుధవారానికి రెండో రోజుకు చేరింది. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు సంబంధిత అధికారులకు, మండల స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎంపీడీవోలకు వినతిపత్రాలను అందజేశారు. ప్రజాప్రతినిధులకు కూడా కొన్ని చోట్ల ఉద్యోగులు వినతిపత్రాలను సమర్పించారు. ఒంగోలులోని ప్రగతిభవన్ వద్ద ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాగా ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేసే దిశగా సెర్ప్ జేఏసీ జిల్లా ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదరిక నిర్మూలన కోసం వైఎస్సార్ కేపీ పథకంలో భాగంగా పలు పథకాలను అమలు చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు ఉద్యమంలో వారిని సహాయ సహకారాలు కూడా తీసుకోవాలని అనుకుంటున్నారు. జిల్లాలో లక్షల సంఖ్యలో ఉన్న పొదుపు మహిళల సహకారం కూడా సెర్ప్ ఉద్యోగులు కోరే అవకాశం ఉంది. కాగా గురువారం నుంచి ధర్నా శిబిరాన్ని సెర్ప్ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ప్రారంభించనున్నారు.

ఆర్టీసీ బస్సుకు చుట్టుకున్న కేబుల్ వైర్లు

తప్పిన పెనుప్రమాదం ● విరిగిపడిన విద్యుత్ స్తంభం ● నిలిచిపోయిన కరెంటు సరఫరా ● ప్రయాణికులు సురక్షితం



విద్యుత్ తీగలు తెగడంతో చూసేందుకు వచ్చిన జనం

కొండపి, జనవరి 24: విద్యుత్ మెయిన్‌లైను స్తంభానికి కట్టిన కేబుల్ వైర్లు ఆర్టీసీ బస్సుకు చుట్టుకున్నాయి. దీంతో స్తంభం కూడా విరిగిపడింది. ఆ సమయంలో కరెంటు సరఫరా నిలిచిపోవడంతో 30 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటన మండలంలోని పెట్లూరు వద్ద బుధవారం చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే.. పెట్లూరులో కేబుల్ వైర్లు తక్కువ ఎత్తులో ఉన్నాయి. కొండపి నుంచి పొదిలి వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు అవి తగులుకున్నాయి. వేగంగా వెళ్తున్న బస్సు వాటిని లెక్కళ్లడంతో విద్యుత్ స్తంభం కూడా కదిలి రోడ్డు పక్కన ఉన్న వైఎస్సార్ విగ్రహంపై పడింది. విగ్రహానికి తీగలు తగులుకున్నాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విగ్రహం కూడా ఒరిగిపోయింది. ప్రయాణికులు గగ్గోలు పెట్టడంతో డ్రైవర్ బస్సును ఆపాడు. విద్యుత్ స్తంభం బస్సుమీద పడకపోవడం, వెంటనే సరఫరా నిలిచిపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న 30 మంది ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు బస్సును కొండపి స్టేషన్‌కు తరలించారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారులు సరఫరాను పునరుద్ధరించారు.

చిరస్మరణీయుడు పరిటాల రవి





ఒంగోలు, ఎనికపాడులో పరిటాల రవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఒంగోలు(కార్పొరేషన్), జనవరి 24 : తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ మంత్రి పరిటాల రవి 19వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని అంజయ్యరోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, పరిటాల అభిమానులు పాల్గొని పరిటాల విగ్రహానికి నివాళులర్పించారు. ప్రజల మనిషిగా, ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయే వ్యక్తి పరిటాల రవి అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, మాలెంపాటి కృష్ణారావు, ధర్మ, ప్రదీప్, ఆర్ల వెంకటరత్నం రావుల పద్మజ, అనంతమ్మ పాల్గొన్నారు.

ఎనికపాడులో..

సంతనూతలపాడు: మాజీమంత్రి పరిటాల రవి వర్ధంతి వేడుకలు బుధవారం రాత్రి ఎనికపాడు గ్రామంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు హాజరై పరిటాలరవి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.ప్రసాద్, పి.సాంబశివరావు, వెంకట్రావు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు ఎస్సై బదిలీ

టంగుటూరు, జనవరి 24 : టంగుటూరు ఎస్సై ఖాదర్‌బాషా బదిలీ అయ్యారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఆయన్ను గుంటూరు జిల్లాకు పంపారు. నెల్లూరు సొంత జిల్లా అయిన పోలీసు అధికారులందరినీ గుంటూరు జిల్లాకు స్థానచలనం కల్పించారు. అందులో భాగంగా నెల్లూరు జిల్లాకు చెందిన బాషాను గుంటూరుకు పంపినట్లు తెలుస్తోంది. అయితే బాషా టంగుటూరు పోలీసు స్టేషన్‌లో విధుల్లో చేరి రెండేళ్లలోపే కావడం, ఆయన సతీమణి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెడ్‌నర్స్‌గా పని చేస్తున్నందున ఆ యన ఇక్కడే ఉండేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

9 గంటలు నిలిచిన కరెంట్

తీవ్ర అసౌకర్యానికి గురైన ప్రజలు

కంభం, జనవరి 24 : కంభం మండలం కందులాపురం పంచాయతీ పరిధిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల పేరుతో 9గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో ప్రజలు, వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కంభం విద్యుత్ ఏఈ నరసయ్య మంగళవారం సాయంత్రం ముందస్తుగా ఎటువంటి పత్రిక ప్రకటన ఇవ్వకుండా వాట్సప్‌లో కందులాపురం పంచాయతీ పరిధిలోని నెహ్రూ నగర్ 1, 2, 3, 4, 5 వీధులకు విద్యుత్ సరఫరా అందించే టాట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని మెసేజ్ పెట్టారు. అనేక మందికి ఈ విషయం గమనించలేదు. బుధవారం ఉదయం 8.15గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేసిన అధికారులు సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఇవ్వకపోవడంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రజలు నీరు లేక ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ అధికారులు ముందస్తుగా సమాచారం పత్రిక ప్రకటనలో ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారు.

కార్మిక చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలి



పెద్ద దోర్నాల, జనవరి 24 : ఒంగోలులో గురువారం నిర్వహించే కార్మిక చై తన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ శాఖ ఒంగోలు పార్లమెం ట్ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య బుధవారం ప్రకటనలో పిలుపునిచ్చా రు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యం లో టెక్కలి నుంచి కుప్పం వరకు నిర్వహిస్తున్న కార్మిక చైతన్య బస్సు యాత్ర గురువారం ఒంగోలుకు చేరుకుంటుందని మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే బహిరంగ సభకు టీఎన్‌టీయూసీ రాష్ట్ర కమిటీ నుంచి మండల స్థా యి సభ్యులు, టీడీపీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ధర్నాను జయప్రదం చేయండి

పొదిలి, జనవరి 24 : సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర పెన్షనర్ సంఘం పిలుపు మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అధ్యక్షుడు ఏబాదుల్లా బుధవారంప్రకటనలో తెలిపారు. 11వ పీఆర్సీ 2022 నుండి తగ్గించిన అడిషనల్ క్వాంటంను తిరిగి యధావిధిగా ఇవ్వాలని, 70 సంవత్సరాల వారికి 10శాతం, 75 సంవత్సరాల వారికి 15శాతంకు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. హెల్త్‌కార్డులు, మెడికల్ బిల్లులు పెంచే విషయాన్ని డిమాండ్ చేస్తూ జరిగే ధర్నాను పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల పెన్షనర్లు జయప్రదం చేయాలని కోరారు

ఆసరా కాదు..టోకరా..!

- డ్వాక్రాలకు అన్యాయం చేసిన వైసీపీ
- మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



టీడీపీలో చేరిన వారికి కండువాల కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జనవరి 24 : రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న జగన్‌రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీలను మరిచి ఆసరా పథకం పేరుతో టోకరా వేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చే మహిళ సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో పసుపు కుంకుమ కింద కోటి మంది మహిళలకు 20 వేల చొప్పున అందించిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి పాలనలో 50లక్షల మంది డ్వాక్రా మహిళలకు టోకరా వేశారన్నారు. రాష్ట్రంలో 1.14 కోట్ల మంది డ్వాక్రా మహిళలు ఉంటే ఈ పథకాన్ని కేవలం 79 లక్షల మందికి కుదించి మహిళలకు అన్యాయం చేశారని అశోక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత జగన్‌రెడ్డి మద్యం రేట్లను అమాంతం పెంచి నాసిరకం మద్యాన్ని అమ్ముతూ పేదల బతుకులను రోడ్డుపాలుచేస్తున్నారని అన్నారు. పేదల కష్టాన్ని మద్యం ద్వారా జగన్‌రెడ్డి దోచుకుంటున్నారని ఆరోపించారు. జే బ్రాండ్ మద్యంతో 35లక్షల మంది పేదలు వివిధ రకాల వ్యాధులబారిన పడగా, 30 వేల మంది మృతిచెందారని తెలిపారు. చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్‌రెడ్డి మహిళల ద్రోహి అని, పెంచిన ధరల కారణంగా ఒక్కో కుటుంబానికి 57 నెలల పాలనలో 3లక్షల భారం మోపారని ధ్వజమెత్తారు. ఇచ్చేది గోరంత దోచుకున్నది కొండంత అని విమర్శించారు. చంద్రబాబు పాలనలో సున్నా వడ్డీ 5లక్షలకు వర్తింప చేస్తే జగన్‌రెడ్డి 3లక్షలకు కుదించి మోసం చేశారన్నారు. ఆ మూడు లక్షలకు సున్నా వడ్డీ కేంద్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. సెంట్ స్థలంలో ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పులపాలు చేశారన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ఇవ్వలేదని, చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి సంవత్సరంలోనే ఇళ్లలను లబ్ధిదారులకు అందించేవారన్నారు. పెళ్లి కానుక రద్దుతో పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం జరిగిందన్నారు. అంగన్‌వాడీల జీతాలను చంద్రబాబు 6300 పెంచగా, జగన్ కేవలం వెయ్యి మాత్రమే పెంచారన్నారు. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4శాతం, కాగా ఏపీలో 96.2శాతం ఉండడంపై అశోక్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మహిళ భద్రతలో జగన్‌రెడ్డి డొల్లతనాన్ని ఇది తెలియజేస్తుందన్నారు.

రాబోయే ఎన్నికల్లో మ హిళా శక్తి ముందు వైసీపీ పాలకులు భస్మంకావడం తథ్యమన్నారు.

ఎస్సీ, ఎస్టీలను ముంచిన జగన్‌రెడ్డి

- వైసీపీని వీడి టీడీపీలో చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన అశోక్‌రెడ్డి

రాష్ట్రంలో అధికారం చేపట్టిన జగన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీలను నట్టేట ముంచారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం గిద్దలూరు టీడీపీ కార్యాలయంలో అర్ధవీడు మండలం గన్నేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కుటుంబాలు గుడిపాటి వెంకటయ్య, గుడిపాటి యోహాన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఎస్సీలు తెలుగదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి నా ఎస్సీ, నా ఎస్టీలు అంటూనే మోసగించారన్నారు. వారిపై దాడులు చేస్తూ దద్దమ్మ పాలన సాగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీలందరూ జగన్‌రెడ్డికి గట్టి దెబ్బ కొట్టాలన్నారు. పార్టీలో చేరిన వారిలో బేతం రాజు, బాబు, అనిల్, మామిళ్ల లక్ష్మయ్య, ఏసురత్నం, గుడిపాటి చిన్నకాశయ్య, దార ఏసయ్య, మామిళ్ల రవి, బెజవాడ లక్ష్మయ్య, గుడిపాటి చిన్న రంగయ్యతోపాటు గన్నేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గుడిపాటి చిరంజీవి, దూదేకుల బాషా, దూదేకుల కాశయ్య, మండల ఉపాధ్యక్షుడు సూరె కృష్ణయ్య పాల్గొన్నారు.



కరపత్రాలను అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

టీడీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

కటకానిపల్లెలో ఎరిక్షన్‌బాబు

పెద్దదోర్నాల, జనవరి 24 : టీడీపీతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని కటకానిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ..భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్‌బాబు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అందజేసిన పండుగ కానుకలు, పెళ్లి కానుకలు, చంద్రన్న బీమా, కార్పొరేషన్ల ద్వారా రుణాలు, రాయితీలపై వ్యవసాయ పరికరాలు, నిరుద్యోగ భృతి, సబ్‌ప్లాన్‌లతోపాటు పలు పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక చేయూతనందించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్నిరకాలపై ధరలు పెంచి, పథకాలపై కోత విధించి పేదలపై ఆర్థిక భారాలు మోపారన్నారు. వరుసగా పెంచిన గ్యాస్, కరెంట్, పెట్రోలు ధరలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ధరలను నియంత్రించి ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కిస్తామన్నారు. అందుకోసమే చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని ఎరిక్షన్‌బాబు వివరించారు. ప్రధానంగా మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ఇంట్లో ఎంతమంది ఆడపిల్లలున్నా ఒకొక్కరికీ రూ.1500లు, ఏడాదికి రూ.15 వేలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు రూ.3వేల భృతి, రైతులకు రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి టీడీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎరిక్షన్‌బాబు విజ్ఞప్తి చేశారు.

పది కుటుంబాలు చేరిక

ఎరిక్షన్‌బాబు సమక్షంలో కటకానిపల్లె గ్రామానికి చెందిన రావెళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి పది కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు ఏర్వ మల్లికార్జున రెడ్డి, నాయకులు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, దేసు నాగేంద్రబాబు, చంటి, చల్లా వెంకటేశ్వర్లు, షేక్ సమ్మద్ భాష, షేక్ ఇస్మాయిల్, కె శ్రీనివాసులు, ఎలకపాటి చంచయ్యషేక్‌బాషా, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, ఆర్ సుబ్బరత్నం, మౌలాలి పాల్గొన్నారు.

టీడీపీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం : టీడీపీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లను టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఓటర్ల జాబితాపై ఓటర్లను చైతన్యం చేయాలని కోరారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందించిన పథకాలు, అభివృద్ధిని తెలియజేయాలన్నారు. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడంద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, కార్యదర్శి బోడా చెన్నవీరయ్య, మాజీ సర్పంచి కంచర్ల సత్యనారాయణగౌడ్, నియోజకవర్గ కోఆర్డినేటరు షేక్ హజరు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలపై విచారించాలి

కంభం, జనవరి 24 : కంభం 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై వచ్చిన నిరాధార ఆరోపణలపై విచారణ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా వైద్యశాఖాధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. కంభం, అర్ధవీడు, బేస్తవారపేట నుంచి వచ్చే రోగులకు మెరుగైన సేవలందుతున్నప్పటికీ, డాక్టర్లపై కొంతమంది కావాలనే దురుద్దేశంతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. నిరాధార ఆరోపణలతో ఫిర్యాదు చేయడడంతో డాక్టర్లు మనస్తాపానికి గురవుతున్నారన్నారు. ఈ ఆరోపణలపై విచారణ జరిపి ప్రజలకు తెలియచేయాలని ప్రజాసంఘాల వారు వైద్యాధికారికి విజ్ఞప్తి చేశారు.

కలిసికట్టుగా పనిచేయాలి

వైసీపీ ఇన్‌చార్జి చంద్రశేఖర్



కరపత్రాలను అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

త్రిపురాంతకం, జనవరి 24: మండలంలోని నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని వైసీపీ ఇన్‌చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్యవైశ్య అన్నసత్రంలో బుధవారం నిర్వహించిన కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో మాట్లాడారు. అంతకు ముందు నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఐటీసీ పెట్రోలు బంక్ నుంచి త్రిపురాంతకం ప్రధాన రహదారి గుండా వైపాలెం కూడలి, అన్నసత్రాల వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించేందుకు నాయకులు పోటీ పడ్డారు. చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, నాయకులు పోలిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పిచ్చయ్య, సర్పంచ్ వెంకటలక్ష్మి, ఎల్లారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురంలో పర్యటించిన మాగుంట

మార్కాపురం రూరల్, జనవరి 24: మార్కాపురం పట్టణంలో ఒంగోలు ఎంపీ మాగుంట తనయుడు మాగుంట రాఘవరెడ్డి బుధవారం పర్యటించారు. ముందుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో ఉన్న మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జంకెను ఆయన నివాసంలో కలిశారు. ఆయనవెంట పలువురు నాయకులు ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో ట్రాక్టర్, ట్రక్కు దగ్ధం



దగ్ధమవుతున్న ట్రాక్టర్, ట్రక్కు

త్రిపురాంతకం, జనవరి 24 : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ట్రాక్టర్, ట్రక్కు దగ్ధమైన సంఘటన మండలంలోని గుట్లఉమ్మడివరంలో బుధవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుట్టా శ్రీనుకు చెందిన పశువుల కొష్టం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌కు గురై మంటలు చెలరేగాయి. కొష్టంలో వద్ద ఉన్న ట్రాక్టర్, ట్రక్కుకు మంటలు వ్యాపించడంతో అవి పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది గ్రామానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఈలోగా పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.4లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయారు.

బాధిత కుటుంబానికి వాసవీ ఆర్థిక సాయం

గిద్దలూరు టౌన్, జనవరి 24 : బాధిత కుటుంబానికి వాసవీ సురక్ష పథకం కింద ఆర్థిక సాయాన్ని అందజేశారు. బుధవారం మండలంలోని కేఎస్‌పల్లి గ్రామంలో మునగనూరి రంగప్రసాద్‌కు ఆర్యవైశ్య మాజీ వైస్ గవర్నర్ కందగట్ల వెంకటరమణ, రీజనల్ మాజీ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్, డిస్ట్రిక్ ఇన్‌చార్జి రామరంగస్వామి రూ.63వేల చెక్కును పంపిణీ చేశారు.



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, హెచ్‌ఎం,ఉపాధ్యాయులు

బాలికలు చదువుకోవాలి

ఎర్రగొండపాలెం, జనవరి 24 : బాలికలు చదువుకుంటేనే అభివృద్ధి చెందుతారని, నేడు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో బాలికలు ఉన్నారని ఎంఈవో పీ ఆంజనేయులు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం జాతీయ బాలికా దినోత్సవ సభను నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ ఆడపిల్లలను తల్లిదండ్రులు చదివించాలన్నారు. డ్రాపౌట్స్‌ను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో టాపర్స్‌గా ఉన్న ఇద్దరు విద్యార్థినులను సన్మానించారు. వాసవీ మహిళా క్లబ్ మహిళలు 500 మంది బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ పంపిణి చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పిచ్చిరావు, ఎంఈవో 2 మల్లునాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ మరియబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

తర్లుపాడు : మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలోని లింగారెడ్డికాలనీలో ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బాలికలు ఇంటికి వెలుగు అంటూ నినాదాలు చేస్తూ వీ. ధుల్లో ర్యాలీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మౌలాలి మాట్లాడుతూ మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలని, ఆడపిల్లల పట్ల అశ్రద్ధ తీసుకోకూడదన్నారు. ప్రస్తుతం బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నూతన కమిటీల నియామకం




నియామకపత్రాలను అందజేస్తున్న నారాయణ

గిద్దలూరు టౌన్, జనవరి 24 : నియోజకవర్గానికి బీజేపీ పలు కమిటీలను నియమించగా వారికి బుధవారం నియామకపత్రాలను జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ అందచేశారు. పార్టీ కార్యాలయంలో మైనారిటీ, ఓబీసీ, ఎస్టీ మోర్చాల నియామకపత్రాలను వారికి అందించారు. మైనారిటీ పట్టణ అధ్యక్షునిగా షేక్ ఖాదర్‌వలి, ఉపాధ్యక్షుడిగా దూదేకుల నజీర్, జనరల్ సెక్రటరీగా దూదేకుల షరీఫ్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడిగా బొంత వెంకటరమణ, ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా బోర్ల కార్తీక్ నియమితులు కాగా, నారాయణ నియామక పత్రాలను అందచేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భవనాశి వెంకటరామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాల్గొన్నారు.

సేవా రుసుం పెంపుపై భక్తుల ఆగ్రహం

పొదిలి, జనవరి 24 : దేవదాయశాఖ పరిధిలోని పార్వతీసమేత నిర్మమహేశ్వర స్వామి, పృథలగిరి లక్ష్మీనరసింహాస్వామి దేవాలయాల్లో సేవారుసుము పెంపుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదాయ శాఖ నిర్వహణాధికారి, పాలక మండలి సభ్యులు రుసుం పెంచాలని తీర్మానం చేశారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు ఆ తీర్మానంపై అభ్యంతరం తెలిపారు. బుధవారం ఈ విషయంపై దేవాలయ ఈవో కార్యాలయానికి వచ్చిన భక్తులు రుసుం ఎత్తివేయాలని, గతంలో ఉన్న రుసుమునే కొనసాగించాలని పట్టుబట్టారు. గతంలో మాలధారణకు రుసుం ఉండేదికాదని ఇప్పుడు రూ.100 విధించారు. ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక పండుగల సందర్భాల్లోనే రుసుం వసూలు ఉంటుందని చెప్పారు. సాధారణ రోజుల్లో ఉండదని గతంలో మాదిరిగానే రుసుం వసూలు చేస్తామని ఆయన తెలిపారు.

ప్రమాదకరంగా నేల బ్రిడ్జి



శిథిలావస్థలో ఉన్న నేల బ్రిడ్జి

పొదిలి, జనవరి 24 : ఒంగోలు - కర్నూలు ప్రధాన రహదారిలో కంభాలపాడు గ్రామం వద్ద నేల బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. గతంలో ఎన్నో ప్రమాదాలు ఈ బ్రిడ్జిపై జరిగినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని, దీంతో ఎప్పుడు ఏం ప్రమాదాలు జరుగుతాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కంకర సరఫరా చేసే భారీ టిప్పర్ ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా కొట్టింది. దీంతో ఉన్న చిన్న డివైడర్ కూడా విరిగిపోయి మరింత ప్రమాదకరంగా మారింది. అక్కడ కాలువ సుమారు 25 అడుగుల లోతు ఉంటుందని, ప్రమాదాలు జరిగితే భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

బీసీలకు టీడీపీతోనే న్యాయం

మాజీ ఎమ్మెల్యే కందుల



జయహో బీసీ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల

మార్కాపురం రూరల్, జనవరి 24: రాష్ట్రంలో బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కందుల ఇంటి వద్ద జరిగిన జయహో బీసీ సభలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలను అన్ని విధాలా మోసం చేసిందన్నారు. వారికి దక్కాల్సిన పథకాలు, ప్రయోజనాలను దూరం చేసిందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలకు అన్ని రకాలుగా అండగా ఉంటూ, వారి అభివృద్ధికి నిధులు కేటాయించడంతోపాటు ఆదరణ పథకాలు ద్వారా కుల వృత్తులవారికి పరికరాలను అందజేశారని కందుల గుర్తుచేశారు. బీసీల ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌రెడ్డి ఎన్నికల్లో వాడుకొని వదిలేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీల బలమేంటో జగన్‌రెడ్డికి చూపించి ఇంటికి పంపాలని కందుల పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీలను వైసీపీ ప్రభుత్వం వాడుకొని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. పేరుకు కార్పొ రేషన్‌లను ఏర్పాటు చేసి ఎలాంటి నిధులు ఇవ్వకుండా ఆర్థికంగా నష్టం చేశారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మౌలాలి, దూదేకుల మస్తాన్, కనిగిరి రమణ, శివ, బీసీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

రథసప్తమి ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

మార్కాపురం రూరల్, జనవరి 24: రథసప్తమి వేడుకను వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానంలో భోజనశాలలో ఫిబ్రవరి 16న జరిగే రథసప్తమి ఏర్పాట్లపై ఎమ్మెల్యే కమిటీ సభ్యులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కార్యక్రమాలను, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళికృష్ణ, ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఆలయ మేనేజర్ గొలమారి శ్రీనివాస్ రెడ్డి, రథసప్తమి వేడుకల సేవా సంఘం చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి

వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని ఫిబ్రవరి మొదటివారంలో సీఎం జగన్ జాతికి అంకితం చేయనున్నారని ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి అన్నారు. పట్టణంలోని చెన్నకేశవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారు శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ పోరెడ్డి అరుణాచెంచిరెడ్డి, చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాసులు, మయూరి కాశిం పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం

గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తెలిపారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆడుదాంఆంధ్ర ఆటల పోటీలను బుధవారం నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి కొద్దిసేప కబడ్డీ ఆడారు. అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు నారు బాపన్‌రెడ్డి, తర్లుపాడు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మీ, ఎంపీడీవో తోట చందన, హెచ్‌ఎం మునగాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



డ్రోన్‌తో పిచికారీ చేస్తున్న వ్యవసాయాధికారులు

డ్రోన్ పిచికారీపై అవగాహన

మార్కాపురం రూరల్, జనవరి 24 : డ్రోన్ పరికరం ద్వారా పంటలకు పిచికారీ చేసే విధానంపై రైతులకు విద్యార్థులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మండలంలోని బోడపాడు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు డ్రోన్ పరికరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కార్యక్రమం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందజేసే పథకాలను అధికారులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చందన, ఎంఈవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, సర్పంచ్ రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సురేఖ, ఉపాధ్యాయులు పీ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ అరుణ

మార్కాపురం రూరల్, జనవరి 24: అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఎంపీపీ పోరెడ్డి అరుణ కోరారు. ఎంపీ డీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిం ది. మండలంలోని వివిధ శాఖల అధికారు లు తమ శాఖల పరిధిలో ప్రజలకు అం దించే పథకాలను వివరించా రు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు నారు బాపన్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు, ఎం ఈవో రాందాస్ నాయక్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీ జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ముందు వైకేపీ ఉద్యోగుల ఆందోళన

సమస్యలు పరిష్కరించాలని

సమ్మె నోటీసు అందజేత



ఎమ్మెల్యే ఇంటి వద్ద నల్లబ్యాడ్జీలతో ఆందోళన చేస్తున్న వైకేపీ ఉద్యోగులు

మార్కాపురం రూరల్ జనవరి 24: పట్టణంలోని చెన్న కేశవనగర్‌లో గల ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి వైకేపీ ఉద్యోగులు బుధవారం నోటీసులను అందజేశారు. నల్ల బ్యాడ్జీల ను ధరించి ఎమ్మెల్యే ఇంటి వద్ద తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ వైస్ చైర్మన్ వేల్పుల ఇజ్రా మాట్లాడుతూ మూడు సంవత్సరముల నుంచి వైకేపీ ఉద్యోగుల సమస్యలను తీర్చకుండా దాటవేత ధోరణితో ఉన్నందున రాష్ట్ర జేఏసీ యూ నియన్ పిలుపు మేరకు సమ్మె చేస్తున్నట్లు తె లిపారు. వైకేపీ సంస్థను ప్రభుత్వ సంస్థగా గుర్తించి కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈపీఎఫ్ సీలింగ్ తీసేసి మూలవేతనంపై 100 శాతం అమలు చేయాలని కోరారు. పేస్కేల్ ఇవ్వాలని కార్యక్రమంలో మార్కాపురం, తర్లుపాడు, పొ దిలి, కొనకొనకనమిట్ల ఏపీఎంలు రమేష్‌బాబు, పిచ్చ య్య, గోపాలకృష్ణారెడ్డి, మాణిక్యాలరావు, ఎల్‌సీ నాగభూషణం, సీసీలు పాల్గొన్నారు.

పొదిలి : సమస్యలు పరిష్కరించాలని వైకేపీ సిబ్బంది సమ్మెకు దిగారు. రెండ్రోజులుగా విధులకు హాజరు కాకుండా ఒంగోలు ప్రగతిభవన్‌లో పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాలకు చెందిన సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు.

దళితులను ముంచిన జగన్ : ఉగ్ర



బొంతగుంట్లపల్లి ఎస్సీకాలనీవాసులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఉగ్ర

55 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

వెలిగండ్ల, జనవరి 24 : ఎన్నికల ముందు దళితులపై అపరప్రేమను ఒలకబోసి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్‌రెడ్డి వారిని ఎదగనీయకుండా నిండా ముంచారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టరు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విమర్శించారు. మండలంలోని హుస్సేన్‌పురం పంచాయతీ పరిధిలోని బొంతగుంట్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన 55 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలోకి బుధవారం చేరారు. వీరికి ఉగ్ర పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎస్సీ కాలనీలోని అన్ని కుటుంబాలు టీడీపీలోకి రావడంతో వారికి ఉగ్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీడీపీలో చేరిన వారిన వారిలో బద్దిపూడి వెంగయ్య, కంచర్ల జయరామ్, ఆదాము, యేసపోగు రామయ్య, వెలుగొండయ్య, శ్యామెల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, కొండు భాస్కర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమన్ రాజు, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫ్, కారంపూడి వెంకటేశ్వర్లు, అక్కి శ్రీను, మహేష్‌రెడ్డి, దేవెండ్ల మాధవ, అక్కి రాజేంద్ర, అక్కి తిరుపతి రెడ్డి, మాలకొండయ్య, బసిరెడ్డి పాల్గొన్నారు.

కర్పూరి ఠాకూర్ శతజయంతి వేడుకలు

కనిగిరి, జనవరి 24 : బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ శతజయంతి వేడుకలు స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర ఠాకూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వరికూటి నాగరాజు, టీడీపీ నాయకులు వీవీఆర్ మనోహరరావు(చిరంజీవి), దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, తమ్మినేని శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ బీసీ సెల్ నాయకులు చింతలపూడి తిరుపాలు, డీ శివకాశయ్య, సిద్ధాంతి బారాయిమాం, పెన్నా చిననాగయ్యయాదవ్, కాసుల శ్రీరాంయాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దద్దాల నారాయణయాదవ్

వైసీపీ కొత్త ఇన్‌చార్జి స్వాగత ర్యాలీ

పేలవం

కేడర్‌లో కనిపించని జోష్

కార్యక్రమానికి హాజరుకాని ఎమ్మెల్యే మద్దతు వర్గం

గుంటక, బన్ని, కస్తూరిరెడ్డిల కార్యక్రమం అన్నట్లు సాగిన కార్యక్రమం

కనిగిరి, జనవరి 24 : కనిగిరి నియోజకవర్గ వైసీపీకి కొత్త ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్ స్వాగత ర్యాలీ పేలవంగా సాగింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని భావించిన వారికి నిరాశే ఎదురైంది. బుధవారం మండలంలోని నందనమారెళ్ల గ్రామం వద్ద నుంచి బాలార్కకోటేశ్వర స్వామి దేవస్థాన సన్నిధిలో దద్దాల ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక వాహనంలో జడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డిలతో కలసి ర్యాలీగా కనిగిరి చెక్ పోస్టు వద్దకు చేరుకున్నారు. అక్కడకు బైక్‌లతో చేరుకున్న కొద్దిమంది యువకులు దద్దాల ర్యాలీతో కలిసిపోయి స్థానిక చెక్‌పోస్టు వద్దకు చేరుకున్నారు. ర్యాలీ వచ్చే సమయానికి అక్కడ 500 మందికి మించి లేకపోవటంతో నాయకులు కొంత నిరుత్సాహానికి గురయ్యారు. అక్కడ జడ్పీటీసీ సభ్యులు కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, బన్నీ, తాజా ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్‌కు శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీ సాగింది. ఈ క్రమంలో ఓ వర్గం పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డిని భుజాలకెత్తుకుని మోస్తూ పూలవర్షం కురిపించడం గమనార్హం. ఈ చర్యలతో తాజా ఇన్‌చార్జి కొంత అసంతృప్తికి గురైనట్లు సమాచారం. పేరుకే ఇన్‌చార్జిగా ప్రకటించినా పెత్తనంతో పాటు స్వాగత సత్కారాలన్నీ జడ్పీటీసీలకే దక్కాయి. కొత్త ఇన్‌చార్జి నియామకంలో ప్రముఖ పాత్ర వహించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొనకపోవటం క్యాడర్‌లో చర్చ నడిచింది.

ఎమ్మెల్యే మద్దతు వర్గం డుమ్మా

వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి ఆద్యంతం తానే అన్నట్లు నడిపిన ర్యాలీకి ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్ మద్దతు వర్గం డుమ్మా కొట్టడం గమనార్హం. మంగళవారం వెలిగండ్ల మండలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కూడా ఆయా మండల నాయకుల్లోని ఎమ్మెల్యే మద్దతు వర్గం హాజరు కాలేదు. ఇంకోపక్క మున్సిపల్ కౌన్సిలర్లు, కొందరు నాయకులు గైర్హాజరయ్యారు.

జనాల్ని తరలించేందుకు తంటాలు పడిన నాయకులు

ర్యాలీ ఏర్పాట్లు కోసం జడ్పీటీసీల వర్గంలోని ద్వితీయ శ్రేణి నేతలు పెద్ద మొత్తంలోనే పుచ్చుకున్నట్లు ఆ పార్టీలో చర్చ నడుస్తోంది. పెద్ద మొత్తం పుచ్చుకున్నప్పటికీ ర్యాలీ వద్దకు, సభ వద్దకు జనాల్ని తరలించటంలో నిర్లక్ష్యం వహించారు. ఇన్‌చార్జి దద్దాల నందనమారెళ్ల వద్దకు చేరుకున్న తరుణంలో కూడా జనాల్ని తరలించ లేకపోయారు. జనాలు పెద్దగా రాలేదని సమాచారం తెలుసుకున్న తాజా ఇన్‌చార్జి, మండిపడినట్లు తెలిసింది.

సామాన్యుడికి అవకాశం ఇవ్వటం జగన్‌కే సాధ్యం

సామాన్యుడిగా ఉన్న తనకు వైసీపీ ఇన్‌చార్జిగా ప్రకటించడం జగన్‌కే సాధ్యమని తాజా ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్ చెప్పారు. స్థానిక పవిత్ర కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.నియోజకవర్గంలోని అసమ్మతివాదులను కలుపుకుని పోవటమే తన ముందున్న తక్షణ కర్తవ్యమని చెప్పారు. ఇప్పటికే తనకు నియోజకవర్గంలోని ప్రధాన పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ టచ్‌లో ఉన్నారన్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. జడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, నాయకులు ఓకే రెడ్డి, ఎంపీపీలు రామన తిరుపతిరెడ్డి, అత్యాల జపన్య, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి తదితరుల సహకారంతో ముందుకు వెళ్తానన్నారు. ముఖ్య అతిథి జిల్లా వైసీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ యువకుడు, ఉత్సాహవంతుడైన నారాయణయాదవ్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సరిత, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు మోహనరెడ్డి పాల్గొన్నారు.



చెక్‌పోస్టు వద్ద చేరుకున్న కొద్దిపాటి జనం

ఎస్సీల ఓట్లతో గద్దెనెక్కి వారిపైనే జగన్ దాడులు



డాక్టర్ ఉగ్ర సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన పాతముద్దపాడు దళితులు

టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

మరో 50 కుటుంబాలు వైసీపీని వీడి

తెలుగుదేశంలో చేరిక

కనిగిరి, జనవరి 24 : దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారిపైనే దాడులు చేయించిన ఘనత సీఎం జగన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం నియోజకవర్గంలోని పీసీపల్లి మండలానికి చెందిన పాతముద్దపాడు గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ దళితుల కోసమే ప్రత్యేకంగా ఉన్న సంక్షేమ పథకాల లబ్ధిని కూడా ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం చేసి దళితులకు జగన్ తీరని అన్యాయం చేశాడని చెప్పారు. దళితవాడల్లో చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధిని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే జరిగే లబ్ధిని వివరించాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో ముద్దా రోశయ్య, గంధం భాస్కర్‌రావు, వంగేపురం వినోద్, గుంటగాని ప్రదీప్, తాతపూడి ప్రకాష్, ముద్ద మైఖేల్, వంగేవరపు భాస్కర్‌రావు, గంధం డేవిడ్, ముద్దా ఇస్మాయిల్, గూడూరి కొండయ్య, కుడుముల నాని, ముద్దా కృపాసాగర్, ముద్దా యోహాన్, ముద్దా పిలుపు, బండారు శ్రీనులకు చెందిన 15కుటుంబాలకు చెందిన 70 మంది వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెలకుర్తి మాల్యాద్రి, గోనుగుంట్ల చెన్నయ్య, గోనుగుంట్ల పేరయ్య, నెలకుర్తి అంకయ్య పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీచేస్తా

ఎంపీ మాగుంట కుమారుడు రాఘవరెడ్డి

దర్శి, జనవరి 24 : వచ్చే ఎన్నికల్లో ఎంపిగా పోటీ చేసే ఆలోచన ఉందని జిల్లా వైసీపీ యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి చెప్పారు. దర్శి నగర పంచాయతీ కౌన్సిలర్ వీసీ రెడ్డి నివాసానికి ఆయన బుధవారం వచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఆయన్ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రజలతో మమేకమై పనిచేసినందు వలనే ప్రజలు తమను ఆదరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వచ్చే ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేస్తారని ప్రశ్నించగా పైవిధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, జడ్పీటీసీ మాజీ సభ్యుడు దామెర్ల చంద్రం, మాజీ సర్పంచ్ శేషిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, ముండ్లమూరు మండల వైసీపీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, తాళ్లూరు ఎంపీపీ శ్రీనివాసరావు, జిల్లా యువజన అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, యలమందారెడ్డి, కూకట్ల వీరబ్రహ్మం పాల్గొన్నారు.



రాఘవరెడ్డిని సన్మానిస్తున్న దర్శి నేతలు

జడ్పీటీసీని పరామర్శించిన రాఘవరెడ్డి

తాళ్లూరు, జనవరి 24 : కంటి ఆపరేషన్ చేయించుకుని సొంతూరైన కొత్తపాలెంలో ఉంటున్న జడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డిని మాగుంట రాఘవరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కరిముల్లా, డైరెక్టర్ ఎం.ఎ. ప్రసాద్‌రెడ్డి, దర్శి మున్సిపల్ కౌన్సిలర్ వీసీరెడ్డి, సర్పంచ్‌లు కాలేషావలి, చార్లెస్ సర్జన్, సుమలత శ్రీకాంత్‌రెడ్డి, గుంటిగంగ ఆలయ చైర్మన్ కొసన గురుబ్రహ్మం, ఉపసర్పంచ్ యత్తపు కాశిరెడ్డి, సయ్యద్ లతీఫ్, నగుళ్ల వెంకట్రావు ఉన్నారు.

ఎంపీ నిధులతో నిర్మించిన బస్‌షెల్టర్ పరిశీలన

కొర్రపాటిపాటివారిపాలెం గ్రామస్థుల విన్నపం మేరకు ఎంపీ మాగుంట ఎంపీల్యాడ్స్ నుంచి రూ.5లక్షలు మంజూరు చేయగా నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఎంపీ తనయుడు రాఘవరెడ్డి పరిశీలించారు. గ్రామ వైసీపీ నేత కొర్రపాటి శరత్, పూర్ణచంద్రరావు, కోట మన్నేరెడ్డి, నగుళ్ల వెంకట్రావు పాల్గొన్నారు.

రాఘవరెడ్డిని సన్మానించిన మండల వైసీపీ కన్వీనర్

ముండ్లమూరు, జనవరి 24 : మాగుంట రాఘవరెడ్డి దర్శికి రావటంతో మండల వైసీపీ కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి వెళ్లి సన్మానించారు. ఆయన వెంట గోపనబోయిన ఫిలిప్, చింతా వెంకట శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

రైల్వేపరమైన సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టండి

దొనకొండ, జనవరి 24 : దొనకొండలో ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వేపరమైన సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని దొనకొండకు చెందిన పలువురు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మాగుంట రాఘవరెడ్డి బుధవారం దొనకొండ మీదుగా ప్రయాణిస్తూ బస్టాండ్ సెంటర్‌కు చేరుకోగా వైసీపీ నాయకులు, తమ్మనేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డిలు శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం రాఘవరెడ్డి వైసీపీ నాయకులు, మాగుంట అభిమానులను పరిచయం చేసుకుంటూ కొద్దిగసేపు వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, వైసీపీ నాయకులు బీఎస్ రాజు, తమ్మనేని సుబ్బారెడ్డి, ఐలూరి శ్రీనివాసులురెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య, భీమనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా బాలికా దినోత్సవం

పామూరు, జనవరి 24 : జాతీయ బాలికా దినోత్సవం వేడుకల్లో భాగంగా స్థానిక కేజీబీవీ పాఠశాలలో స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కటకం సజన, ఎంపీడీవో శ్రీనివాసరావు, స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

విధులు బహిష్కరించి సమ్మె చేపట్టిన వైకేపీ సిబ్బంది

కనిగిరి, జనవరి 24 : గత ఎన్నికలకు ముందు జగన్ వైకేపీ సిబ్బంది, అధికారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వైకేపీ జేఏసీ సంఘం నాయకులు చెప్పారు. స్థానిక స్త్రీశక్తి భవనంలోని డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట బుధవారం విధులు బహిష్కరించి సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తానని చెప్పిన జగన్ పట్టించుకోవటం లేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 100శాతం బేసిక్‌పై ఈపీఎఫ్ ఇవ్వాలని, సర్వీసును మిగతా ఉద్యోగుల మాదిరిగా 62 ఏళ్లకు పెంచాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 23 నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టినట్లు తెలిపారు. 15 రోజుల అనంతరం పూర్తి స్థాయిలో సమ్మెకు పిలుపు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం ఆర్డీవో డీఏవో జయవర్ధన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలు, ఎంఎస్ సీసీలు పాల్గొని నిరసన చేపట్టారు.



ధర్నా నిర్వహిస్తున్న వైకేపీ సిబ్బంది, అధికారులు

యువత క్రీడలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న శివప్రసాద్‌రెడ్డి, పక్కన జడ్పీచైర్‌పర్సన్

దర్శి, జనవరి 24 : గ్రామీణ ప్రాంతాల్లోని యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చెప్పారు. దర్శి నగర పంచాయతీలోని శివరాజ్‌నగర్‌లో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీల్లో భాగంగా క్రికెట్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ యువతను ఉత్తేజపర్చేందుకు ప్రభుత్వం భారీస్థాయిలో బహుమతులు ఏర్పాటు చేసి క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ సుధారాణి, రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజిరెడ్డి, నగర పంచాయితీ కమిషనర్ వై మహేశ్వరరావు పాల్గొన్నారు.

ఖోఖోలో ఈదర

సచివాలయం జట్టు విజయం



విన్నర్‌గా నిలిచిన ఈదర సచివాలయం జట్టు

ముండ్లమూరు, జనవరి 24 : మండలంలోని ఈదర సచివాలయం జట్టు నియోజక వర్గ స్థాయిలో విన్నర్‌గా నిలిచింది. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో విజయం సాధించి దర్శిలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో విజేతగా నిలిచింది. ఈ జట్టును ఎంపీడీవో బీ శంకరరావు, ఈవోఆర్‌డీ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, విద్యార్థినులు

దొనకొండ, జనవరి 24 : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుభాషిణి చెప్పారు. బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ పాఠశాలలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాలికా దినోత్సవ ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు జయమణి, నిర్మల, లీలాకుమారి, ఝాన్సీ పాల్గొన్నారు.

క్రికెట్‌లో విఠలాపురం ఫ్రెండ్స్

యూత్ జట్టు విజేత



విజేతలకు కప్ అందజేస్తున్న సురేంద్రమోహన్‌రావు

తాళ్లూరు, జనవరి 24 : జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విఠలాపురం జట్టు విజేతగా నిలిచింది. మండలంలోని విఠలాపురం గ్రామంలో ఈ నెల 12 నుంచి జరుగుతున్న జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 24వ తేదీతో ముగిసింది. ఈ పోటీల్లో 35టీములు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో విఠలాపురం ఫ్రెండ్స్ యూత్ జట్టు ప్రథమ స్థానం సాధించగా నవులూరి ముత్యాలయ్య జ్ఞాపకార్థం నవులూరి సురేంద్రమోహన్ కుటుంబసభ్యులు రూ20,116, ద్వితీయస్థానం సాధించిన రజానగరం జట్టుకు మాజీ సర్పంచ్ కైపు అంజిరెడ్డి రూ.15,116, తృతీయ స్థానం సాధించిన పల్లామల్లి జట్టుకు గంధం నాగేశ్వరరావు రూ.10,116 ప్రోత్సాహక నగదు అందజేశారు.

బాలికల హక్కులను పరిరక్షించాలి

మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి, జనవరి 24 : బాలికల హక్కులను సంరక్షించాల్సిన ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ గఫార్ చెప్పారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం కలవ విజయలక్ష్మి, ఎస్‌బీసీసీ సెల్ సభ్యులు కిరణ్‌కుమార్, గుడ్‌హెల్ప్ రమేష్, ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, బాలికలు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే సందర్భంగా

విద్యార్థులకు ఆటల పోటీలు

దొనకొండ, జనవరి 24 : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలనే లక్ష్యంతో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించినట్లు స్థానిక గౌతమి డిగ్రీ కాలేజీ అడ్మిన్ ఎఫ్రాయిమ్(నాని) వివరించారు. కాలేజీలో విద్యార్థులకు కబడ్డీ, మ్యూజికల్ చైర్, పరుగుపందెం తదితర ఆటల పోటీలను బుధవారం నిర్వహించారు. విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజు బహుమతులు అందజేస్తామని అడ్మిన్ ఎఫ్రాయిమ్ తెలిపారు.

భారత్ విశ్వగురువుగా మారుతోంది

పీసీపల్లి, జనవరి 24 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ చరిష్మాతో భారత్ విశ్వగురువుగా మారుతోందని కర్ణాటక రాజ్యసభ సభ్యుడు నభం రేబియా చెప్పారు. వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మురుగుమ్మి గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు ఒక గుర్తింపు వచ్చిందంటే అది ఒక్క మోదీ చరిష్మాతోనే సాధ్యమైందన్నారు. ఆయన తొలుత రామాలయాన్ని సందర్శించారు. అనంతరం ఐసీడీఎస్, వ్యవసాయశాఖ ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శించారు. జడ్పీ సీఈవో జాలిరెడ్డి, సర్పంచ్ నల్లగంగుల సుబ్బరత్తమ్మ, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ మోహన్‌రావు, వ్యవసాయశాఖ ఏడీ వెంకటరమణ పాల్గొన్నారు.




రాజధాని రైతుల భారీ ర్యాలీ (పాతచిత్రం)



మొక్కవోని.. మహోద్యమం

రాజధాని గ్రామాల్లో కొత్త కాంతులు

మరో మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు రానుండడంతో రాజధాని గ్రామాల్లో కొత్త వెలుగులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం మారుతుం దన్న సంకేతాలతో ఇప్పటి వరకు కోల్పోయిన సంతోషం రాజధానివాసుల్లో తిరిగి వచ్చినట్లనిపిస్తోంది. రాజధాని భూముల ధరల్లో కనిపిస్తోన్న పెరుగుదల.. నాలుగున్నరేళ్ల క్రితం ఆగిపోయిన స్థలాల క్రయ, విక్రయాలు తిరిగి తెరమీదకి రావడంతో రైతు ల్లో కొత్త ఆశలు చిగురి స్తున్నాయి. టీడీపీ, జనసేన అధినేతలు ఇరు వురూ మందడం గ్రామంలో 'భోగి సంకల్పం' చేపట్టడం.. వచ్చే ఏడాది ఇదే రాజ దానిలో సంక్రాంతి సంబరాలు అధికా రికంగా జరుపు కుంటా మని, ప్రజా రాజధాని అమరావతి నుం చే రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పాలన అందిస్తానని చంద్ర బాబు చేసిన హామీ వారి స్థైర్యాన్ని పెంచింది. బంగా రంలాంటి రాజధానిని నిర్మించు కుందాం అంటూ జనసేనాని పవన్ ఇచ్చిన హామీ వారి సంతోషాన్ని రెట్టింపు చేసింది.



అజరామరంగా అభివృద్ధి చెందాల్సిన అమరావతి పోరుబాటలో అలుపెరగకుండా సాగుతోంది. భూ ములు ఇచ్చి అభివృద్ధి ఫలాలను అనుభవించాల్సిన రైతులు సమరం సాగిస్తోన్నారు. గత పాలకుల కంటే మిన్నగా అమరావతిని అభివృద్ధి చేస్తామని గద్దెను ఎక్కి మూడు రాజధానులంటూ అమరావతి ని పాడుపెట్టిన వైసీపీ ప్రభుత్వంపై రైతు లు, మహిళ లు మొక్కవోని దీక్షతో మహోద్యమం చేస్తోన్నారు. రోజులు కాలగమనంలో కరిగిపోతుం డగా అన్యాయంపై రాజధాని రైతులు, బహుజనులు, కూలీలు సాగిస్తున్న సమరం అజరామరంగా సాగిపోతూనే ఉంది. పండుగలు.. పర్వదినాలు.. ఉత్సవాలు.. సంబరాలు అన్నీ దీక్షా శిబిరాల్లోనే. పోలీసుల లాఠీ లు.. కేసులు.. అరెస్టులు.. పాలకుల సూటిపోటి మాటలు.. వేధింపులకు వెరవకుండా అలుపె రగకుండా పోరు సాగిస్తున్నారు. ఎన్ని ఆటుపోట్లు.. ఆటంకాలు వచ్చినా అవిశ్రాంతంగా అమరావతి రైతులు సాగిస్తున్న పోరాటం 1500వ రోజుకు చేరింది. అమరావతి ఉద్యమాన్ని ఎలాగైనా అణచి వేయాలని పాలకుల పన్నాగాలు, కుట్రలను వమ్ము చేస్తూ అంతకంతకూ బలంగా అమరావతి ఉద్య మం ముందుకు సాగుతూనే ఉంది.

అమరావతి పోరుకు 1500 రోజులు

- రాజధాని ఉద్యమంలో మరో మైలురాయి
- లాఠీలు, మాటల తూటాలకు తలొగ్గని పోరాటం
- వేల మందిపై కేసులు, వందల మంది అరెస్టులు
- సానుకూల పరిణామాలతో రైతుల్లో కొత్త కాంతులు





గుంటూరు, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అమరావతి పోరు.. మహోజ్వల భవిష్యత్ కోసం మట్టి మనుషులు చేసిన మహా పోరాటమది. నమ్మించి గొంతు కోసిన పాలకులపై అలుపెరుగని రణమది. రైతుల త్యాగాలు, ఆత్మ బలిదానాలతో అమరావతి ఉద్యమం అజరామరంగా సాగుతూ గురువారంతో మరో మైలురాయిని చేరింది. రాజధాని రైతులు, మహిళలు, రైతుకూలీలు, దళిత బహుజనులు, మైనారిటీలు ఏకమై మొక్కవోని దీక్షతో ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పోలీసుల నిర్బంధాలు, కవాతులు, లాఠీల కరాళ నృత్యాలు, రక్తమోడుతున్న గాయాలు.. వారి పోరాట పటిమను దెబ్బతీయలేకపోయాయి. అందుకే 1500 రోజులుగా ఆ మహా మహోద్యమం మరిచిపోలేని విజయాలతో ముందుకు సాగుతూనే ఉంది. దేశ చరిత్రలోనే ఇంత సుదీర్ఘకాలం పాటు క్రియాశీలకంగా సాగిన ఉద్యమం మరొకటి లేదంటే అతిశయోక్తి కాకపోవచ్చు. రాజధాని నిర్మాణంపై ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న వారికి 2019 డిసెంబరు 17న ముఖ్యమంత్రి జగన్ శాసన సభలో చేసిన మూడు రాజధానుల ప్రకటన భూములిచ్చిన రైతులను కుదిపేసింది. ఆ మర్నాటి నుంచే రాజధాని ఉద్యమం మొదలైంది. తొలుత రాజధాని గ్రామాలైన తుళ్లూరు, మందడం, కృష్ణాయపాలెం, ఎర్రబాలెం గ్రామాల్లో మొదలైన ఉద్యమం క్రమంగా అన్ని గ్రామాలకు విస్తరించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సాగుతున్న రైతుల ఉద్యమానికి అధికార వైసీపీ మినహా మిగిలిన పార్టీలన్నీ సంఘీభావం ప్రకటించాయి. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్, అప్పటి బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, సీపీఐ, సీపీఎం కార్యదర్శులు రామకృష్ణ, మధు తదితరులు రాజధాని గ్రామాల్లో పర్యటించి రైతులకు అండగా నిలిచారు. కరోనా లాక్‌డౌన్‌లోనూ రైతులు నిరసనలు, దీక్షలను కొనసాగించారు.

చరిత్రలో నిలిచిపోయేలా..

1500 రోజుల మైలురాయిని చేరిన అమరావతి మహోద్యమం రాష్ట్ర చరిత్ర లోనే కాదు, దేశ చరిత్రలోనే నిలిచిపోయే ఉద్య మంగా కీర్తిగడించింది. మహిళలు స్నానం చేస్తున్న సమయంలో స్నానపు గదులపై డ్రోన్ కెమేరాలను తిప్పడాన్ని అడ్డుకున్నందుకు 40 మందిపై కేసులు నమోదు చేసి 20 రోజులపాటు జైలుపాలు చేశారు. మొత్తం ఉద్యమ క్రమంలో 2500 మందిపై పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. 1500 రోజుల ఉద్యమకాలంలో దాదాపు 250 మంది ఉద్యమకారులు అశువులు బాశారు. రెండు రోజుల క్రితం దళిత జేఏసీ నేత గడ్డం మార్టిన్ లూథర్ గుండెపోటుతో చనిపోవడం రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తొలిరోజు ఎంత బలంగా మొదలైందో నేటికీ అదే బలంతో ముందుకు సాగుతోంది.


మూడు రాజధానుల జీవో ప్రతులను తగలబెడుతూ..

నేడు మందడం, వెలగపూడిలో కార్యక్రమాలు

తుళ్లూరు: అమరావతినే రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలని రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తోన్న ఉద్యమం గురువారం నాటికి 1500వ రోజుకు చేరుకున్న సందర్భంగా మందడం, వెలగపూడిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మందడం పోలేరమ్మ గుడి ఆవరణలో ఉద్యమ కార్యక్రమాలకు వేదికను ఏర్పాటు చేశారు. వెలగపూడి ధర్నా శిబిరం ఎదురుగా ఉన్న స్థలంలో మరో వేదిక ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలకు వైసీపీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నేతలను, దళిత, ముస్లిం మైనార్టీ, రైతు సంఘాల నేతలను అమరావతి జేఏసీ ఆహ్వానించింది. రాబోయే రోజుల్లో ఉద్యమ కార్యాచరణపై నాయకులు ప్రసంగించనున్నారు. రాజధాని 29 గ్రామాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని జేఏసీ నాయకులు పిలుపు ఇచ్చారు.

అపూర్వ ఘట్టాలు..

మూడు రాజధానుల ప్రకటనకు వ్యతిరేకంగా 2019 డిసెంబరు 19న రాజధాని రైతులు బంద్‌కు పిలుపు ఇవ్వగా వారికి మద్దతుగా గుంటూరు, విజయవాడతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. అనూహ్య స్పందనతో ప్రభుత్వం 30 యాక్ట్, 144, సెక్షన్లతో రాజధాని గ్రామాలను తన గుప్పిట బంధించింది. వందలాదిమంది పోలీసులు రాజధాని గ్రామాల్లో కవాతులు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. అయినా ఉద్యమం ఆగలేదు.

- 2020 జనవరి 3న ఉద్యమం చేస్తున్న అమరావతి మహిళలపై పోలీసులు దాడి చేశారు. దీనికి నిరసనగా రాజధాని గ్రామాలు బంద్ నిర్వహించాయి.
- 2020 జనవరి 10న దుర్గమ్మకు ముడుపులు చెల్లించుకునేందుకు వెళుతున్న మహిళలపై పోలీసులు దాడి చేశారు. గుంటూరు ఎస్పీ విజయరావు లాఠీలతో మహిళలపై విరుచుకుపడ్డాడు.
- 2020 జనవరి 20న అమరావతి జేఏసీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ ముట్టడిని భగ్నం చేయడానికి ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం చేయని ప్రయత్నం లేదు. పోరాటంలో రైతులు, మహిళలపై జరి గిన అకృత్యాలు అన్నీ ఇన్నీ కావు.
- 2020 ఏప్రిల్ 7న జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేశారు.
- జూలై 4న 200వ రోజు సందర్భంగా రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాల్లో రైతులకు సంఘీభావంగా ప్రజలు దీక్షలు చేపట్టారు. 200 నగరాల నుంచి ఎన్‌ఆర్‌ఐలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.
- అక్టోబరు 12న 300 రోజు సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన రైతులకు నివాళిగా తుళ్లూరులో రాజధాని గ్రామాల రైతులు 'ఆత్మబలిదాన యాత్ర' పేర భారీ ప్రదర్శన నిర్వహించారు.
- డిసెంబరు 31న 'చలో గుంటూరు జైలు' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను పోలీసులు ఈడ్చి పారేశారు.
- 2021 జనవరి 20న 400 రోజు సందర్భంగా రైతులు చేపట్టిన 'రాజధాని సంకల్ప ర్యాలీ' నిర్వహించారు.
- 2021 నవంబరు 1 చేపట్టిన న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర ఉద్యమ స్వరూపాన్ని పూర్తిగా మార్చేసింది. 57 రోజుల పాటూ సాగిన ఈ సుదీర్ఘ పాదయాత్రలో రైతులు వందల మైళ్లు నడుచుకుంటూ స్వామివారి సన్నిధి చేరుకున్నారు.
- 2022 ఫిబ్రవరి 24న 800వ రోజు సందర్భంగా రాజ ధాని రైతులు అమరావతి ప్రజాదీక్ష పేరుతో దీక్ష చేపట్టారు. 24 గంటల నిరసన దీక్షలో 800 మంది, 12 గంటల దీక్షలో 2000 వేల మంది పాల్గొని నిరాహార దీక్ష చేశారు.
- 2022 సెప్టెంబరు 12కి అమరావతి ఉద్యమం మొదలై వెయ్యి రోజులు పూర్తయింది. ఆ సందర్భంగా అమరావతి టూ అరసవిల్లి పేరిట 630 కిలో మీటర్ల మేర మహాపాదయాత్రకు రైతులు శ్రీకారం చుట్టారు. పోలీసుల నిర్బంధాలు, వైసీపీ మూకల దౌర్జన్యాలను ఎదుర్కొంటూ రైతులు పాదయాత్ర కొనసాగించారు.
- 1300 రోజుకు చేరిన సందర్భంగా 2023 జూలై 9న అమరావతి రాజధాని ఐక్య కార్యచరణ సమితి, అమరావతి పరిరక్షణ సమితి సంయుక్తంగా 'నాలుగేళ్ల నరకంలో నవనగరం' కార్యక్రమం నిర్వహించారు.
- అక్టోబరు 17 నాటికి 1400 రోజులకు చేరింది. ఆ సమయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ కేసుల్లో అరెస్టై రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్నారు. దీంతో రైతులు రాజధాని నిర్మాణం కోసం, రాజధాని సృష్టికర్త చంద్రబాబు విడుదల కోసం తుళ్లూరు దీక్షా శిబిరంలో గాయత్రి, గణపతి, నవగ్రహ, కాల భైరవ, ఛండీ హోమాలు నిర్వహించారు.



రాజధాని మహిళలపై లాఠీచార్జి చేస్తున్న పోలీసులు


రైతుల జలదీక్ష


అమరావతి మహిళల పోస్టు కార్డుల ఉద్యమం


పొలాలు ఇచ్చిన రైతులపై లాఠీ ప్రయోగం

చీరాల నుంచే.. పోటీ చేస్తా..

అంతరంగిక సమావేశంలో ముఖ్య నేతలతో ఆమంచి



చీరాల, జనవరి 24: తాను చీరాల నుంచే పోటీ చేస్తానని పర్చూరు వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ ప్రకటిం చారు. రెండు రోజుల క్రితం చీరాలలో జరిగిన వైసీపీ బస్సు యాత్రలో చీరాల నుంచి వైసీపీ అభ్యర్థిగా కరణం వెంకటేశ్ పేరును నాయకులు ప్రకటించగా ఆయనకు లైన్‌క్లియర్ అయ్యింది. ఈ క్రమంలో గత ఒప్పందాలను మననం చేసేం దుకు వెంటనే సీఎంవోలో ముఖ్య నాయకులను ఆమంచి కలిశారు. అయితే అక్కడ పార్టీ పెద్దలు ఆమంచి వాదనతో ఏకీభవించలేదని సమాచారం. దీంతో ఆమంచి తాను పర్చూరులో కొనసాగేది లేదని, పార్టీ, ఇండిపెండెంట్ అన్నది పక్కన పెడితే చీరాల నుంచే పోటీ చేస్తానని, ఆ విష యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యనాయకు లతో చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. మంగళవారం రాత్రి ఆమంచి తన రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌లో ము ఖ్య నాయకులతో అంతరంగికంగా సమావేశం నిర్వహించి పోటీ విషయాన్ని చెప్పినట్లు తెలిసింది. సీఎం జగన్ తనకు మధ్య జరిగిన చర్చలను కూడా త్వరలో వెల్లడిస్తానని చెప్పినట్లు సమాచారం.

పాత ఫార్ములాను ప్రయోగించే ఆలోచన

ఆమంచి తన పాత ఫార్ములాను ప్రయోగించే ఆలోచనలో ఉన్నాడా అంటే.. సన్నిహితుల నుంచి అవుననే సమాధానమే వస్తుంది. 2009లో చీరాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన ఆమంచి 2014 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేశారు. ఎన్నికల ప్రచారంలో గెలిచిన తర్వాత టీడీపీలోకి వస్తానని కొందరికి, వైసీపీలోకి వస్తానని మరికొందరికి చెప్పగా అనూహ్యంగా ఆమంచి గెలుపొందారు. ఆ తర్వాత ఆమంచి టీడీపీలో చేరారు. టీడీపీలో ఇమడలేమంటూ 2019 ఎన్నికలకు కొద్ది రోజుల ముందు వైసీపీలో చేరి పోటీ చేయగా ఓడిపోయారు. ఈ పరిస్థితుల్లో 2014 ఎన్నికల ఫార్ములాను 2024 ఎన్నికల్లో ఉపయోగించి గెలుపొందాలన్నది ఆమంచి వ్యూహంగా తెలుస్తోంది. అందుకే తాను చీరాల నుంచే పోటీ చేస్తాననే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్య నాయకులకు చెప్పినట్లు భావిస్తున్నారు. అయితే కృష్ణమోహన్‌కు గత ఎన్నికల్లో తోడుగా ఉన్న సోదరుడు ఆమంచి స్వాములు(శ్రీనివాసరావు) వెంట లేడు. ఆయన జనసేన పార్టీలో చేరారు.

మాట వినలేదని.. వేధింపులు

- అధికారుల తీరుతో అంగన్‌వాడీల అవస్థలు
- తాళాలు ఇవ్వకపోవడంతో తెరుచుకోని కేంద్రాలు
- పౌష్టికాహారం పంపిణీ చేయలేకపోతున్న ఆయాలు
- రెండు రోజులుగా ఆరుబయటే విధులు నిర్వహిస్తున్న వైనం

బాపట్ల, జనవరి 24: సమ్మె కాలంలో తమ మాట వినలేదని, చెప్పిన పని చేయలేదని, కేంద్రాల తాళాలు అడిగినప్పుడు ఇవ్వలేదని అంగన్‌వాడీలపై ఐసీడీఎస్ అధి కారులు, సచివాలయ ఉద్యోగుల కక్షసాధింపు చర్యలు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. సమ్మె అనంతరం అంగన్‌వాడీలు విధుల్లో చేరినా రెండో రోజు బుధవారం కూడా కేంద్రాల తాళాలను ఆయాలకు సచివాలయ ఉద్యోగులు ఇవ్వలేదు. దీంతో ఆరు బయటే కూర్చొని వారు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాళాలు లేకపో వడంతో కేంద్రాల్లోని పౌష్టికాహారం పంపిణీ చేయలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో పౌష్టి కాహారం లేకుండానే చిన్నారులు వెనుతిరగా ల్సి వస్తోంది. ఇందుకు ఐసీడీఎస్, సచివాలయ ఉద్యోగుల తీరు కారణమని అంగన్ వాడీలు ఆరోపిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే సమ్మె చేసి మీ తడాఖా చూపించారు.. ఇప్పు డు మా తడాఖా చూపిస్తామంటూ కొంతమంది అధికారులు అంగన్‌వాడీలతో అంటున్నారు. గట్టిగా ప్రశ్నిసే ఐసీడీఎస్ అధికారుల వద్ద జాయినింగ్ లెటర్ తెచ్చుకుంటేనే తాళాలు ఇస్తామని చెబుతున్నారని సమాచారం. దీనిపై గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారిపై కేసులు పెడుతామని సచివాలయ ఉద్యోగులు బెదిరిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. దీంతో చేసేదిలేక రెండురోజులుగా ఆయా కేంద్రాల వద్దకు అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు వచ్చి యాప్‌లో హాజరు పెట్టి సాయంత్రం వరకు ఉండి వెళుతున్నారు. దీనిపై పీడీ సైతం నోరు మెదపకపోవడంతో కింది స్థాయి ఉద్యోగులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కొంతమంది కార్యకర్తలు సచివాలయ ఉద్యోగులను బతిమిలాడి పడిగాపులు కాచి తాళాలు తెచ్చుకున్నారు.





రెండో రోజూ ఆరుబయటే విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అద్దంకిలో టీడీపీకి అనుకూలంగా..

- మారుతున్న సమీకరణలు
- సంతమాగులూరు నేతలు ఎమ్మెల్యేతో భేటీ
- పార్టీ మారేందుకు వైసీపీ కీలక నేతలూ సిద్ధం

అద్దంకి, జనవరి 24: అద్దంకి నియోజకవర్గంలో సమీకరణలు టీడీపీకి అనుకూలంగా వేగంగా మారుతున్నాయి. సంతమాగులూరు మండలానికి చెందిన కీలక నేతలు ఇప్పటికే ఎమ్మెల్యే రవికుమార్‌తో సమావేశమయ్యారు. రేపో మాపో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. బల్లికురవ, కొరిశపాడు మండలాలతో పాటు అద్దంకి పట్టణంలోని పలువురు వైసీపీలోని కీలక నేతలు కూడా టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఇక ఇప్పటికే గ్రామస్థాయి వైసీపీ నేతలు అయితే చిలకలూరిపేటలో ఎమ్మెల్యే రవికుమార్‌ను వ్యక్తిగతంగా కలిసి టీడీపీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తంచేశారు.అయితే ఎమ్మెల్యే రవికుమార్ తన వద్దకు వచ్చిన నేతలతో సమావేశం అవుతూనే ఆయా గ్రామాల టీడీపీ నేతలతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండే విధంగా సమన్వయం చేసుకునే పనిలో ఉన్నారు. రెండు మూడు రోజుల్లో సంతమాగులూరు మండలానికి చెందిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అట్లా చినవెంకటరెడ్డి, ఎంపీపీ యలమందతో పాటు మండలం లో సగానికి పైగా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఇతర నేతలను చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి ఆహ్వానించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పంగులూరు మండలంలో వైసీపీలో కీలక నేతలుగా ఉన్న నాయకులు టీడీపీలో చేరేందుకు ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. మార్టూరు, అద్దంకి నియోజకవర్గాలలో పోటీ చేసి ఉండటంతో అత్యధిక శాతం మంది నేతలతో రవికు సంబంధాలు ఉన్నాయి. ఇలా ఉన్న వ్యక్తి గత సంబంధాలు ప్రస్తుతం గ్రామస్థాయి నేతలను నేరుగా కలిసేందుకు ఆయనకు దోహదపడుతున్నాయి. కండువాలు కప్పుకుని ప్రచార ఆర్భాటాలు అవసరం లేదని, ఎన్నికలలో కష్టపడి పనిచేసి టీడీపీకి అత్యధిక మెజార్టీ తీసుకువచ్చేవిధంగా పనిచేయాలని వారికి రవి సూచిస్తున్నారు.


ఎమ్మెల్యే రవితో చర్చిస్తున్న సంతమాగులూరు మండల వైసీపీ నేతలు (ఫైల్ ఫొటో)

నిన్న విపక్షంపై.. నేడు స్వపక్షంపై

జగన్ బెదిరింపు రాజకీయాలు ప్రారంభం

వలసలు, పలాయనాలకు బ్రేక్ వేయటమే లక్ష్యం

కృష్ణచైతన్య క్వారీపై దాడులు

నోటీసు ఇవ్వకుండానే అమ్మకాల అనుమతులు నిలిపివేత

పర్చూరు నుంచి ఆమంచి తిరుగుముఖం

జగన్ నమ్మకానికి తిలోదకాలు

ఒక వైపు వలసలు, మరోవైపు పోటీకి సిద్ధం కాలేమని పలాయనం బాటపట్టిన స్వపక్ష నేతలను కట్టడి చేసేందుకు జగన్ వేధింపుల రాజకీయాలకు మరోమారు తెరలేపారు. అధికారంలోకి రాగానే తన దారిలోకి రాని టీడీపీ ఎమ్మెల్యేలు, నేతల ఆర్థిక వనరులను దెబ్బతీసిన జగన్ ఇప్పుడు పార్టీలో తన మాట వినని నేతలపై దృష్టిసారించారు. అందులో భాగంగా శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య ఆర్థికవనరులపై తొలిదాడి చేయించారు. క్వారీ మూతపడే విధంగా చేస్తున్నారు. తద్వారా పక్కచూపులు చూస్తున్న నేతలను కట్టడి చేయాలని చూస్తున్నారు. దీంతో యావత్తు ప్రజానీకమే గాక స్వపక్షంలోని నేతలు, కార్యకర్తలు కూడా విస్తుపోతున్నారు. అయితే బెదిరింపు రాజకీయాలకు లొంగేదిలేదని కొందరు బహిరంగంగానే చెబుతున్నారు. ఈ తంతు ఓవైపు జరుగుతుండగానే ఆయన ఏరికోరి పర్చూరు బాధ్యతలు అప్పజెప్పిన ఆమంచి అక్కడ పోటీ చేయకూడదని నిర్ణయించుకోవటం గమనార్హం. అలాగే మాగుంటను తన గడపే తొక్కనివ్వద్దని జగన్ చెప్పినా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని ఇంకా ఆయనకు ఎంపీ టిక్కెట్ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నామని చెప్పటం సరికొత్త డ్రామాగా మారింది.

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పలువురు వైసీపీ నాయకులపై వేధింపుల పర్వం మొదలైంది. ఇప్పటికే కొందరు పార్టీకి గుడ్‌బై చెప్పటం, మరోవైపు తాము ఈసారి ఎన్నికల్లో పోటీచేయమని తేల్చిచెప్పటం తెలిసిందే. ఇటు అభ్యర్థుల ఎంపికలో జగన్ అనుసరిస్తున్న మార్పిడి వ్యవహారం నచ్చక పోవటం మరోవైపు ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత క్రమేపీ బయటపడటం ఆ నాయకుల్లో అభద్రతాభావాన్ని పెంచింది. దీంతో పలువురు నేతలు టీడీపీ, జనసేనల వైపు దృష్టిసారించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది. గిద్దలూరు ఎమ్మెల్యే రాంబాబు ఈసారి ఎన్నికల్లో పోటీచేయబోనని ముందే ప్రకటించారు. ఆ తర్వాత దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టిని పర్చూరు లేక ఒంగోలు వెళ్లమని సూచించగా ససేమిరా అన్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావును ఒంగోలు లేక మార్కాపురంలో పోటీ చేయమనగా ఆయన ససేమిరా అన్నారు. పక్కనపెట్టిన ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు వైసీపీ కార్యక్రమాలకు దూరమయ్యారు. తాజాగా టికెట్ దక్కని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా స్థానికంగా పార్టీ అభ్యర్థికి సహకరించకుండా మొహం చాటేశారు. అద్దంకిలో కృష్ణచైతన్యను పక్కన పెట్టి వైవీ వ్యాపార భాగస్వామిని రంగంలోకి తెచ్చారు. దీంతో చైతన్య అనుచరగణం ప్రత్యామ్నాయం వైపు దృష్టిసారించింది. ఇక కిందిస్థాయిలో అయితే శ్రేణులు పోలోమని టీడీపీలో చేరిపోతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ తన తరహా బెదిరింపు రాజకీయాలకు శ్రీకారం పలికారు.

గతంలోనూ టీడీపీ నేతలపై వేధింపులు

గతంలో టీడీపీలో ఉన్న ఎమ్మెల్యే రవికుమార్, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, మాజీమంత్రి శిద్దా రాఘవరావు తదితరుల గ్రానైట్ క్వారీలపై కూడా ఇదే తంతు నడిపారు. ఆ తర్వాత శిద్దా రాజీపడి వైసీపీలో చేరగా ఆయన వ్యాపారాలు సాఫీగా జరిగాయి. పార్టీ మారేందుకు సిద్ధపడని గొట్టిపాటి రవికుమార్‌కు చెందిన క్వారీలు, ఫ్యాక్టరీలన్నీ మూతపడక తప్పలేదు. పోతుల రామారావు క్వారీలు, ఫ్యాక్టరీల పరిస్థితీ అంతే. ఇప్పుడు అదే తరహా వ్యవహారాన్ని కృష్ణచైతన్యపై ప్రయోగించారు. నిజానికి కృష్ణచైతన్య ఇప్పటికీ వైసీపీలో ఉన్నారు. 2017 నుంచి అద్దంకిలో వైసీపీ బాధ్యతలను ఆయన తండ్రి గరటయ్య, గత నాలుగేళ్ల నుంచి చైతన్యలు నిర్వహిస్తున్నారు. ఇంతకాలం పార్టీలో పనిచేసి ఇప్పుడు టికెట్ లభించక అసంతృప్తితో ఉన్న వారిని పిలిచి సముదాయించుకోవాల్సింది పోయి వారి ఆర్థిక వనరులను దెబ్బతీసే విధంగా వ్యవహరించటం చర్చనీయాంశమైంది. ఈ చర్య ద్వారా మిగిలిన నాయకులను కట్టడి చేయాలన్నదే జగన్ లక్ష్యంగా భావిస్తున్నారు. అయితే ఎవరో ఒకరిద్దరు భయపడితే భయపడవచ్చేమో కాని మిగిలిన వారు తొణికేది లేదని అంటున్నట్లు తెలిసింది. కృష్ణచైతన్య అయితే నాకు అన్యాయం జరిగింది, ఇలాంటి కష్టాలు నష్టాలు ఊహించిందే న్యాయం కోసం పోరాడతానని అద్దంకిలోని ఆయన అనుచరులకు చెప్పినట్లు తెలిసింది. అదేసమయంలో ఒంగోలు లోక్‌సభ పరిధిలో పర్యటిస్తున్న మాగుంట కుమారుడు రాఘవరెడ్డి ఒంగోలులో తాము పోటీచేయబోతున్నట్లు తనను కలిసిన నాయకులకు చెప్తుండటం విశేషం.



మల్లాయపాలెంలో కృష్ణచైతన్య క్వారీలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఆమంచి పలాయనం

బోగస్ పేరుతో టీడీపీ ఓటర్ల తొలగింపునకు విశ్వప్రయత్నం చేసిన పర్చూరు వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ పలాయనం బాటపట్టారు. వైసీపీ కుట్ర పన్నిన ఓటర్ల తొలగింపు వ్యవహారానికి టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హైకోర్టు ద్వారా బ్రేక్ వేయగలిగారు. ఇక నియోజకవర్గంలో ఆమంచి ఇన్‌చార్జి అయిన తర్వాత చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలు, వేధింపు చర్యలు ప్రజల్లో ఆయన పట్ల వ్యతిరేకతను పెంచాయి. చివరకు వైసీపీ నాయకులే ఆయన చర్యలను ఎండగడుతూ సీఎంకు ఫిర్యాదు చేశారు. ఆమంచికి వ్యతిరేక సమావేశాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి చీరాలలో అనుచరులతో సమావేశమైన ఆమంచి తాను పర్చూరులో పోటీచేయటం లేదని ప్రకటించారు. అంతకు ముందు రోజు విజయవాడ వెళ్లి అధిష్ఠానంలోని నాయకులను కూడా కలిసి మాట్లాడారు. జిల్లాలో బాలినేనితో సహా పలువురు నాయకులు వద్దన్నా, ద్వితీయశ్రేణి నాయకులు వ్యతిరేకించినా ఆమంచిపై అపారమైన నమ్మకాన్ని జగన్ చూపించగా చివరికి ఆయన ప్రజావ్యతిరేకతను గుర్తించి పర్చూరు నుంచి పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. చీరాల నుంచి పోటీచేసే ఆలోచనలో ఉన్నానని చెప్పినప్పటికీ పార్టీ నుంచా స్వతంత్ర్య అభ్యర్థిగానా అనే విషయం చెప్పలేదని తెలిసింది.

మాగుంటపై బాలినేని ప్రేమ

మరోవైపు ఒంగోలులో బాలినేని చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదంగాను మారాయి. ఎంపీ మాగుంటకు టికెట్ లేదని చెప్పటమే గాక ఆయన తన గడప తొక్కటానికి కూడా అవకాశం ఇవ్వవద్దని జగన్ చెప్పిన విషయం జగమెరిగిన సత్యం. అయినా బాలినేని మాగుంట కోసం ఇంకా ప్రయత్నిస్తున్నామని దేవుని దయ, జగన్ దయ ఉంటే టికెట్ రావచ్చని చెప్పటం ఓ డ్రామాగా భావిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో మాగుంట అనుచరులు పార్టీ కార్యక్రమాలకు దూరం కావటం, చివరికి ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో కూడా చాలామంది దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. అలాగే కొండపి, ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గాల్లో తాను చెప్పిన అభ్యర్థులకు టికెట్ ఇవ్వకపోయినా సర్దుకుపోతున్నామని వ్యాఖ్యానించటం చర్చనీయాంశంగా మారింది.

కృష్ణచైతన్య క్వారీపై దాడులు, పర్మిట్ల నిలిపివేత

మాజీ ఎమ్మెల్యే గరటయ్య, ఆయన కుమారుడు కృష్ణచైతన్యలు టీడీపీ, జనసేన వైపు దృష్టిసారించారని మంగళవారం ప్రచారం జరిగింది. సంతమాగులూరు మండల రెడ్డి సామాజికవర్గం నాయకులు టీడీపీలో చేరేందుకు రవికుమార్‌ను కలిశారు. దీంతో వైసీపీ అధిష్ఠానం షాక్‌కు గురైంది. వెంటనే తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఇండోర్‌లో ఉన్న మైనింగ్ శాఖ డీఎంజీకి ఆదేశాలు వెళ్లాయి. ఆయన జిల్లా అధికారులకు మౌఖిక ఆదేశాలిచ్చారు. బుధవారం తెల్లవారకముందే బల్లికురవ మండలం మల్లాయపాలెంలో కృష్ణచైతన్యకు చెందిన ఆర్ల గ్రానైట్ అండ్ క్రషర్స్ క్వారీల్లో అధికారులు తనిఖీలు ప్రారంభించారు. అణువణువూ పరిశీలించి అనధికారికంగా క్వారీ మూత తప్పదన్న సంకేతాలిచ్చి వెళ్లిపోయారు. ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వకుండా సాయంత్రానికి రాయి విక్రయ అనుమతులను నిలిపివేశారు. ఆరేడు మాసాల క్రితం ప్రారంభమైన ఈ క్వారీలో మార్కెట్ సంక్షోభంతో నెల వరకు వ్యాపారం జరగలేదు. తాజాగా దేశీయ మార్కెట్లో స్టీల్ గ్రానైట్‌కు డిమాండ్ రావటంతో రోజుకు 30మీటర్లు విక్రయిస్తున్నారు. తద్వారా రోజుకు రూ.5.40లక్షల ఆదాయం వస్తోంది. రానున్న మూడు నెలలు మార్కెట్ బాగుంటుందని అంచనా. ఈ నేపథ్యంలో రాయి విక్రయాలకు రోజువారీ ఇచ్చే పర్మిట్లను నిలిపివేశారు. క్వారీ మూతపడే దిశగా చర్యలు తీసుకునేందుకు ఆగమేఘాలపై ఫైళ్లు కదులుతున్నాయి.

సీఎం జగన్‌పై ఆమంచి అలక...!

అనుచరులతో తన ఫ్యాక్టరీలో సమావేశం

చీరాల నుంచే పోటీచేస్తానని వెల్లడి

చీరాల, జనవరి 24 : సీఎం జగన్‌పై వైసీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అలకబూనారు. మంగళవారం రాత్రి బాపట్ల జిల్లా వేటపాలెం సమీపంలోని తన రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్‌లో ముఖ్య నాయకులతో నిర్వహించిన అంతరంగిక సమావేశంలో తాను పర్చూరులో కొనసాగనని, చీరాల నియోజకవర్గంలోనే పోటీ చేస్తానని చెప్పారు. ఆ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పటం విశేషం. తరువాత సీఎం జగన్‌తో అంతరంగికంగా జరిగిన విషయాలను కూడా వెల్లడిస్తానని ఆమంచి చెప్పినట్లు ముఖ్య అనుచరగణంలో కొందరు చెప్తున్నారు. వారం రోజులు ఓపిక పట్టండి.. ఆ తరువాత పూర్తిస్థాయి కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పినట్లు సమాచారం. దీనిపై చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లోని ఆమంచి అనుచరుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పక్క జిల్లాలోని మాజీ మంత్రి అలకల అస్త్రాలతో తన డిమాండ్లను నెరవేర్చుకుంటున్న నేపథ్యంలో, ఆయనతో ఉప్పునిప్పులా ఉండే ఆమంచి కూడా అదే అస్త్రాన్ని సంధిస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

రూ.30.50 లక్షలు నగదు పట్టివేత

రైలులో అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం

ఒంగోలు(క్రైం), జనవరి 24: సార్వత్రిక ఎన్నికల తనిఖీల్లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న రూ.30.50 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఒంగోలు రైల్వే సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తి వద్ద సోదా చేయగా రూ.26.50లక్షలు దొరికాయని తెలిపారు. అతని వద్ద ఎలాంటి రసీదులు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. విచారించగా అతను గుంటూరుకు చెందిన సాయి కాశీవిశ్వనాథ్ అనీ, బంగారం దుకాణంలో పనిచేసే వ్యక్తిగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. ఆ మొత్తం చెన్నైలో బంగారం కొనేందుకు తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా చీరాల గాంధీ మార్కెట్‌లో క్లాత్ బిజినెస్ చేసే షేక్ జాఫర్ ఒంగోలు రైల్వే ప్లాట్‌ఫాంపై ఉండగా అతని వద్ద రూ.4లక్షలు నగదును సోదా చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం రూ.30.50లక్షలు నగదును ఆదాయ పన్ను శాఖకు అప్పగించినట్లు వివరించారు.

పల్లెవనం పార్క్‌లో అక్రమాలను వెలికితీస్తాం

దర్శి, జనవరి 24 : స్థానిక పల్లెవనం పార్క్‌లో పనుల నిర్వహణలో అవినీతి అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలను పరిశీలించి వాస్తవాలను నిగ్గుతేల్చుతామని గుంటూరు అటవీశాఖ విజిలెన్స్ డీఎస్పీ రవిశంకర్‌శర్మ స్పష్టం చేశారు. పార్క్‌లో జరిగిన అభివృద్ధి పనులను ఆయన బుధవారం పరిశీలించారు. రికార్డులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిధులు ఖర్చు చేశారని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. ముందుగానే నిధులు డ్రా చేసి ఆ తర్వాత అరకొరగా పనులు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. గత ఏడాది మార్చిలో పల్లెవనం పార్క్ అభివృద్ధి పనులకు రూ.40లక్షలు విడుదలైన విషయం తెలిసిందే. పనులు చేయకుండా ముందుగానే నిధులు డ్రా చేసినట్లు స్థానిక అటవీశాఖ అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత హడావుడిగా పనులు చేశారు. ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఆయన వివరించారు.

దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారిపైనే జగన్ దాడులు

టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

మరో 50 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరిక



డాక్టర్ ఉగ్ర సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన పాతముద్దపాడు దళితులు

కనిగిరి, జనవరి 24 : దళితుల ఓట్లతో గద్దెనెక్కి వారిపైనే దాడులు చేయించిన ఘనత సీఎం జగన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం నియోజకవర్గంలోని పీసీపల్లి మండలానికి చెందిన పాతముద్దపాడు గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ దళితుల కోసమే ప్రత్యేకంగా ఉన్న సంక్షేమ పథకాల లబ్ధిని కూడా ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం చేసి దళితులకు జగన్ తీరని అన్యాయం చేశాడని చెప్పారు. దళితవాడల్లో చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధిని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే జరిగే లబ్ధిని వివరించాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో ముద్దా రోశయ్య, గంధం భాస్కర్‌రావు, వంగేపురం వినోద్, గుంటగాని ప్రదీప్, తాతపూడి ప్రకాష్, ముద్ద మైఖేల్, వంగేవరపు భాస్కర్‌రావు, గంధం డేవిడ్, ముద్దా ఇస్మాయిల్, గూడూరి కొండయ్య, కుడుముల నాని, ముద్దా కృపాసాగర్, ముద్దా యోహాన్, ముద్దా పిలుపు, బండారు శ్రీనులకు చెందిన 15కుటుంబాలకు చెందిన 70 మంది వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెలకుర్తి మాల్యాద్రి, గోనుగుంట్ల చెన్నయ్య, గోనుగుంట్ల పేరయ్య, నెలకుర్తి అంకయ్య పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి : బీటీఏ



ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఒంగోలు(విద్య), జనవరి 24 : ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బీటీఏ నాయకులు డిమాండ్ చేశారు. బీటీఏ దశల వారీ ఆందోళనల్లో భాగంగా బుధవారం ఒంగోలు ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల విషయంలో అనుసరిస్తున్న విధానాలు దారుణంగా ఉన్నాయన్నారు. ఏపీజీఎల్ఐ లోన్లు, సరెండర్ లీవ్స్ కోసం రెండు సంవత్సరాల నుంచి ఎదురుచూడాల్సి రావడం దారుణంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పారాబత్తిన జాలరామయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ రద్దు చేసి జీపీఎస్ తెస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు ఏల్చూరి మాధవరావు, మద్దిరాల శరత్‌చంద్రబాబు, జె.ప్రసాదరావు, ఎల్.కృపాజయం, నూకతోటి సుబ్బారావు, రెబ్బవరపు మనోహర్‌రావు, బిళ్లా వసంతరావు, భాస్కర్, అల్లరి విజయకుమార్, పల్లె తిరుపతిస్వామి, కె.పెద్దన్న, సుదర్శ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో విశ్వేశ్వరరావుకు వారు వినతిపత్రం అందజేశారు.

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం చేయాలి

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్ట స్ఫూర్తి దెబ్బతినకుండా బాధితులకు సత్వర న్యాయం జరిగేలా మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో బుధవారం ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత ప్రయోజనాలను ఆశిస్తూ ఇచ్చే ఫిర్యాదులపై కేసుల నమోదు, దర్యాప్తు విషయంలో అవగాహనతో వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిజమైన బాధితులకు న్యాయం జరగడంలో ఎలాంటి లోపం, జాప్యం లేకుండా చూడాలని చెప్పారు. బాధితులకు ఇచ్చే పరిహారాన్ని పంపిణీ చేసే సమయంలో వారి పిల్లలకు కూడా లభించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎస్సీఎస్టీల సమస్యలపై డివిజన్ స్థాయిలో నెలకు ఒకసారి పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎస్పీ మలికగర్గ్ మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాలలో ఈ చట్టం కింద 265 కేసులను నమోదు చేయగా వీటిలో 108 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. మిగతా కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసినట్లు చెప్పారు. కోర్టులో కూడా దోషులకు శిక్ష పడేలా చూడాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సూచించారు. సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఆర్వో ఆర్.శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్డీవోలు జాన్‌ఇర్విన్, విశ్వేశ్వరరావు, అధికారులు లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

రాజీనామా చేయడం ఎంతసేపు..!

● కొండపి, ఎస్‌ఎన్‌పాడు టికెట్లు నేను చెప్పిన వారికి ఇవ్వలేదు

● ఎమ్మెల్యే బాలినేని వెల్లడి

ఒంగోలు(కలెక్టరేట్), జనవరి 24 : కావాల్సిన టికెట్ల కోసం రాజీనామా చేయడం ఎంతో సేపు పట్టదని మాజీమంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొండపి, సంతనూతలపాడు టికెట్లు తాను చెప్పిన వారికి రాలేదని, అయినా తాను సర్దుకొని పోవడం లేదా అని ప్రశ్నించారు. అంతమాత్రన తాను రాజీనామా చేసేందుకు ఎంత సమయం పడుతుందని చెప్పారు. శుక్రవారం స్థానిక లాయర్‌పేటలోని తన నివాసంలో బాలినేని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గం ఇన్‌చార్జిగా చంద్రశేఖర్‌ను నియమించారని, అక్కడ ఎవరు సపోర్టు చేసినా, చేయకపోయినా అతనిని గెలిపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. మంత్రి సురేష్ కూడా సహకరిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి 30 ఏళ్ళ నుంచి తమతో కలిసి రాజకీయాల్లో ఉన్నారని, తాను ఒంగోలు ఎంపీ సీటు ఇప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ తరుపున పోటీ చేసిన అభ్యర్థులందరినీ గెలిపించుకుంటామని బాలినేని స్పష్టం చేశారు. పట్టాలు ఇవ్వకుంటే రాజకీయాల నుంచి వైదొలగాలని నిశ్చయించుకున్నానని, కానీ సీఎం జగన్మోహన్‌రెడ్డి దయతో సాధ్యమైందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేసి వచ్చేనెల 10లోపు సీఎం చేతుల మీదుగా పేదలకు ఇంటి స్థలాల పట్టాలు అందజేస్తామని చెప్పారు.

కొండంత తవ్వితే.. గోరంత ఫైన్

మర్లపాడు కొండపై భారీగా గ్రావెల్ తవ్వకాలు

చెరువులను తలపిస్తున్న గోతులు

అయినా మైనింగ్ అధికారులకు కనిపించలేదు

రూ.లక్షల్లో జరిమానాతోనే సరి

గుల్లయిన మర్లపాడు కొండ



ఒంగోలు (క్రైం), జనవరి 24 : అక్రమార్కుల ఆగడాలకు అడ్డూఅదుపులేకుండా పోయింది. వారికి అధికారులు కూడా మేమున్నామంటూ పూర్తిగా సహకరిస్తున్నారు. ఇందుకు టంగుటూరు మండలం మర్లపాడు కొండ నిదర్శనం. అధికారపార్టీ నాయకుల అండఉండటంతో అక్కడ ఇష్టానుసారంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టి అమ్మేసుకున్నారు. ఒంగోలు సమీపంలో ఉండటంతో మర్లపాడు కొండ మట్టికి మంచి డిమాండ్ ఉంది. దీంతో ఇష్టారాజ్యంగా గుల్ల చేశారు. కోట్ల రూపాయల ఎర్రమట్టిని తవ్వేసి పెద్ద పెద్ద చెరువులుగా మార్చారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు అంటీముట్టనట్లు ఉన్నారు. దీంతో మర్లపాడు కొండ విస్తరించిన కొణిజేడు, మర్లపాడు, యరజర్ల పరిసర ప్రాంతాలో గత నాలుగేళ్లుగా యథేచ్ఛగా గ్రావెల్ దోపిడీ సాగింది. దీంతో కొండలు కరిగిపోయి గుంటలుగా మారాయి. భారీ యంత్రాలు వినియోగించి రాత్రీపగలు తేడా లేకుండా తవ్వకాలు చేపట్టారు. గ్రావెల్‌ను ఒంగోలులో ఉన్న విల్లాలకు తరలించారు. అంతేకాకుండా ఎక్కడ రియల్ వెంచర్లు వేస్తే వాటికి గ్రావెల్‌ను తోలారు. అయితే కొండను తవ్వేందుకు ఎవ్వరికి ఎలాంటి అనుమతులు లేవు. అధికారపార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కులు చెలరేగిపోయి కొండను గుల్ల చేశారు.

జరిమానా గోరంత..

గత నాలుగేళ్లలో జరిగిన గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి సుమారు రూ.2కోట్ల మేరకు జరిమానా వసూలు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే రూ.30 కోట్ల మేర గ్రావెల్ తవ్వకాలు జరిపినట్లు ప్రచారం నడుస్తోంది. గనుల శాఖ వివరాల ప్రకారం 2019-2020లో 34 కేసులు నమోదు చేసి రూ.15,36,933, 2020-2021లో 72 కేసులు నమోదు చేసి రూ. 29,36,054, 2021-22లో 49 కేసులు నమోదు చేసి రూ.8,09,313, 2022-23లో 46 కేసులు నమోదు చేసి రూ.41,06,105, 2023 డిసెంబరు 31 వరకు 77 కేసులు నమోదు చేసి రూ.93,37,447 మొత్తం నాలుగేళ్లలో 278 కేసులు నమోదు చేసి రూ.1,86,70,252 వసూలు చేశారు. తాజాగా మర్లపాడు ప్రాంతంలో అక్రమంగా తవ్వకాలు జరిపిన బుర్ర రవికి 28,53,308, కొణిజేడు ప్రాంతంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపిన బాలినేని బాలకృష్ణారెడ్డికి రూ.36,94,282 జరిమానా విధిస్తూ గనుల శాఖ నోటీసులు జారీ చేసింది.

గ్రావెల్ అక్రమంగా తవ్వితే చర్యలు : మైన్స్ ఏడీ జగన్నాథరావు

గ్రావెల్ అక్రమంగా తవ్వితే చర్యలు తప్పవు. నాలుగేళ్లుగా మర్లపాడు కొండపై గ్రావెల్ అక్రమంగా తవ్విన వారిపై 278 కేసులు నమోదు చేశాం. అందుకు సంబంధించి రూ.1,86,70,252 జరిమానా వసూలు చేశాం. విల్లాలకు తరలించిన వారి వద్ద కూడా గ్రావెల్ పరిమాణాన్ని బట్టి జరిమానా విధిస్తాం.

వెలిగొండ పనులపై అసత్య ప్రచారం దారుణం

ప్రాజెక్టుపై ప్రజలను మభ్యపెట్టొద్దు

టీడీపీ నేతలు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, ఎరిక్షన్‌బాబు



మాట్లాడుతున్న కందుల, పక్కన అశోక్‌రెడ్డి, ఎరిక్షన్‌బాబు

మార్కాపురం రూరల్ జనవరి 24: వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్ పూర్తిచేశామని అసత్య ప్రచారం దారుణమని, ఇలాంటి ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టొద్దని టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, వైపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ధ్వజమెత్తారు. పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే, నిజంగానే వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తిచేసినట్లయితే టన్నెల్ పనుల వద్దకు అఖిలపక్ష నాయకులను తీసుకెళ్లి చూపించాలన్నారు. మొదటి టన్నెల్ పనులు పూర్తయిన వెంటనే నీరు ఎందుకు విడుదల చేయలేకపోయారని ఆయన ప్రశ్నించారు. కేవలం ఐదు మీటర్ల వ్యాసార్థంలో రెండో టన్నెల్ పనులను చేసి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు కాలనీలో ఏర్పాటు, ప్యాకేజీలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని కందుల ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంపూర్తి పనులతో వెలిగొండ ప్రాజెక్టును ఎలా ప్రారంభిస్తారని మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రాజెక్టు రెండవ టన్నెల్ 9.2 మీటర్ల వ్యాసార్థంతో పనులు చేయాల్సి ఉండగా, కేవలం ఐదు మీటర్ల పనులను చేసి పూర్తయినట్లుగా అసత్య ప్రచారాలు చేయడం దుర్మార్గమన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు జలశక్తి శాఖ కేంద్రమంత్రి వద్దకు వెళ్లి గెజిట్‌లో వెలిగొండ కాలువలు అసంపూర్తిగా ఉండటం వలన టన్నెల్ పరిసర ప్రాంత గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమ ప్రకాశం ప్రజలపై వైసీపీ నాయకులు వివక్ష చూపుతున్నారని, వెలిగొండపై అసత్య ప్రచారాలు తగవని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. 2021లో మొదటి టన్నెల్ పనులు పూర్తయిన వెంటనే నీటిని ఎందుకు విడుదల చేయలేకపోయారని అన్నారు. ప్రాజెక్టు కాలువలను పరిశీలిచామని ఎక్కడ చూసినా పిచ్చి చెట్లతో అసంపూర్తిగా ఉందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలను మంత్రి సురేష్, సీఎం జగన్ మభ్యపెడుతూ మోసం చేస్తున్నారన్నారు మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జి రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మౌలాలి, నాయకులు కొప్పుల శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, సత్యనారాయణ పాల్గొన్నారు.



జయహో బీసీ సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు కోడూరి శేషబ్రహ్మాచారి

బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

పర్చూరు, జనవరి 24: బీసీల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి అన్నారు. బుధవారం పర్చూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి జయహో బీసీ సదస్సులో ఆమె మాట్లాడారు. తెలుదేశం పార్టీకి బీసీలే వెన్నుముఖఅని, వారి సంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ టీడీపీ అని అన్నారు. బీసీ సోదరులంతా ఐక్యంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేవిధంగా కృషిచేయాలని కోరారు. రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోడూరి శేషబ్రహ్మాచారి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు ఆదరణ కరువైందన్నారు. కల్లబొల్లి మాటలు, అధికారంలేని పదవులను కట్టబెట్టి కాలయాపన చేసిందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బీసీలకు అండగా నిలవటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్.షంషుద్దీన్, పట్టణపార్టీ అధ్యక్షులు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, బాపట్ల పార్లమెంట్ బీసీసెల్ అధ్యక్షులు జనార్దన్, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసులు, నాయిబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, రజక సాధికార సమితి అధ్యక్షులు నక్కల నారాయణరావు, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి అన్నవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గ కార్యదర్శి కూరపాటి జగన్, స్థానిక నేతలు ఉప్పుటూరి నరేంద్ర, కారంచేడు మండల మైనార్టీ జనరల్ సెక్రటరీ షేక్.ఖాశీం, పర్చూరు, కారంచేడు, యద్దనపూడి, మార్టూరు, చినగంజాం, ఇంకొల్లు మండలాల బీసీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న బాలికలతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

చినగంజాం, జనవరి 24 : బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాల్లో బాలురతో పాటు సమానంగా రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లారెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని మున్నం వారిపాలెం ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం, అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, సరోజినినాయుడు, ఇందిరాగాంధీ, మథర్‌దేరిసా, రాణిరుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయ్‌లను ఆదర్శంగా తీసుకొని బాలికలందరూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని హెచ్ఎం అన్నారు. అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని బాలికలకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం, ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.నాగమల్లేశ్వరరావు, ఎన్.చంద్రశేఖర్, పి.హిమవంతేశ్వరి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో..

ఇంకొల్లు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికా దినోత్సవం సందర్భంగా బాలికల హక్కులపై అవగాహన కలిగించారు. ఇంకొల్లు ఐసీడీఎస్ సీడీపీవో టి.ఝాన్సీ బాలికలపై జరిగే లైంగిక వేధింపుల గురించి అవగాహన కలిగించారు.సంపూర్ణ పౌష్టికాహారంతో ఆరోగ్యసమస్యల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉండవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎస్అండ్‌వీఎస్ఆర్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయలక్ష్మి,హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



డీఎంహెచ్‌వో విజయలక్ష్మి నుంచి బహుమతిని అందుకుంటున్న చక్రాయపాలెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని యశస్విని

వ్యాసరచనలో చక్రాయపాలెం విద్యార్థిని ప్రతిభ

అద్దంకిటౌన్, జనవరి 24: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో మండలంలోని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ చూపింది. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వంకాయలపాటి యశస్విని తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ఎస్. విజయలక్ష్మి నుంచి 2వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. విద్యార్థినిని, గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు ఎస్‌కె షంషుద్దీన్‌ను హెచ్‌యం కె. శ్రీనివాసరావు, సర్పంచ్ నగేష్, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ జి. పార్వతి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

అద్దంకి పట్టణంలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవం హెచ్ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణకుమారి హాజరై పలు విషయాలను బాలికలకు తెలియజేశారు. కమిటీ ఛైర్మన్ సుధాకరరెడ్డి, ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు కాంట్రాక్టర్ గంగోటి సంజీవరెడ్డి స్వీట్లు పంపిణీ చేశారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

మార్టూరు, జనవరి 24: టీడీపీ బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినం సందర్భంగా ఈ నెల 26 న శుక్రవారం మండలంలోని ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంపు కార్యాలయ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఉదయం 7 గంటలనుంచి శంకర కంటి ఆస్పత్రి వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఉచితంగా బీపీ. షుగర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఏలూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరు శంకర కంటిఆస్పత్రి వారి సహకారంతో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.మార్టూరు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

30న మండల సర్వసభ్య సమావేశం

మార్టూరు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 30 వతేదీ ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో నితిన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ భుక్యా శాంతిబాయి అధ్యక్షతన జరగనున్న సమావేశానికి మండలంలోని అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు పాల్గొన్నాలని ఆయన తన ప్రకటనలో కోరారు.

వైసీపీ నేత ఆధీనంలోని ఎండోమెంట్ భూమి స్వాధీనం

12 ఏళ్లుగా కోర్టులో ఉన్న వివాదం

ఎట్టకేలకు అధికారులకు పత్రాలు అప్పగింత

చీరాలటౌన్, జనవరి 24 : చీరాల పట్టణంలోని దండుబాట రోడ్డులో గల 11.79 ఎకరాల ఎండోమెంట్ భూమికి సంబంధించిన చిక్కుముడి బుధవారం వీడింది. స్థానిక వైసీపీ నేత, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు అవ్వారు ముసలయ్య, ఆయన కుటుంబం ఆధీనంలో ఉన్న పొలాన్ని ఎండోమెంట్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన కేసు సుమారు 12 ఏళ్లుగా కోర్టులో కేసు నడుస్తోంది. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం కోర్టుకు హాజరయిన ముసలయ్య ఎట్టకేలకు పొలాన్ని అప్పగించేందుకు ఒప్పుకున్నారు. దీంతో బాపట్ల ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.పానకాలరావు బుధవారం సిబ్బందితో హాజరై ముసలయ్య నుంచి పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే ఈ పొలం సుమారు 44 ఏళ్లుగా అవ్వారు ముసలయ్య ఆయన కుటుం బం ఆధీనంలో ఉంది. ఆయన పలుకుబడి కలిగిన నాయకుడు కావడం,వివిధ వ్యాపారాలు, విద్యా సంస్థలు, ట్రస్ట్‌లు ఉండటంతో ఏళ్లుగా వ్యవహారం నానుతూ వచ్చింది. దీంతో ఆయన తనకు అనుకూలమైన ఓ నాలుగు కుటుంబాలకు ఆ భూమిలో నివాసాలు ఏర్పాటు చేసి కాపలాదారులుగా ఉంచారు. ఆ నాలుగు కుటుంబాలకు చెందిన వారు వలస కుటుంబాలు కావడంతో ముసలయ్య అడుగుజాడల్లో నడిచేవారు. అయితే 12 ఏళ్ల క్రితం ఈ భూమి ఎండోమెంట్‌దని, తమకు అప్పగించాలని అప్పట్లో కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు ముసలయ్యను కోరారు. అందుకు ఆయన నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి ఈ వివాదంపై కోర్టులో కేసు నడుస్తోంది. ఈక్రమంలో మూడు రోజుల క్రితం కోర్టుకు హాజరైన ముసలయ్య ఎట్టకేలకు పొలాన్ని ఎండోమెంట్‌కు అప్పగించేందుకు అంగీకరించారు. ఈక్రమంలో బాపట్ల ఎండోమెంట్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకునేందుకు వచ్చారు. అయితే అవ్వారు ముసలయ్య హద్దులు చూపిస్తున్న తరుణంలో అందులో నివాసం ఉంటున్న శేఖరరెడ్డి మరి కొంతమంది ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తాము పలు మార్లు వేరే చోట స్థలాలు కొనుక్కునేందుకు ప్రయత్నాలు చేయగా వద్దు.. ఇక్కడే ఉండండి.. మీకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆపారని, ఇప్పుడు ఇక్కసారిగా ఎండోమెంట్‌కు అప్పగిస్తే తాము ఎక్కడికి వెళ్లాలని వారు వాదించారు. తాము నలభై ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, ఖాళీ చేసేది లేదని ముసలయ్యపై దాడికి యత్నించారు. అయితే అధికారులు తీవ్రంగా హెచ్చరించడంతో వారు తగ్గారు. అనంతరం ముసలయ్య ఆయన కుటుంబీలకు నుంచి సంబంధిత పత్రాలు స్వాధీనం చేసుకుని అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీనిపై ముసలయ్య మాట్లాడుతూ పొలాన్ని తాను లీజుకి మాత్రమే తీసుకున్నట్లు చెప్పారు. 2020లో లీజు పూర్తయిందని, నేడు అధికారులు తిరిగి ఇమ్మని కోరడంతో అప్పగించినట్లు వివరించారు. అసిస్టెంట్ కమిషనర్ వెంట ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఈవో జీవీఎల్ కుమార్, స్థానిక భావనారుషి దేవస్థాన కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



అవ్వారు ముసలయ్య, ఆయన కుటుంబీకుల నుంచి పత్రాలను స్వాధీనం చేసుకుంటున్న ఎండోమెంట్ అధికారులు

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి

టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టి ముక్కల కృష్ణంరాజు



మార్టూరు టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టి ముక్కల కృష్ణంరాజు

మార్టూరు, జనవరి 24 : ఇసుక కొరతను సృష్టించడంతో రాష్ట్రంలో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని, 64 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వైసీపీ ప్రభుత్వానికి అందరూ చరమ గీతం పాడాలని టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టి ముక్కల కృష్ణంరాజు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం మార్టూరు వచ్చిన టీఎన్టీ యూసీ బస్సుయాత్రకు మార్టూరులో పార్టీ కార్యాలయం వద్ద నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కృష్ణంరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్, మోటారు, ఆర్టీసీ, తదితర అన్ని రంగాలలోని కార్మికులను మోసం చేసిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. చంద్రన్న బీమా ద్వారా 2 కోట్ల 42 లక్షల మంది కార్మికులకు ఉన్న సామాజిక భద్రతను తొలగించడానికి ఈ బీమాను నీరు గార్చారన్నారు. పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, రాష్ట్రానికి మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ నాయకులు నరహరి శ్రీనివాసరావు, సైదా, మండల పార్టీ నాయకులు తాటి నాగేశ్వరరావు, తొట్టెంపూడి భుజంగరావు, కమ్మ శివ నాగేశ్వరరావు, గొట్టిపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

చినగంజాంలో..

చినగంజాం : టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామరాజుని మండల టీడీపీ నేతలు మార్టూరులో మర్యాద పూర్వకంగా కలిసారు. టెక్కలి నుంచి కుప్పం వరకు చైతన్య యాత్ర చేస్తూ బుధవారం రాత్రి మార్గమధ్యంలో గల మార్టూరు టీడీపీ కార్యాలయానికి వచ్చారు టీడీపీ పర్చూరు నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు నరహరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల టీడీపీ నేతలు ఆయనకు స్వాగతం పలికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి దండుప్రోలు బాలరాజు, నాయకులు సందు శ్రీనివాసరావు, షేక్.జిలాని, గుండ్రెడ్డి నరసింహారావు, పల్లపోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధ్వానంగా ఆర్‌అండ్‌బీ రహదారులు

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని వైనం

కనీస మరమ్మతులకు నోచుకోని దుస్థితి

తరచూ ప్రమాదాల బారిన వాహనదారులు



పర్చూరు - యద్దనపూడి మధ్య అధ్వానంగా ఉన్న రహదారి (ఇన్‌సెట్లో) జాగర్లమూడి మలుపు వద్ద పరిస్థితి ఇలా

పర్చూరు, జనవరి 24: పర్చూరు నియోజకర్గ పరిధిలో ఆర్‌అండ్‌బీ రహదారుల పరిస్థితి అధ్వానంగా మారింది. ఎక్కడ చూసినా గుంతలు, కంకరరాళ్ళు పైకి లేచి ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయి. దీంతో నిత్యం ఏదో ఒక చోట వాహన దారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంది. పర్చూరు నియోజకవర్గం కేంద్రం ఆయా ప్రధాన పట్టణాలకు కూడలిగా ఉండటంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు పర్చూరు మీదుగా రాకపోకలు సాగించాల్సి ఉంది. దీంతో రోడ్లు పూర్తిగా దెబ్బతినటంతో వాహన దారులు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. ఏళ్ళ తరబడి రోడ్లు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నా కనీస మరమ్మతులకు కూడా నోచుకోక పోవటం విచారకరం. కనీసం అధికారులు సైతం ఇది తమ పనికాదన్నట్లు మొఖం చాటేస్తున్నారు. పర్చూరు నుంచి ఇంకొల్లుకు వెళ్ళే పాత మద్రాసు రోడ్డు పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఈ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించినా పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు రహదారికి ఇరువైపులా ఉన్న చింతచెట్లను తొలగించారే తప్ప రోడ్డు నిర్మాణం చేస్తున్న దాఖలాలు కనిపించటం లేదు. అలాగే నూతన జిల్లా కేంద్రం పర్చూరు నుంచి చెరుకూరు వీదుగా వెళ్ళే ఆర్‌అండ్‌బీ రోడ్డు పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. గడిచిన నెలరోజుల వ్యవధిలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. పర్చూరు నుంచి యద్దనపూడి మీదుగా మార్టూరు వెళ్ళే ప్రధాన రహదారి అత్యంత దయనీయంగా మారింది. ఇటీవల జాగర్లమూడి మలుపు వద్ద రోడ్డు గుంతగా మారటంతో ఇరువురు యువకులు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇంత ప్రమాద కరంగా పరిస్థితి ఉన్న అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేకపోవటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి అన్నీ మండలాల్లోని రహదారులు కావటం విశేషం. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి కనీస మరమ్మతులు చేయించాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.



పర్చూరు నుంచి ఇంకొల్లు వెళ్లే రహదారిలో పడిన పెద్ద గొయ్యి

స్కూల్‌బస్సును ఢీకొన్న ద్విచక్రవాహనం

ఇద్దరు యువకులకు గాయాలు

మార్టూరు, జనవరి 24: సర్వీసు రోడ్డులో వెళుతున్న ప్రయివేటు స్కూల్ బస్సును ఎదురుగా ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం సాయంత్రం మండల పరిధిలో జొన్నతాళి సెంటరు వద్ద సర్వీసు రోడ్డులో జరిగింది. మార్టూరు వైపు నుంచి జొన్నతాళి సెంటరుకు సర్వీసు రోడ్డులో ప్రయివేటు స్కూల్ బస్సు వెళుతుండగా ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొన్నది. దాంతో రోడ్డుపై పడిపోయిన ద్విచక్రవాహనంలోని ఇద్దరు యువకులు ఎస్‌కె బాజీ, వజీర్ అహమ్మద్‌లకు గాయాలయ్యాయి. పోలీసులు వారిని ఆటోలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు గాయపడిన ఇద్దరు యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు తెలిసింది. వారికి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని ఏఎస్ఐ బాష తెలిపారు.



జొన్నతాళి సెంటరులో ప్రమాదం జరిగిన ప్రదేశం

ఐదు ముడిరాయి లారీలు స్వాధీనం

బల్లికురవ. జనవరి 24 : పర్మిట్లు లేకుండా అక్రమ మార్గంలో తరలి వెళుతున్న అయిదు గ్రానైట్ ముడిరాయి లారీలను మంగళవారం అర్ధరాత్రి సంతమాగులూరు సీఐ కె. నరసింహారావు స్వాధీనం చేసుకొని బల్లికురవ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మండల పరిధిలోని వీర్లకొండ క్వారీల నుంచి వేమవరం, మార్టూరు వైపు వెళుతున్న ముడిరాయి లారీలను సీఐ నిలిపి తనిఖీలు చేయగా వాటికి సరైన పత్రాలు లేకపోవటంతో స్టేషన్‌లో అప్పగించారని ఎస్ఐ వి. వేమన తెలిపారు. పట్టుబడిన లారీలను మైనింగ్ అధికారులకు అప్పగిస్తామని ఎస్ఐ తెలిపారు. పోలీస్ అధికారులు రాత్రుళ్లు గతంలో ఎప్పుడు లేని విధంగా తనిఖీలు చేపట్టటంతో అక్రమ రవాణాదారులలో ఆందోళన నెలకొంది.



బల్లికురవ పోలీస్ స్టేషన్‌లో పట్టుబడి ఉన్న గ్రానైట్ ముడిరాయి లారీలు

రేపు వలపర్లలో ఉచిత మెగా వైద్య శిబిరం

మార్టూరు, జనవరి 24: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 26 న శుక్రవారం మండలంలోని వలపర్ల గ్రామంలో కొమ్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొమ్మినేని సూపర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మి మహేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె, కిడ్నీ, నరాలు, దంత తదితర వైద్యులు పాల్గొంటారని ప్రజానీకం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన తన ప్రకటనలో కోరారు.

బాలికల హక్కులపై అవగాహన కల్పించాలి

బల్లికురవ. జనవరి 24 : సమాజంలో బాలికలకు ఉన్న హక్కులపై వారికి అవగాహన కల్పించాలని ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సమావేశం జరిగింది. సమావేశంలో బాలికలకు కల్పిస్తున్న రక్షణ వారికి ఉన్న హక్కుల గురించి వివరించారు. బాల్య వివాహాలు చేపట్టడం వలన కలిగే ప్రమాదాలపై వివరించారు. అనంతరం ప్రత్యేక బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సుధ, ఈవోపీఆర్డీ సుమతి, మండల పరిషత్ కార్యాలయ ఏవో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



భవనాసి చెరువు వద్ద నీటిని విడుదల చేస్తున్న వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాణెం హనిమిరెడ్డి

మళ్లీ భవనాసి నీటి విడుదల

రెండు నెలల క్రితమే కాలువకు జలాలు

రైతుల విస్మయం

అద్దంకి, జనవరి 24: భవనాసి చెరువు నుంచి కాలువలకు నీటిని బుధవారం వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి పాణెం హనిమిరెడ్డి విడుదల చేశారు. అయితే ఇప్పటికే రెండు, మూడు నెలలుగా ఆయకట్టులోని రైతులు కాలువలకు నీటి విడుదల చేసుకొని పంటలు సాగుచేసుకుంటున్నారు. ఈ క్రమంలో బుధవారం హనిమిరెడ్డి భవనాసి చెరువు నుంచి కాలువలకు నీటి విడుదల చేయటం, పూజలు నిర్వహించటంపై రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల వైసీపీ నేతలు మెప్పు పొందేందుకు నీటి విడుదల కార్యక్రమం చేశారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ, మండల వైసీపీ కన్వీనర్‌లు కాకాని రాధాకృష్ణమూర్తి, గుజ్జుల జగన్మోహనరెడ్డి, అవిశన ప్రభాకరరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ మాకినేని శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఎర్రిబోయిన తిరుపతయ్య యర్రా చౌదరిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఇంటిగ్రేటెడ్ శిక్షణకు నేతలు



శిక్షణకు హాజరైన అద్దంకి నియోజకవర్గ నేతలు

అద్దంకి, జనవరి 24 : టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణకు అద్దంకి నియోజక వర్గానికి చెం దిన పలువురు నేతలు హాజరయ్యారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మసూద్, మీరావలి, మన్నేపల్లి మస్తాన్, ఖాదర్‌బాషా, పరిటాల భరత్ తదితరులు ఉన్నారు.

యువతకు క్రీడలతో మానసిక ఉల్లాసం

చీరాలటౌన్, జనవరి 24 :నేటి యాంత్రిక జీవితంలో క్రీడలు మానసిక ఉల్లాసం అందిస్తాయని చీరాల ఆర్డీవో పాతకోట సరోజిని పేర్కొన్నారు. స్థానిక ఎన్ఆర్ అండ్‌పీఎం స్కూల్‌లో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర పోటీల సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మునిసిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డి, ఎంపీడీవో నేతాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీఈటీలు, సచివాలయాల సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలలో 33 మంది ఎంపిక



క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపికైన విద్యార్థులతో సెయింట్ ఆన్స్ కళాశాల ప్రతినిధులు

చీరాల, జనవరి 24 : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం హెటిరో డ్రగ్స్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 33 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావులు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అక్రిడేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి. సుబ్బారావు, అడ్మిస్ట్రేషన్ మేనేజర్ ఆర్‌వీ రమణమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి



పరిటాల రవీంద్ర విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

చినగంజాం, జనవరి 24 : మండలంలోని గొనసపూడి గ్రామంలో పరిటాల రవీంద్ర 19వ వర్ధంతిని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పరిటాల పూజిత ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రవీంద్ర, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పొద వీరయ్య, నాయకులు వంకాయలపాటి అంజిబాబు, పరిటాల కృష్ణమూర్తి, పి.వెంకటనారాయణ, కనపర్తి వీరాస్వామి, నార్నే సత్యనారాయణ, రామిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలి

అద్దంకిటౌన్, జనవరి 24: డీఆర్‌డీఏలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు సీఎంకు తెలియజేసి పరిష్కరించేలా చూడాలని బుధవారం పలువురు ఉద్యోగులు వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సెర్ప్‌లో పని చేస్తున్న ఉద్యోగులందరికి ఆయా హోదాల ద్వారా పే స్కేల్ అ మలు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అర్హులైన ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు, ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలన్నారు. కారుణ్య నియమాలకు చేపట్టాలని, పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డీఆర్‌డీఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

కాకానికి నివాళులు అర్పించిన కరణం

అద్దంకి, జనవరి 24: ప్రముఖ వ్యాపారి, టీడీపీ నేత కాకాని హనుమంతరావుకు పలువురు నివాళులు అర్పించారు. హనుమంతరావు మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ చీరాల ఇంచార్జి కరణం వెంకటేష్ లు కాకాని హనుమంతరావు మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే హనుమంతరావు మృతదేహంపై శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్ద సంఖ్యలో టీడీపీ నేతలు హాజరై నివాళులు అర్పించారు.



కాకాని హనుమంతరావు మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వెంకటేష్

కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులు

అద్దంకిటౌన్, జనవరి 24: ఆర్టీసీ డిపో అధికారులు కార్మికుల వ్యతిరేక విధానాలు మానుకోవాలని ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల అధికారుల నిర్లక్ష్యవైఖరికి నిరసనగా అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారంకు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలలో డ్రైవర్లు ఎస్. వెంకటేశ్వర్లు, కె. శ్రీనివాసరావు, ఎం. పిచ్చయ్య, కండక్టర్ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొనగా పలువురు యూనియన్ నాయకులు, కార్మికులు సంఘీభావం తెలియజేశారు.

'నాట్స్' సాయంతో చిల్లచెట్లు తొలగింపు



అంబడిపూడి చెరువు కట్టపై ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న తుమ్మ చెట్లు


బల్లికురవ. జనవరి 24 : మండలంలోని పెద అంబడిపూడి గ్రామంలో ప్రజల సమస్యలపై ఉత్తర అమెరికాలో ఉన్న తెలుగు సంఘం (నాట్స్) స్పందించింది. బుధవారం గ్రామంలోని చెరువు కట్టపై ఎంతో కాలం నుంచి చిల్లచెట్లు ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుంటుపల్లి గ్రామానికి చెందిన మాదాల వీరమ్మ కుమారులు రాజేంద్ర, సాంబయ్యల దృష్టికి తీసుకు వెళ్లగా వారు అమెరికాలో ఉన్న నాట్స్ సంఘం దృష్టికి తీసుకు వెళ్లి తుమ్మ చెట్లు తొలగించేందుకు అవసరమైన నిధులను వారు మంజూరు చేయించారు. దీంతో తుమ్మచెట్లను పూర్తి స్థాయిలో తొలగించే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎంతో కాలం నుంచి ఉన్న సమస్య పరిష్కారం కావటంతో అంబడిపూడి గ్రామస్థులు నాట్స్ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచండి



మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇస్తున్న ఐటీసీ ప్రతినిధి శ్రీనివాసరావు

పంగులూరు, జనవరి 24: గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఎంపీడీవో రామాంజనేయులు సూచించారు. పంగులూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ సంకల్పంపై జరిగిన మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. నివాసాల నుంచి గ్రీన్ అంబాసిడర్స్ ద్వారా సేకరించే వ్యర్థాలను క్రమం తప్పకుండా డంపింగ్ యార్డ్‌లకు తరలించాలన్నారు. సేకరించిన వ్యర్థాల నుంచి తడి, పొడి వాటిని వేరుచేసి సంపదగా మార్చే పద్ధతులను, వాటి వినియోగాన్ని ఐటీసీ ప్రతినిధి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిక చేసిన వలంటీర్లు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.





వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు

ఎన్నికలకు పోలీసుల సన్నద్ధం

- ప్రారంభమయిన సీఐ, ఎస్‌ఐల బదిలీలు
- వాహనాల తనిఖీలు షురూ
- ఆయుధాల డిపాజిట్‌కు ఆదేశాలు
- రౌడీషీటర్ల బైండోవర్, కదలికలపై నిఘా
- గత ఎన్నికల్లో కేసులు నమోదయిన వారిపై ప్రత్యేక దృష్టి
- ఐదుగురు సభ్యులతో ఎలక్షన్ సెల్

నెల్లూరు(క్రైం),జనవరి 24: త్వరలో జరగనున్న ఎన్నికల సంగ్రామానికి పోలీసు శాఖ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో ఎస్‌ఐలు, సీఐలు బదిలీలు జరిగాయి. అంతేకాక సీఐ, ఎస్‌ఐ, ముగ్గురు కానిస్టేబుళ్లతో ఎలక్షన్ సెల్‌ను కూడా జిల్లా ఎస్పీ డాక్టర్ కె తిరుమలేశ్వరరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ నెల 23న జరిగిన జిల్లా క్రైమ్ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన ప్రణాళికలు, గ్రామ సమావేశాలు తదితర అంశాలపై ఎస్పీ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ఇంకా ప్రకటించకపోయినా ఏప్రిల్ మూడవ వారంలో ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. ఈ క్రమంలో జిల్లా పోలీసుశాఖ ప్రశాంత ఎన్నికలకు ముందస్తు చర్యలు చేపట్టింది.

బదిలీల ప్రారంభం

ఇప్పటికే జిల్లాలో పలువురు సీఐలతోపాటు స్థానికంగా ఉన్న 17 మంది ర్యాంకర్ ఎస్‌ఐలను బదిలీ చేశారు. ఇతర జిల్లాల నుంచి పలువురు సీఐలు, 17 మంది ఎస్‌ఐలను జిల్లాకు కేటాయించారు. ఇంకా జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సీఐలు కూడా ఎన్నికల నేపథ్యంలో బదిలీ అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

వాహనాల తనిఖీలు

జిల్లావ్యాప్తంగా ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేస్తున్నారు. లారీలు, బస్సులు, కార్లతోపాటు ద్విచక్ర వాహనాలను సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రధానంగా జిల్లా సరిహద్దులు, టోల్‌ప్లాజాలు, జాతీయ రహదారులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

బైండోవర్ల ప్రారంభం

జిల్లావ్యాప్తంగా 1,068 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేసుకున్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడినవారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల నేపథ్యంలో వారు చేసే ప్రతి పనిని గమనిస్తున్నారు. గ్రామసభలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో ఉన్న 400కు పైగా ఉన్న లైసెన్స్‌డ్ ఆయుధాలను డిపాజిట్ చేయాలని ఇప్పటికే పోలీసు అధికారులు నోటీసులు అందజేశారు. వాటిని డిపాజిట్ చేసుకునే ప్రక్రియను కూడా ప్రారంభించారు.

సీఐలు, ఎస్‌ఐల బదిలీ

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు రేంజ్ పరిధిలోని సీఐలను, ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఐజీ జీ పాలరాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా రేంజ్ వీఆర్‌లో ఉన్న బీ నాగభూషణంను కావలి రూరల్ సీఐగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న కాటూరి శ్రీనివాసరావును కావలి రూరల్ అప్‌గ్రేడ్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు.

జిల్లా నుంచి వెళ్లినవారు


జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐలు కే వేణుగోపాల్, జీ అంకమ్మ, సీహెచ్ వాసు, కే లేఖా ప్రియాంక, ఎం రాజకుమార్, ఆర్ స్వామిశ్రీనివాస్, షేక్ కరీముల్లా గుంటూరు జిల్లాకు, ఎం వెంకటరావు, కే సుమన్, ఏ శశికుమార్, ఎం ఆంజనేయులు, ఎస్ సుమన్‌లు పల్నాడు జిల్లాకు, షేక్ సుభానీ బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు.

జిల్లాకు వచ్చినవారు

గుంటూరు జిల్లా నుంచి టీ భవాని, జీ ఏడుకొండలు, ఎన్ నరహరి, ఎం శివనాంచారయ్య, పల్నాడు జిల్లా నుంచి షేక్ రహంతుల్లా, డీ కిశోర్‌బాబు, వీ సుబ్బారావు, ఎం రాజ, బాపట్ల జిల్లా నుంచి కే అహ్మద్‌జాని, జీ కిరణ్‌బాబు, డీ రామకృష్ణ, సీహెచ్ చంద్రావతి, జీ అరుణజ్యోతిలు నెల్లూరుజిల్లాకు వచ్చారు.

ఒకే కుటుంబం ఓట్లు వేర్వేరు సీరియల్ నెంబర్లలో..

సంగం, జనవరి 24: కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాలోనూ యథావిధిగా తప్పులు దొర్లాయి. ఒక కుటుంబంలోని ఓట్లు ఒకేచోటే ఉండాలని ఎన్నికల సంఘం ఆదేశించినా, వేర్వేరు సీరియల్ నెంబర్లలో ఉన్నాయి. ఇంటి నెంబరు ఇంటి యజమాని ఒక సీరియల్ నెంబరులో ఉంటే మిగతా సభ్యుల ఓట్లు మరో సీరియల్ నెంబరులో ఉన్నాయి. అందుకు ఉదాహరణ సంగంలోని 209 పోలింగ్ కేంద్రంలో కొరిమెర్ల శ్రీనివాస చౌదరి ఇంటి నెంబరు 2-12, ఆయన ఓటు 565 సీరియల్ నెంబరులో ఉంది. ఆయన సతీమణి కొరిమెర్ల మంజుల 63, కుమార్తె పద్మావతి 64 సీరియల్ నెంబరులో ఉన్నాయి. కుటుంబంలోని ముగ్గురికి ఒకే ఇంటి నెంబరు ఉన్నా వేర్వేరు సీరియల్ నెంబరులో ప్రచురించి ఉండటం గమనార్హం



అదే పోలింగ్ కేంద్రంలో 565 సీరియల్ నెంబరులో ఉన్న కొరిమెర్ల శ్రీనివాస చౌదరి ఓటు



పోలింగ్ కేంద్రం 209లో 63, 64 సీరియల్ నెంబరులో ఉన్న తల్లి, కుమార్తె ఓట్లు

వరికుంటపాడు తహసీల్దారు సస్పెన్షన్

- విధి నిర్వహణలో నిర్లక్ష్యంతోనే...
- రాజకీయ పరిణామాల నేపథ్యంలో

గతంలోనూ ఇద్దరి తొలగింపు

వరికుంటపాడు, జనవరి 24: వరికుంటపాడు తహసీల్దారు ఎస్. మల్లికార్జునరావును విధుల నుంచి తొలగిస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ఆయనపై వేటు వేసినట్లు జేసీ కూర్మనాథ్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో ఉన్న తహసీల్దారు బదిలీ కావడంతో ఆయన స్థానంలో డీటీ మల్లికార్జునరావుకు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే సస్పెన్షన్‌కు గురికావడం ఉద్యోగుల్లోనూ, ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలోనే ఆయన సస్పెన్షన్‌కు గురైనట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్రధానంగా భూ పంపిణీకి సంబంధించి తాము రూపొందించిన జాబితాలను అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం కోసం ఉన్నతాధికారులకు అందజేయాలని అధికారపార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరిగింది. అందుకు ఆయన ససేమిరా అన్నారు. ఈ క్రమంలో కక్ష సాధింపు చర్యలతోనే ఈ పరిస్థితి నెలకొందని పలువురు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆంధ్రజ్యోతిలో 'పొజిషన్ సర్టిఫికెట్ ఇస్తారా.. చచ్చిపొమ్మంటారా,' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇది కూడా ఆయన తొలగింపునకు కారణమైంది. అయితే గతంలో తహసీల్దార్లుగా పనిచేసిన జాన్‌ప్రభాకర్, మునిరాజాలు సైతం రాజకీయ పరిణామాల నేపథ్యంలో సస్పెన్షన్‌కు గురయ్యారని తెలిసింది.



మల్లికార్జునరావు

ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి : బీటీపీ



కందుకూరు: సబ్ కలెక్టరు కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న బీటీఏ ప్రతినిధులు



ఆత్మకూరు: అధికారులకు వినతి పత్రం ఇస్తున్న బీటీఏ నాయకులు

కందుకూరు, జనవరి 24: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీటీఏ మొదటి దశ నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కందుకూరు సబ్ కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీటీఏ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కళ్లగుంట మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేయాలని, 11వ పీఆర్‌సీ బకాయిలు, డీఏ అరియర్స్, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్స్ బకాయిలను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, మెగా డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీటీఏ నాయకులు కట్టా రమేష్, సంగా మహేంద్ర, షేక్ అబ్దుల్లా, డీ.కోటేశ్వరరావు, మండూరి రమణయ్య, పి.సూర్యనారాయణ, పర్రె వెంకటరావు, పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని బుధవారం బీటీఏ నాయకులు మండల, డివిజనల్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు మండల అధ్యక్షుడు జె కొండయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం ప్రసాద్, అనంతసాగరం మండల నాయకులు బి బాలయ్య, సంయుక్త కార్యదర్శి ఆర్ వెంకటరమణ, స్నేహకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ చిన్నారులు

ఆత్మకూరు, జనవరి 24 : పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బాలికా విద్యను ప్రోత్సహించడమేకాకుండా, చట్టాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో బాలికల దినోత్సవం నిర్వహించడం జరుగుతోందన్నారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించారు.

మొక్కుబడిగా మండల మావేశం

అనంతసాగరం, జనవరి 24: మండల సర్వసభ్య సమావేశం బుధవారం మొక్కుబడిగా జరిగింది. సభ్యులు, అధికారులు పూర్తిగా హాజరు కాకపోవటంతో ఖాళీగా కుర్చీలు దర్శనమిచ్చాయి. ఇక హాజరైన వారితోనే తూతూ మంత్రంగా కొనసాగించి ముగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సువర్ణమ్మ, ఎంపీడీవో మధుసుదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు ఇన్సూరెన్స్ చేయించాలి

మర్రిపాడు, జనవరి 24: స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో గ్రామ సహాయకులకు పంటకోత ప్రయోగంపై డీఎస్‌వో శ్రీనివాసరావు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే రబీ సీజన్‌లో ప్రతీ రైతు వ్యవసాయ పంటను గుర్తించి, ఆ పంటకు ఇన్సూరెన్సు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్మోహన్, ఏఎస్‌వో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

వరికుంటపాడు, జనవరి 24: వరికుంటపాడు మండల ఎస్సైగా కె తిరుపతయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందజేయాలని కోరారు.

సిమెంట్ గోదాము పరిశీలన



సిమెంట్, స్టీల్‌ను పరిశీలిస్తున్న ఈఈ

సంగం, జనవరి 24: స్థానిక గృహనిర్మాణ శాఖ గోడౌన్‌ను ఆ శాఖ ఈఈ దయాకర్ బుధవారం పరిశీలించారు. కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం రికార్డుల్లో నమోదు చేసిన సిమెంట్, స్టీల్, గోడౌన్‌లోని నిల్వలను పరిశీలించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ అపర్ణకు గోడౌన్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీఈ ముక్తహర్, ఏఈ కరీముల్లా, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

పల్లెల్లో మద్యం పరవళ్లు

ఉదయగిరి, జనవరి 24: ఉదయగిరి ప్రాంతంలోని అనేక గ్రామాల్లో మద్యం పరవళ్లు తొక్కుతోంది. గండిపాళెం, కృష్ణంపల్లి, నందిపాడు, నర్రవాడ, బసినేనిపల్లి, కొండాయపాళెం, ఉదయగిరిలోని పలు వీధుల్లోని బడ్డీ కొట్లలో మద్యం అధిక ధరకు విక్రయిస్తున్నారు. కొందరు మొబైల్ మద్యం విక్రయాలు చేపడుతున్నారు. ఈ విషయం సెబ్ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తున్నారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయినా AXIS BANK, Kavali Branch తరపున బ్రాంచీ మేనేజర్ గారు ఇచ్చిన అనుమతి మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్‌కు కస్టమర్ అయిన చెక్కా కిరణ్ తండ్రి చెన్నకేశవరావు, బడ్డిపూడి వారి వీధి, కావలి టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అనువారు తన తండ్రి గారైన చెక్కా చెన్నకేశవరావు పేరిటతో ఉన్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఐటెం నెం.1&2 ఆస్తులను తనఖా ఉంచి రుణ సౌకర్యము పొందుటకు నా క్లయింట్‌ను సంప్రదించినారు. సదరు చెక్కా చెన్నకేశవరావు గారికి క్రింది షెడ్యూలు దాఖలా ఐటెం నెం.1 ఆస్తిని సిద్ధాంతి రామమూర్తి తండ్రి వెంకటసుబ్బయ్య, రాజీవ్ నగర్, కావలి టౌన్ అను వారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం తేది:11-11-2002 డాక్యుమెంట్ నెం.2379/2002 ద్వారా కొనుగోలు చేసినారని మరియు సదరు చెక్కా చెన్నకేశవరావు ఐటెం నెం.2 ఆస్తిని సిద్ధాంతి ఉమా మహేశ్వరి తండ్రి రామమూర్తి మైనరు అయినందున గార్డియన్ తండ్రి సిద్ధాంతి రామమూర్తి తండ్రి వెంకటసుబ్బయ్య ఆస్తి మైనరు పేరిట ఉన్నందున నెల్లూరు సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో O.P. No. 57/2003 ద్వారా అనుమతి పొందిన దరిమిలా సదరు రామమూర్తి గారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం తేది:28-08-2003 డాక్యుమెంటు నెం.1710/2003 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు ఉమ మహేశ్వరి గారికి ఐటెం నెం.2 ఆస్తి తన తండ్రిగారైన సిద్ధాంతి రామమూర్తి గారి వద్ద నుండి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ పత్రం తేది 28-11-2001 డాక్యుమెంట్ నెం.2927/2001 ద్వారా సంక్రమించినదని చెప్పుచున్నారు. సదరు చెక్కా చెన్నకేశవరావు గారు రెండవ ఐటమ్ ఆస్తికి సంబంధించి రిజిష్టర్డు సెటిల్‌మెంట్ పత్రం తేది:28-11-2001 డాక్యుమెంట్ నెం.2927/2001ను జిరాక్స్ తీయుటకు నిమిత్తం తే:05-01-2024 దిన తన ఇంటి వద్ద నుండి కావలి టౌన్ లో ఉన్న జిరాక్స్ షాపుకు పోవుచున్నప్పుడు మార్గమధ్యములో ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు జారిపడిపోయినదని చెప్పుచున్నారు. సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.2927/2001 ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఐటెం నెం.1&2 ఆస్తులపై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు మరియు ఏ ఇతరములైన అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురణ వెలువడిన తేది నుండి 7 రోజుల లోపల ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. తదుపరివచ్చు అభ్యంతరాలు నా క్లయింట్‌ను బద్ధగించవు. లేనిచో నా క్లయింట్ సదరు చెక్కా చెన్నకేశవరావు పేరుతో ఉన్న ఐటెం నెం.1&2 ఆస్తులను తనఖా ఉంచుకొని సదరు చెక్కా కిరణ్ గారికి రుణము మంజూరు చేసెదరు.

ఆస్తి షెడ్యూలు

ఆస్తి షెడ్యూలు.1:- కావలి సబ్ రిజిష్ట్రారులో చేరిన, కావలి బిట్ 2 గ్రామం, కావలి మున్సిపాలిటీ 11వ వార్డు, ట్రంకు రోడ్డుకు తూర్పు శ్రేణిలోని బడ్డిపూడి వారి వీధికి దక్షిణం వైపు పట్టా 667 దాఖలా సర్వే నెంబర్ 1922/1 2-B1రు. లో నాకు హక్కు అనుభవము కలిగి ఈ దినం మీకు విక్రయించిన డోర్ నెంబర్ 11-27-13రు గల అసెస్మెంట్ నెం.21466రు గల మిద్దె ఇల్లు స్థలమునకు హద్దులు:- [illegible] ... ఈ హద్దుల్లోని 13 అంకణములా 27 చదరపు అడుగులు లేక 107 చదరపు గజముల స్థలమున్నూ ఈ స్థలములో గల, 284 చదరపు అడుగులు కట్టుబడి గల MTC మిద్దె ఇల్లున్నూ, మరియు 64 చదరపు అడుగులు కట్టుబడి గల RCC వరండా యున్నూ, మరియు 106 చదరపు అడుగులు కట్టుబడి గల RCC బాత్‌రూమ్, లెట్రిన్ యున్నూ ఈ యింటికి సంబంధించిన యావత్తు ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

ఆస్తి షెడ్యూలు.2:- కావలి సబ్ రిజిష్ట్రారులో చేరిన కావలి బిట్ 2 గ్రామం, కావలి మున్సిపాలిటీ 11వ వార్డు, ట్రంకు రోడ్డుకు తూర్పు శ్రేణిలోని బడ్డిపూడి వారి వీధికి దక్షిణపు వైపు ... సర్వేనెం.1922/1 2-B1 రు లోని, డోర్ నెం.11-27-13రు గల అసెస్మెంట్ నెం.21466 రు గల పడమర వైపు పోర్షన్ ఇల్లు స్థలమునకు హద్దులు:- [illegible] ... ఈ హద్దుల్లోని 16 అంకణములు లేక 128 చదరపు గజముల స్థలమున్నూ ఈ స్థలములో గల 447 చదరపు అడుగులు కట్టుబడి గల MTC దాబు మిద్దె ఇల్లున్నూ, 80 చదరపు అడుగులు కట్టుబడి గల RCC వరండా యున్నూ, 206 చదరపు అడుగులు కట్టుబడి గల RCC బాత్‌రూమ్, లెట్రిన్ యున్నూ ఈ యింటికి సంబంధించిన యావత్తు ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., Ph.D.,
అడ్వకేట్, ఫ్లాట్ నెం.101,బి.వి.రెడ్డి రెసిడెన్సీ,
సరస్వతి నగర్, దర్గామిట్ట, నెల్లూరు-3. సెల్: 99493 14389

కేశమనేనిపల్లి భూములపై విచారణ చేయిస్తాం : కురుగొండ్ల



రైతులతో కలసి వివాదాస్పద భూములను పరిశీలిస్తున్న కురుగొండ్ల రామకృష్ణ

కలువాయి, జనవరి 24 : మండలంలోని కేశమనేనిపల్లి గ్రామంలో వివాదాస్పదంగా మారిన భూములపై తెలుగు దేశం పార్టీ అధికారంలోని రాగానే విచారణ చేయించి, రైతులకు పట్టాలు ఇప్పిస్తామని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆయన రైతులతో కలిసి వివాదాస్పద భూములు పరిశీలించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడుతూ ఈ భూముల వ్యవహారం ప్రస్తుతం కోర్టులో ఉందని, ఇందులో అధికారులు గాని, పోలీసులు గానీ జోక్యం చేసుకుంటే వారు కూడా బాధ్యులు అవుతారని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, రైతులు ఉన్నారు.

అధిష్ఠానం నిర్ణయం మేరకే నడుచుకుంటాం...

వెంకటగిరి టిక్కెట్ విషయంలో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకే నడుచుకుంటామని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం కలువాయి మండలం కేశమనేనిపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీ నాటికి టిక్కెట్ ఖరారు అయ్యే అవకాశం ఉందని చెప్పారు. జనసేన, తెలుగుదేశం పార్టీ కలసి ఎన్నికల్లో పోటీ చేస్తుండడంతో రాష్ట్రంలో 140 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు జీ వెంకటేశ్వర్లు నాయుడు, జగదల్ నాయుడు, సోమయ్య యాదవ్, బాలకృష్ణ నాయుడు, చంద్రయ్య నాయుడు, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీల ప్రారంభం

ఆత్మకూరు, జనవరి 24 : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలను జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టరు సంజనా సిన్హా, ఆత్మకూరు ఆర్డీవో కె మధులతతో కలిసి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం లాంఛనప్రాయంగా ప్రారంభించారు. మొదట క్రీడాకారుల నుంచి వందనాన్ని స్వీకరించి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో యూనిసెఫ్ వారి సహకారంతో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హ్యాండ్‌వాష్ స్టేషన్‌ను ప్రారంభించారు. తదనంతరం మున్సిపల్ బస్టాండ్ వద్ద అభిరామ్ మల్టీస్పెషాల్టీ హాస్పటల్ సౌజన్యంతో అందజేసిన ఫస్ట్‌ఎయిడ్ కిట్లను డ్రైవర్లకు అందజేశారు. అక్కడ నుంచి పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్ వద్దకు వెళ్లి అక్కడ నిర్వహిస్తున్న రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు, చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్‌కుమార్, జేఏసీ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు, డీఎల్‌డీవో రమణయ్య, ఎంపీడీవో పి ఐజాక్‌ప్రవీణ్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వింజమూరు : స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలను ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభినయరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవులు, జడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ నల్గొండ సృజన, సొసైటీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

చేజర్ల: మండలంలో ఆత్మకూరు శాసనసభ్యుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం పర్యటించారు. చేజర్లలో పొదుపు మహిళలకు ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కోటితీర్థం గ్రామంలో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. కాగా, చేజర్లలో జరిగిన ఆసరా కార్యక్రమానికి హాజరైన పొదుపు మహిళలకు కనీస అవసరాలు కల్పించకపోవడంతో నానా అవస్థలు పడ్డారు. రాకపోతే ఆసరా చెక్కులలో సంతకాలు పెట్టరని, అందరూ తప్పకుండా రావాలనే వీఏఏల ఆదేశాలతో పనులు మానుకుని వచ్చామని, అయితే తాగడానికి మంచినీళ్ళు కూడా ఇవ్వలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ పీర్ల పార్థసారధి, గోతం వెంకటసుబ్బయ్య, వీరరాఘవరెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సెమినార్‌తో విద్యార్థులకు ఉపయోగం



సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రిన్సిపాల్

ఉదయగిరిరూరల్, జనవరి 24: కళాశాలల్లో వివిధ విభాగాలకు సంబంధించి నిర్వహించే సెమినార్లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మమ్మ అన్నారు. బుధవారం స్థానిక కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, కార్యనిర్వాహక కార్యదర్శులు నాగేంద్ర, ప్రసాద్, చక్రపాణి, కో ఆర్డినేటర్ విక్రమ్, గోపాలకృష్ణ, కృష్ణకుమార్, అనిల్‌కుమార్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై అవగాహన



శనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

దుత్తలూరు(ఉదయగిరిరూరల్), జనవరి 24: మండలంలోని మందాలపల్లిలో సాగులో ఉన్న శనగ, వరి పంటలను బుధవారం ఏడీఏ చెన్నారెడ్డి పరిశీలించారు. వరిలో సోకిన అగ్గి తెగులు, శనగకు వ్యాపించిన పచ్చ పురుగును గుర్తించి నియంత్రణకు వినియోగించాల్సిన ఎరువులు, పురుగు మందులపై అవగాహన కల్పించారు. అలాగే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఏవో వెంకటసుబ్బారెడ్డి, వీఏఏలు తనూజా, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

ఉదయగిరిరూరల్, జనవరి 24: పంటలు సాగు చేసిన రైతులు ఈ-క్రాప్‌ను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఏవో ఆంజనేయ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ-క్రాప్‌తో రైతులకు సున్నావడ్డీ రుణాలు, పంటల బీమా, నష్టపరిహారం, గిట్టుబాటు ధర తదితర పథకాలు వర్తిస్తాయన్నారు. కావున రైతులు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని కోరారు.

పూర్వ విద్యార్థుల చేయూత



వేతనాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

వరికుంటపాడు, జనవరి 24: మండలంలోని కాకొల్లువారిపల్లి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించే విద్యా వలంటీర్లకు బుధవారం పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వేతనాలను అందజేశారు. 1984 విద్యా సంత్సరానికి చెందిన పూర్వ విద్యార్థి బూరగ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అక్కడ విద్యాభ్యాసం చేసిన పలువురు తమవంతు చేయూతగా ఏడాది వేతనాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులోను పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీనిచ్చారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

సొంత చెల్లెలే జగన్‌రెడ్డిని
నమ్మడం లేదు!

● టీడీపీ కందుకూరు ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఉలవపాడు, జనవరి 24 : పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తన సొంత అన్న వైఎస్ జగన్‌రెడ్డిని నమ్మడం లేదని అలాంటిది రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచిన వ్యక్తిని ఏవిధంగా నమ్ముతారని టీడీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఉలవపాడులో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఇంటూరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు న్యాయమంటూ జరిగిందంటే అది తెలుగు దేశం పార్టీతోనేనని, బీసీల ఆత్మగౌరవం నిలబెట్టి పెద్దపీట వేసి సముచిత స్థానం కల్పించిన ఘనత ఎన్టీఆర్, ఆ తరువాత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్‌పై రాష్ట్ర ప్రజల్లో నమ్మకం పోయిందని, చంద్రబాబు నాయుడే ఈ రాష్ట్రాన్ని కాపాడే శక్తి కలిగిన వ్యక్తి అని నమ్ముతున్నారన్నారు. నియోజకవర్గంలో ఒక్క బీసీ నాయకుడుకి కూడా నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి మనసు ఒప్పని వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే అని విమర్శించారు. ఈ సందర్భంగా విచ్చేసిన వివిధ బీసీ సంఘాల నాయకులు ఆయా వర్గాల ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయ, అరాచకాలను వివరించారు. తొలుత బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావుపూలే, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబుయాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, ఆప్కో మాజీ చైర్మన్ కొండూరు పాలిశెట్టి, మండల అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు, పీఎల్ రావు, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు ఆర్థిక సాయం : ఉలవపాడు పంచాయతీ పరిధిలోని కొల్లూరుపాడు ఎస్సీ కాలనీలో టీడీపీ కార్యకర్తలు దామతోటి సురేష్‌కు, దామతోటి బ్రహ్మయ్యలు కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండటంతో వారిని ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. వారికి ఆర్థిక సహాయం అందచేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో చనిపోయిన దామతోటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

బొల్లినేనికి సంఘీభావంగా 'ప్రజా దీవెన'



మహిళకు కరపత్రం అందజేస్తున్న నాయకులు

కొండాపురం, జనవరి 24: ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లినేని వెంకట రామారావు చేపట్టిన ప్రజా దీవెన యాత్రకు సంఘీభావంగా టీడీపీ మండల కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకారం ఆధ్వర్యంలో బుధవారం గరిమెనపెంట, తూర్పుఎర్రబల్లి పంచాయతీలో నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలతోపాటు ఎన్నికల కమిషన్ నూతనంగా విడుదల చేసిన ఓటరు జాబితాలను గ్రామ నాయకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, రైతు కార్యదర్శి పోలినేని రమేష్, దగడ మాలకొండారెడ్డి, రామమోహనరావు, పీ.తిరుపతిరెడ్డి తదితరుల పాల్గొన్నారు.

ఆర్టీసీలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు

కావలి, జనవరి 24: కావలి ఆర్టీసీ డిపో గ్యారేజీలో బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్ల పట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉండాలన్నారు. డిపో మేనేజరు రాపూరు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అత్యధిక ఇందన పొదుపు చేసిన 25 మంది డ్రైవర్లకు శాలువలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యేను పలు కార్మికసంఘాల నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఆర్టీసీ అధికారులు, కార్మిక యూనియన్ నాయకులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే బాలికల అభివృద్ధి



మాట్లాడుతున్న ఉపాధ్యాయిని హైమారాణి

లింగసముద్రం, జనవరి 24 : విద్య ద్వారానే బాలికలు అభివృద్ధి చెందుతారని పెంట్రాల యూపీ పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని శ్రీమతి హైమారాణి చెప్పారు. బుధవారం పెంట్రాల యూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. బాలికల రక్షణ కొరకు ప్రభుత్వాలు అనేక చట్టాలు చేశాయని చెప్పారు. బాలికలు, మహిళలు లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడితేనే సమానత్వం వస్తుందన్నారు. అనంతరం బాలికలకు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె మోహన్‌రావు, సంధ్యారాణి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జ

అవినీతి అంతం 'ఆమ్-ఆద్మీ' లక్ష్యం

కలిగిరి, జనవరి 24: అవినీతి అంతం ఆమ్-ఆద్మీ లక్ష్యం అనే నినాదంతో రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఆమ్-ఆద్మీ పార్టీ ఎన్నికల బరిలో నిలుస్తుందని ఆ పార్టీ నాయకులు మణి నాయుడు, సీరా రమేష్, గుర్రంకొండ సర్దార్‌లు పేర్కొన్నారు. ఆమ్-ఆద్మీ పార్టీ ఉదయగిరి ఇన్‌చార్జ్ అరిగెల శ్రీనివాసులు నేతృత్వంలో బుధవారం కలిగిరి పట్టణంలో కలిగిరమ్మ దేవాలయం కూడలి నుంచి ఆర్టీసీబస్ స్టేషన్ వరకు ర్యాలీ చేసి పరిచయ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పోరాటం విజయవంతం

బిట్రగుంట, జనవరి 24: న్యాయమైన అంగన్వాడీ వర్కర్లు 42 రోజులుల అలుపెరగని పోరాటం చేసి ఎట్టకేలకు విజయం సాధించారని సీపీఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య అన్నారు. బోగోలులోని సీపీఎం కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని చేస్తున్న ధర్నాని ఎస్మా చట్టం ద్వారా భయపెట్టాలని చూసిన జంకకుండా నిలిచారని, వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి చల్లా నరహరి, టైలర్ బాషా, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

బిట్రగుంట, జనవరి 24: బోగోలుకు చెందిన ఎస్వీఎస్ చారటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మద్దిబోయిన శేషాద్రియాదవ్ తండ్రి వెంకటసుబ్బయ్య (78) ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఆయన ఉత్తర క్రియలకు రాజ్యసభ సభ్యుడు బీదమస్తాన్‌రావు హాజరై శేషాద్రిని పరామర్శించి ఆయన తల్లితండ్రుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వైసీపీ మండల కన్వీనర్ ఎం వీ రఘు, టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, బీఎంఆర్ కంపెనీ అధికారి బ్రహనందరెడ్డి, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకుడు బాలశైలజ, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు మద్దిబోయిన కుటుంబాన్ని పరామర్శించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కందుకూరు, జనవరి 24: పట్టణంలోని కోవూరు రోడ్డులో లైన్‌వర్క్ జరుగుతున్నందున ఉప్పుచెరువు ఫీడర్ లోని పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పట్టణ ఏఈ టీవీ నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. మగ్గాలమిల్లు ప్రాంతం, ఉప్పుచెరువు, ఏకలవ్యనగర్, పాలిటెక్నిక్ కాలేజీ, జనార్దన కాలనీ, దుర్గమ్మగుడి, బృందావనం, మాయాబజారు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, ప్రజలు అసౌకర్యాన్ని గుర్తించాలని కోరారు.

బట్రకాగొల్లు యానాదులపై దాడి అమానుషం



తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళితులు, గిరిజనులు

అల్లూరు, జనవరి 24 : బట్రకాగొల్లులో యానాదులపై దాడి చేయడం అమానుషమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి అన్నారు. మంగళవారం బట్రకాగొల్లు పొలాల్లో జరిగిన వివాదంలో స్థానిక గిరిజనుడు చేవూరి సురేషపై అదే గ్రామానికి చెందిన బి.మహేష్, సుధాకర్‌లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిని నిరసిస్తూ దళిత సంఘర్షణ సమితి, జిల్లా యానాది సమాఖ్యల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులు, గిరిజనులపై దాడులు అధికమైపోయాయని, న్యాయం కోసం పోలీసు స్టేషన్లను ఆశ్రయిస్తే అక్కడ కూడా పార్టీ నాయకుల కనుసన్నల్లో పోలీసులు మెలుగుతూ బాధితులపైనే అక్రమంగా కేసులు బనాయించే పరిస్థితి వాటిల్లిందన్నారు. పొలానికి నీటిని పారించుకునే విషయంపై ఇటువంటి దాడులకు పాల్పడడం అన్యాయమన్నారు. అనంతరం తహసీల్దారు చంద్రశేఖర్‌ను కలసి వినతిపత్రాన్ని అందిస్తూ ఈ విషయమై విచారించి సమస్యను పరిష్కరించాలని, పోలీసులను ఆదేశించి కేసు నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు, యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, చేవూరు శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు



చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

కావలి రూరల్, జనవరి 24: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. కావలి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొదుపు మహిళలచే కేక్ కట్ చేయించిన అనంతరం కావలి పట్టణానికి చెందిన 1,153 స్వయం సహాయక సంఘాలలోని 10,565 మంది సభ్యులకు రూ.8,77,00,123 చెక్కు, రూరల్ మండలంలోని 1,131 సహాయ సంఘాలల్లోని 11,428 మంది సభ్యులకు రూ.8 కోట్ల 90 లక్షల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకుడు కుప్పం ప్రసాద్, ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రవికుమార్, జడ్పీటీసీ రాఘవులు, ఎంపీపీ ఆలూరు కొండమ్మ, ఏఎంసీ చైర్మన్ ప్రసాద్, వైసీపీ నాకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కామరాజు, గ్రంధం ప్రసన్నాంజనేయులు, షాహుల్, కనుమర్లపూడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

30 వాహనాల బహిరంగ వేలం

● ప్రభుత్వానికి రూ.5.40 లక్షల రాబడి



వాహనాల వేలం నిర్వహిస్తున్న ఆర్టీవో సుధాకర్‌రెడ్డి

కావలి రూరల్, జనవరి 24: కావలి ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు కావలి ఆర్టీవో సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపరవాణా శాఖ కమీషనర్ బి. చందర్ ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో పట్టుబడిన 33 వాహనాల్లో 30 వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించామన్నారు. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.5.40 లక్షల ఆదాయం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్టీవో కార్యాలయ ఏవో కిషోర్, మెటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుందరరావు, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, కావలి ఆర్టీవో కార్యాలయ ఏవో సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

తూర్పుదూబగుంటలో 'వికసిత్ భారత్'



డ్రోన్‌ను పరిశీలిస్తున్న అరుణాచలప్రదేశ్ ఎంపీ

కలిగిరి, జనవరి 24: మండలంలోని తూర్పుదూబగుంటలో బుధవారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో బీజేపీకి చెందిన అరుణాచలప్రదేశ్ ఎంపీ నాభం రేబియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుంచి గ్రామస్థాయిలో పేదలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయన్నారు. కేంద్రపథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. బీజేపీ పాలన రైతులకు పెద్దపీట వేసిందన్నారు. పీఎం కిసాన్‌తో రైతుకు ఆర్థికంగా వెసలుబాటు కలగడంతో పాటు, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు బీజేపీ పాలనలోనే సాధ్యమయ్యాయన్నారు. ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలకు దీటుగా భారత్ అభివృద్ధిలో పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభిస్తున్నఎమ్మెల్యే

కందుకూరు, జనవరి 24: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలల ఆట స్థలంలో కందుకూరు మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి బుధవారం ప్రారంభించారు. వివిధ ఆటలకు సంబంధించి ఏర్పాట్లు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో క్రీడాకారులు హాజరు కాకపోవడంతో స్థానిక ఉన్నత పాఠశాలల్లోని క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనటం విశేషం. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయశేఖర్, పీఈటీలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నియోజకవర్గ స్థాయి...

కావలిటౌన్, జనవరి 24: పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆర్డీఓ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవోలు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి, పావురాలు ఎగురవేసి క్రీడావందనం స్వీకరించారు. క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలు ప్రారంభించారు. పోటీల నిర్వహణకు సహకరించిన పీడీలు ప్రసాద్ రెడ్డి, మణికంఠలను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ పీడీ చిరంజీవి, పీఈటీలు పాల్గొన్నారు.